
ఆంధ్రజ్యోతి
www.andhrajyothy.com
నిజామాబాద్
20 మంగళవారం 1 ఆగస్టు 2017



ఎక్కడికక్కడే అడ్డగింత



నగరంలోని నాలుగో టౌన్ పోలీసుల అదుపులో తాహెర్, నేతలు

- జిల్లాలో కాంగ్రెస్ నేతల ముందస్తు అరెస్ట్
- చలో సిరిసిల్ల కార్యక్రమాన్ని అడ్డుకున్న పోలీసులు
- అన్ని మండల కేంద్రాల్లో నేతల నిర్బంధం
- ఇందల్వాయి టోల్ గేట్ వద్ద పోలీస్ పికెట్ ఏర్పాటు
- అరెస్టులు దారుణం : డీసీసీ అధ్యక్షుడు తాహెర్

......వివరాలు 3లో

జిల్లా హక్కు.. హుళక్కేనా?

8



- ఉమ్మడి జిల్లాకు సింగూరు నీరు విడుదలయ్యేనా?
- నిజాంసాగర్‌లో రోజురోజుకూ అడుగంటుతున్న నీరు
- ప్రాజెక్టులోకి నేటికీ చేరని వరద నీరు
- ప్రస్తుతం 1.35 టీఎంసీలే ఉన్న నీటి నిల్వ
- సింగూర్ నీటిపైనే ఉభయ జిల్లాల రైతుల ఆశలు
- ప్రస్తుతం సింగూర్‌లో నిల్వఉన్న 18.5 టీఎంసీల నీరు
- 5 టీఎంసీల నీరు వదిలితేనే ఖరీఫ్ గట్టెక్కే అవకాశం
- ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తేనే నీటి విడుదల

ఈసారి సింగూరు జలాల్లో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా రైతులు తమ హక్కును దక్కించుకునే అవకాశం కనిపించడం లేదు. నిజాంసాగర్ ప్రాజెక్టు కింది నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లోని రైతులు రాష్ట్ర ప్రభుత్వం సింగూర్ జలాలను ఎప్పుడు విడుదల చేస్తుందా..? అని ఆశగా ఎదురుచూస్తున్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్నా భారీ వర్షాలు కురవకపోవడంతో రైతులు సింగూరు నీటిపైనే ఆశలు పెట్టుకున్నారు. ప్రస్తుతం సింగూరులో 18.5 టీఎంసీల నీరు నిల్వ ఉంది. అందులో నుంచి కేవలం 5 టీఎంసీల నీటిని విడుదల చేస్తే సాగర్ కింద ఖరీఫ్ పంటలు గట్టెక్కే అవకాశం ఉంది. ఈ విషయంలో మంత్రి పోచారం స్పందించాలని రైతులు కోరుతున్నారు.

క్యారం వెనక బేరం!

- జూదంలో మరోకోణం
- క్యారం బోర్డు ఆటలోనూ జోరుగా బెట్టింగ్
- నగర శివార్లలోని హోటళ్లలో కొనసాగుతున్న దందా
- నిత్యం చేతులు మారుతున్న వేలాది రూపాయలు
- పోలీసుల నిఘా లేకపోవడంతో వెలుగులోకి రాని వైనం

3లో



ఇప్పటి వరకు మనకు జూదమంటే పేకాట, మట్కా, క్రికెట్ బెట్టింగ్ లాంటివి మాత్రమే తెలుసు. కానీ, తాజాగా జూదంలో మరో కోణం బయట పడింది. జిల్లాలో పలువురు అక్రమార్కులు క్యారం బోర్డు ఆటలోనూ బెట్టింగ్‌లు నిర్వహిస్తూ అమాయకులను ఆర్థికంగా నష్టపరుస్తున్నారు. నగర శివారులోని పలు హోటళ్లలో జోరుగా సాగుతున్న ఈ నయా దందాపై 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక కథనం

ఆర్మూర్‌లోని లెదర్ పార్క్‌కు ఎట్టకేలకు మహర్దశ వచ్చింది. సుమారు 15 ఏళ్లుగా వృథాగా ఉన్న పార్క్ త్వరలోనే వినియోగంలోకి రానుంది. ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి కృషి మేరకు ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ సెంటర్ ఏర్పాటు కాబోతోంది. దీనివల్ల ఎస్సీ యువతకు ఉపాధి అవకాశాలూ లభించనున్నాయి. అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వం రూ.740.07 లక్షల గ్రాంటు, రాష్ట్ర ప్రభుత్వం రూ.260.80 లక్షల కాంట్రిబ్యూషన్ ఇవ్వనున్నాయి. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం సోమవారం జీవో 44ను జారీ చేసింది.

లెదర్ పార్క్‌కు మహర్దశ

- త్వరలోనే ఐఐడీ సెంటర్ ఏర్పాటు
- స్థానిక ఎస్సీ యువతకు మెండుగా ఉపాధి అవకాశాలు
- తెలంగాణలోనే మొదటి పార్క్
- కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.740.07 లక్షల గ్రాంటు, రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ.260.80 లక్షల కాంట్రిబ్యూషన్ అందే అవకాశం



7

[ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ]

టీయూ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

● ప్రొఫెసర్ విద్యావర్ధిని, టీయూ రిజిస్ట్రార్



ఆంధ్రజ్యోతి: రిజిస్ట్రార్‌గా యూనివర్సిటీ అభివృద్ధికి మీరు తీసుకోనున్న చర్యలేమిటి?

రిజిస్ట్రార్: తెలంగాణ యూనివర్సిటీ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటాను. అకడమిక్‌తోపాటు ఫ్యాకల్టీ క్లాస్‌వర్క్ రెగ్యులర్ కోసం ప్రత్యేక దృష్టిసారిస్తాను. పరిపాలనా విభాగంతోపాటు అన్ని విభాగాలపై ప్రత్యేక దృష్టిసారిస్తాను. వైస్‌చాన్స్‌లర్ ప్రొఫెసర్ సాంబయ్య సహకారంతో యూనివర్సిటీ అభ్యున్నతికి ప్రత్యేక చొరవ చూపుతాను. ముందుగా పదిరోజులపాటు పరిస్థితిని స్టడీ చేస్తాను.

ఆంధ్రజ్యోతి: పీహెచ్‌డీ ఓఎంఆర్ షీట్ల గల్లంతుపై ఎలాంటి చర్యలు తీసుకుంటారు?

రిజిస్ట్రార్: తాను మూడు రోజుల కిందటే రిజిస్ట్రార్‌గా బాధ్యతలు స్వీకరించాను. పీహెచ్‌డీ అవకతవకలు వీసీ సాంబయ్య చూస్తున్నారు. ఓఎంఆర్ షీట్ల గల్లంతు విషయం కోర్టు పరిధిలో ఉంది. చిన్న చిన్న సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు చొరవ చూపిస్తాను.

ఆంధ్రజ్యోతి: ఔట్‌సోర్సింగ్ అక్రమాలపై మీ స్పందన ఏమిటి?

రిజిస్ట్రార్: తాను రిజిస్ట్రార్ కాకముందే ఔట్‌సోర్సింగ్‌లో అక్రమాలు జరిగినట్లు సమాచారం. ఇప్పటినుంచి ఎలాంటి అక్రమాలు యూనివర్సిటీలో జరుగకుండా కృషిచేస్తాను. వైస్‌చాన్స్‌లర్‌తో కలిసి యూనివర్సిటీ అభ్యున్నతికి పాటుపడుతాను.

ఆంధ్రజ్యోతి: రాష్ట్రంలో తొలి మహిళా రిజిస్ట్రార్ మీరేనా?

రిజిస్ట్రార్: ఇందులో ఎలాంటి సందేహం లేదు. తెలంగాణలోనే కాదు ఆంధ్రప్రదేశ్‌లో కూడా యూనివర్సిటీలకు మహిళా రిజిస్ట్రార్ తాను ఒక్కరినే. చిన్న వయసులోనే యూనివర్సిటీ రిజిస్ట్రార్‌గా తనను నియమించిన వీసీకి రుణపడి ఉంటాను.

ఆంధ్రజ్యోతి: మీవద్ద చదువుకున్న విద్యార్థులు ప్రిన్సిపాళ్లుగా ఎదిగారా?

రిజిస్ట్రార్: చాలామంది విద్యార్థులు బోటనీ, బయోటెక్నాలజీల్లో సైంటిస్ట్‌లుగా ఉన్నారు. సొంత ల్యాబ్‌లను కూడా ఏర్పాటుచేసుకున్నారు. నా గైడ్, ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ సీతారామారావు తనతో చేయించిన పరిశోధనలు తాను రిజిస్ట్రార్‌గా ఎదిగేందుకు ఎంతో దోహదపడ్డాయి.

ఆంధ్రజ్యోతి: విశ్వవిద్యాలయంలో సీసీ కెమెరాలను ఎప్పటిలోగా ఏర్పాటుచేయనున్నారు?

రిజిస్ట్రార్: విశ్వవిద్యాలయంలో సీసీ కెమెరాల ఏర్పాటు కోసం తప్పక చర్యలు తీసుకుంటాం. ఈ విషయంలో ఉన్నత విద్యామండలి కూడా సూచనలు చేసింది. వైస్‌చాన్స్‌లర్ సాంబయ్యతో మాట్లాడి, త్వరలోనే తుది నిర్ణయం తీసుకుంటాం.

ఆంధ్రజ్యోతి: ఓయూ, కాకతీయలకంటే టీయూను ఎలా అభివృద్ధి చేస్తారు?

రిజిస్ట్రార్: తెలంగాణ విశ్వవిద్యాలయం రాష్ట్రం పేరుతో ఉంది. ఇందుకు తనకున్న ఇరవై సంవత్సరాల ప్రొఫెసర్ అనుభవంతో ప్రగతిపథం వైపు నడిపించేలా కృషిచేస్తాను. ఉస్మానియా, కాకతీయ విశ్వవిద్యాలయాల కంటే తెలంగాణ విశ్వవిద్యాలయానికి మంచి గుర్తింపు తీసుకురావడమే నా ఏకైక లక్ష్యం.

ఆంధ్రజ్యోతి: ఇప్పటివరకు ఎన్ని ప్రాజెక్ట్ వర్క్‌లు పూర్తిచేశారు?

రిజిస్ట్రార్: నేను 1994లోనే ఎమ్మెస్సీ పూర్తిచేసి సీఐఎస్ఆర్ ప్రాజెక్టులో మూడేళ్లు విధులు నిర్వహించాను. 63 అంతర్జాతీయ పరిశోధనా పత్రాలు సమర్పించాను. అంతేకాకుండా తనకు రెండు పోస్ట్ డాక్టరేట్ ఫెలోషిప్‌లు వచ్చాయి. యూపీఎస్సీ ద్వారా సెంట్రల్ గవర్నమెంట్ నుంచి అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పాండిచ్చేరిలో విధులు నిర్వహించాను.

ఆంధ్రజ్యోతి: మీ కుటుంబ నేపథ్యం ఏమిటి?

రిజిస్ట్రార్: నా భర్త అనిల్‌కుమార్ హైదరాబాద్ మాదాపూర్‌లోని ఈఫాం రష్యన్ కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నారు. పెద్ద కుమార్తె ఇంటర్ రెండో సంవత్సరం, చిన్న కుమార్తె ఆరో తరగతి చదువుతున్నారు. తాను దైవచింతన కలిగిన వ్యక్తిని. చిన్నతనంలోనే రిజిస్ట్రార్ పదవి అలంకరించడం తన అదృష్టంగా భావిస్తున్నాను. తాను విద్యాభ్యాసం చక్కగా చేస్తాననే ఉద్దేశంతోనే మా తల్లి నాకు విద్యావర్ధిని అని నామకరణం చేశారు.

- డిచ్‌పల్లి

ట్రామాకేర్ సెంటర్ ఏర్పాటు కథ కంచికేనా?

● ప్రజాప్రతినిధుల హామీ నీటి మూటేనా? ● పట్టించుకోని అధికారులు



ట్రామాకేర్ సెంటర్ ఏర్పాటుచేయాల్సింది ఈ పీహెచ్‌సీ పక్కనే..




44వ నెంబర్ జాతీయ రహదారి ఇదే..

డిచ్‌పల్లి: కన్యాకుమారి నుంచి వారణాసి వరకు విస్తరించి ఉన్న 44వ నెంబర్ జాతీయ రహదారి నాలుగు లెన్లుగా విస్తరణ జరిగి ఐదేళ్లు గడిచింది. వాహనాల వేగం పెరిగింది. ఈ క్రమంలో ప్రమాదాలు తరచూ చోటుచేసుకుంటున్నాయి. గాయాలపాలైనవారికి సకాలంలో ఆసుపత్రులకు చేర్చడం ఇబ్బందికరంగా మారుతోంది. క్షతగాత్రులను తొలి గంటల్లోనే ఆసుపత్రుల్లో చేర్పించి వైద్యమందించాల్సివున్నా, వైద్యమందక చాలామంది తుదిశ్వాస విడుస్తున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో వైద్యమందించేందుకు ట్రామాకేర్ సెంటర్ ఏర్పాటుచేయడంలో తెలంగాణ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుంది. దీంతో వైద్యమందక చాలామంది 44వ నెంబర్ జాతీయ రహదారిపైనే ప్రాణాలు కోల్పోతున్నారు. నిజామాబాద్ జిల్లా డిచ్‌పల్లి మండలం ఇందల్వాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పక్కన ట్రామాకేర్ సెంటర్ ఏర్పాటుకోసం తొమ్మిదేళ్ల కిందట నిధులు మంజూరైనా ఇప్పటివరకు ఏర్పాటు ఊసే లేదు. జాతీయ రహదారిపై ప్రమాదం జరగని రోజంటూ ఉండదు. ప్రమాదానికి గురైనవారికి వైద్యమందించేందుకు ట్రామాకేర్ సెంటర్ జిల్లాకు మంజూరైనా ఇందల్వాయిలో ఏర్పాటుచేయడంలో అధికారులు నిర్లక్ష్యం చూపుతున్నారు. ఈ సెంటర్‌ను జాతీయ రహదారి పక్కనే ఏర్పాటు చేసేందుకు ప్రజాప్రతినిధులు, పీహెచ్‌సీ పక్కనే స్థలాన్ని సైతం చూశారు. నిర్మాణం కోసం 80 లక్షల రూపాయలు మంజూరు కూడా అయ్యాయి. ప్రాజెక్టు మొత్తం వ్యయం ఐదు కోట్ల రూపాయలు. ట్రామాకేర్ సెంటర్ ఏర్పాటు విషయంలో కొందరు రాజకీయ నాయకులు తమ ప్రాంతంలో ఏర్పాటుచేయాలని, జిల్లా కేంద్రంలోనే ట్రామాకేర్ సెంటర్ ఉండాలని అధికారులపై ఒత్తిడి తీసుకువస్తున్నారు. ఫలితంగా జిల్లా కేంద్ర ఆసుపత్రిలో పనులు చేపట్టినా ట్రామా సెంటర్ విభాగం ఏర్పాటు ఇంతవరకు జరగలేదు. ఇప్పటికైనా జిల్లాకు చెందిన మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి, పార్లమెంట్ సభ్యురాలు కవిత, రూరల్ శాసనసభ్యుడు బాజిరెడ్డి గోవర్ధన్ చర్యలు తీసుకుని ట్రామాకేర్ సెంటర్‌ను ఇందల్వాయి సర్కారు దవాఖానా పక్కనే ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనావుంది. ఈ సెంటర్ ఏర్పాటైతే కొన ఊపిరితో ఉన్న క్షతగాత్రులకు వెంటనే వైద్యమందించి ప్రాణాలు కాపాడే ఆస్కారముంది. నిత్యం జాతీయ రహదారిపై చంద్రయాన్‌పల్లి నుంచి పడకల్ వరకు ప్రమాదం జరగని రోజంటూ లేదు. క్షతగాత్రులకు సకాలంలో వైద్యసేవలు అందించాల్సిన బాధ్యత ఇటు అధికారులు, అటు ప్రజాప్రతినిధులపై ఎంతైనావుంది. జాతీయ రహదారి పక్కనే స్థలాన్ని కూడా అధికారులు చూసి తొమ్మిదేళ్లు గడిచినా ట్రామాకేర్ సెంటర్ ఏర్పాటు విషయంలో మీనమేషాలు లెక్కించడం బాధాకరం.

ప్రమాదంలో ఉన్నవారు ఎవరైనా ఆసుపత్రిలో చేర్పిస్తే వారు విగతజీవులు కాకుండా ప్రాణాలతో బతికి బట్టకట్టే ఆస్కారముంది. ఇందల్వాయి వద్దే ట్రామాకేర్ సెంటర్ ఏర్పాటుచేస్తే ఆదిలాబాద్ నుంచి హైదరాబాద్ వెళ్తున్న ఎన్నో వాహనాలకు ప్రమాదాలు జరిగిన సమయంలో వైద్యసేవలందించేందుకు ఆస్కారం ఏర్పడుతుంది. ఆ దిశగా కలెక్టర్ యోగితారాణా ప్రత్యేక చొరవతో చర్యలు తీసుకోవాలని వాహన చోదకులు కోరుతున్నారు. ఈ జాతీయ రహదారిపై ఏదో విధమైన ప్రమాదాలు జరిగి ప్రతి నెలా 30 నుంచి 50 మంది వరకు మృత్యువాతపడుతున్నారు. ఇందల్వాయిలో ట్రామాకేర్ సెంటర్ ఏర్పాటు జరిగితే డిచ్‌పల్లి, ధర్పల్లి, సదాశివనగర్, జక్రాన్‌పల్లి, సిరికొండ, భీంగల్, గాంధారి మండలాల ప్రజానీకానికి ఎంతో ప్రయోజనం చేకూరుతుంది. ఇందల్వాయి నుంచి కామారెడ్డి 35 కిలోమీటర్లు, ఆర్మూర్ 40 కిలోమీటర్లు ఉండటంతో ప్రమాదం జరిగిన వెంటనే వైద్యసేవలందించేందుకు ఇందల్వాయి ఆరోగ్య కేంద్రం పక్కన ట్రామాకేర్ సెంటర్ ఏర్పాటు అత్యవసరం.

ఒకవైపు జోరు.. మరో వైపు నిర్లక్ష్యం!

మొక్కలు నాటడానికి తవ్విన గుంతలు



జిల్లాలో ఒకవైపు జోరుగా హరితహారం జరుగుతుండగా, మరోవైపు కొందరు అధికారులు మొక్కలు నాటడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. జిల్లా కేంద్రంలోనున్న ఎస్పీ కార్యాలయ సమీపంలోని సర్వే నెం.527లో మొక్కలు నాటేందుకు గుంతలు తీశారు. ఇందులో నాటేందుకు తెచ్చిన మొక్కలను నాటకుండానే వదిలివేయడంతో మొక్కలు ఇలా ఎండిపోతున్నాయి.

- ఫొటోగ్రాఫర్ కామారెడ్డి

గుంతల వద్ద ఎండిపోతున్న మొక్కలు ఇలా..



ఆధ్యాత్మికం

మంగళగౌరీ వ్రతానికి శ్రావణమాసం శ్రేష్టమైనది

● ఆకాష్ కులకర్ణి, పండితుడు

మంగళగౌరీ వ్రతం శ్రావణమాసంలో చేయడం ఎంతో శ్రేష్టమైనది. మహిళలు సౌభాగ్యం కోరుతూ పార్వతికి చేసే వ్రతమే మంగళగౌరీ వ్రతం. ఈ రోజున అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రీతికరమైన నైవేద్యాలను సమర్పించుకోవాలి. ముత్తయిదువులకు వాయినాలను ఇచ్చి, వారినుంచి ఆశీర్వచనాలు తీసుకోవడం మంచిది. ఉపవాస దీక్షను పాటిస్తూ మంగళగౌరీ వ్రతాన్ని సాయంత్రం చేయడం శ్రేష్టమని శాస్త్రం చెబుతుంది.

- నిజామాబాద్ కల్చరల్

లీడర్ వాయిస్

పీటీఎఫ్‌లను పర్మినెంట్ చేయాలి..

● తుమ్మ వెంకటి, పీటీఎఫ్‌ల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు



సుమారు 28 ఏళ్లుగా ప్రాథమిక పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న పీటీఎఫ్‌లను ఇప్పటివరకు ఏ ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదు. జిల్లాలో సుమారు 80మంది వరకు పీటీఎఫ్‌లు వివిధ పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్నారు. వీరు చాలీచాలని వేతనాలతో అష్టకష్టాలు పడుతున్నారు. ప్రస్తుతం ఇస్తున్న రూ.1,623 వేతనంతో తమ కుటుంబాలను పోషించుకోవడం ఇబ్బందిగానుంది. ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల్లో కనీసం వేతనాలు అమలుచేస్తున్నా, తమకు మాత్రం వేతనాలు పెంచడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తమను పర్మినెంట్ చేసి, ఉద్యోగ భద్రత కల్పించాలి.

- కామారెడ్డి రూరల్

క్యారమ్స్.. కాదేదీ బెట్టింగ్‌కు అనర్హం..

- బెట్టింగ్ బంగార్రాజుల ఆటవిడుపు
- చూడటానికి క్యారమ్ బోర్డు ఆట.. జరిగేది బెట్టింగులు.. శివారుల్లో జోరు
- పట్టించుకోని పోలీసులు

(ఖిల్లా)

క్రికెట్ బెట్టింగులపై పోలీసుల దాడులు ముమ్మరం కావడంతో బెట్టింగ్ బంగార్రాజులు 'ఆటవిడుపు'గా కొత్త పంథా ఎంచుకున్నారు. అదే క్యారమ్స్. ఇప్పటి వరకూ ఇళ్లలో కుటుంబ సభ్యులందరూ కలసి ఆడుకునే ఈ ఆటపై బెట్టింగ్ రాయుళ్ల కన్నుపడింది. నగర శివారులోని శాంతి నగర్, గాంధీనగర్, మా లపల్లి, హష్మీకాలనీ తదితర ప్రాంతాల్లో ఆడే ఈ క్యారమ్స్‌పై జోరుగా బెట్టింగులు సాగుతున్నాయి. శాంతినగర్, గాంధీ నగర్ ప్రాంతాల్లో రోడ్ల పక్కనే గల హోటళ్లలో కూడా ఈ బెట్టింగ్‌లు జరుగుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు. ఒక్కో ఆటకు ధరను నిర్ణయించి ఒక జూదం స్థాయిలో బెట్టింగ్ నడుపుతున్నారు. కొన్నిచోట్ల ఉదయం 11 గంటల నుంచి దాదాపు అర్ధరాత్రి వరకు కొనసాగుతున్నట్లు స్థానికులు తెలిపారు. ఈ బెట్టింగులు జూదానికి తీసిపోని విధంగా జరుగుతున్నాయి. నిత్యం వేలాది రూపాయలు చేతులు మారుతున్నాయి. దీనిని కొందరు ప్రత్యేకంగా నిర్వహిస్తున్నట్లు సమాచారం. కాగా క్యార మ్స్‌పై ఎటువంటి నిషేధాలు లేకపోవడం.. కొందరు పోలీసులకు సమాచారం ఉన్నా.. అసలు విషయం తెలియకపోవడంతో బెట్టింగ్ రాయుళ్ల దందా మూడు పూవులు, ఆరు కాయలుగా నడుస్తోంది. కాగా క్యారమ్స్ ఆడి, చూసి జేబులు ఖాళీ చేసుకునేవారిలో మధ్యతరగతి, దిగువ మధ్యతరగతికి చెందినవారే ఉండడం గమనార్హం. ఇటీవల స్నూకర్ బెట్టింగులు జరుగుతున్నాయన్న ఫిర్యాదుపై దాడులు చేసిన పోలీసులు.. తాజా పరిస్థితుల నేపథ్యంలో క్యారమ్స్ ఆటలు జరిగే ప్రదేశాలపై దాడులు నిర్వహిస్తే వాస్తవాలు బయటపడతాయని పలువురు అంటున్నారు.



'డయల్ యువర్ సీపీ'లో 12 ఫిర్యాదులు

ఖిల్లా: సోమవారం నిర్వహించిన 'డయల్ యువర్ సీపీ' కార్యక్రమంలో 12 ఫిర్యాదులు వచ్చినట్లు పోలీస్ కమిషనర్ కార్తికేయ తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి 11 గంటల వరకు ఫోన్ నెంబర్ 08462-228433 ద్వారా వచ్చిన ఫిర్యాదులను తాను స్వయంగా తీసుకున్నట్లు సీపీ తెలిపారు. ఫిర్యాదుల పట్ల స్పందించని అధికారులను హెచ్చరించామన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ సీహెచ్ వెంకన్న పాల్గొన్నారు.

అత్యాచారం కేసులో యువకుడికి రిమాండ్



నిందితుడితో సీఐ

వర్ని: తగిలేపల్లిలో ఆరేళ్ల బాలికపై అత్యాచారం చేసిన సంపతి మహేష్ (20)ను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు రుద్రూరు సీఐ శేఖర్‌రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన వర్ని పోలీసు స్టేషన్‌లో విలేకరులతో మాట్లాడారు. శనివారం సాయంత్రం ఈ దారుణానికి పాల్పడిన నిందితుడు మహేష్‌ని అదుపులోకి తీసుకుని విచారించగా.. అతడు తన నేరాన్ని అంగీకరించినట్లు సీఐ వెల్లడించారు. నిందితుడిపై 123, 376సెక్షన్ల కింద అత్యాచారం కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. ఈ సమావేశంలో ఎస్సై అంజయ్య పాల్గొన్నారు.

'సిరిసిల్ల'పై కాంగ్రెస్ నేతల అరెస్టు

- అరెస్టులను నిరసిస్తూ రాస్తారోకో

నిజామాబాద్ అర్బన్: సిరిసిల్ల జిల్లా నేరేళ్ల లో దళితులపై పోలీసులచే ప్రభుత్వం దాడులు చేయించిందంటూ.. కాంగ్రెస్ చేపట్టిన 'చలో సిరిసిల్ల' ఆందోళనను జిల్లా వ్యాప్తంగా పోలీసులు అడ్డుకున్నారు. ఆదివారం అర్ధరాత్రి నుంచే కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేశారు. సోమవారం ఉదయం బయలు దేరిన పలువురు నేతలను ఎక్కడికక్కడ అరెస్టు చేశారు. జిల్లా కేంద్రంలో నాల్గో టౌన్ పోలీసులు డీసీసీ అధ్యక్షుడు తాహెర్, రత్నాకర్, అంతిరెడ్డి రాజారెడ్డి, శేఖర్‌గౌడ్, సంతోష్ తదితరులను అరెస్టు చేశారు. అలాగే నగర అధ్యక్షుడు వేణు, సుధాకర్‌రావు, రాము, రామకృష్ణ, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు విపుల్‌గౌడ్, మైనార్టీ అధ్యక్షుడు ఇర్ఫాన్ తదితరులను కూడా అరెస్టు చేశారు. కాగా ఉద్యమాలతో ఏర్పడిన తెలంగాణలో ఉద్యమాలు లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవడం దారుణమని కాంగ్రెస్ నేతలు విమర్శించారు. అరెస్టులను నిరసిస్తూ జిల్లా కేంద్రంలో సృజన్ నాగరాజు, సుభాష్, విక్కి, నర్సింగ్‌రావ్, మహేష్ తదితరులు రాస్తారోకో చేశారు. టీఆర్ఎస్ సర్కారుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీంతో వారిని కూడా అరెస్టు చేశారు.



రాస్తారోకో చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఆర్టీసీ బస్సును ఢీకొన్న టిప్పర్

- డ్రైవర్లు సహా 20 మందికి గాయాలు.. ఒకరికి విషమం

బోధన్: సాలూర క్యాంపు వద్ద సోమవారం సాయంత్రం ఇసుక టిప్పర్, ఆర్టీసీ బస్సు ఢీకొన్న ఘటనలో 20 మందికి గాయాలయ్యాయి. రెండు వాహనాల డ్రైవర్లకు తీవ్ర గాయాల య్యాయి. టిప్పర్ డ్రైవర్ పరిస్థితి విషమంగా ఉండటంతో ఆయనను జిల్లా కేంద్ర ఆసుపత్రికి తర లించారు. మహారాష్ట్ర క్వారీ నుంచి ఇసుకతో వస్తున్న టిప్పర్ బోధన్ నుంచి ముంబయ్ బోరవెల్లికి వెళ్తున్న కరీంనగర్ డిపో బస్సు ఢీకొన్నాయి ఆర్టీసీ బస్సు డ్రైవర్ శ్రీనివాస్‌రావు కాలు విరిగింది. టిప్పర్ డ్రైవర్ పాషాకు తీవ్ర గాయాలయ్యాయి. బస్సులోని కరీంనగర్ జిల్లాకు చెందిన అనిల్, నర్సయ్య, రాజీం, లక్ష్మీ, ముక్తా తదితరులు స్వల్పంగా గాయపడ్డారు.



టిప్పర్, ఆర్టీసీ బస్సు ఢీకొన్న దృశ్యం

కాంట్రాక్టు అధ్యాపకులకు ఇంటర్వ్యూలు



గురుకులంలో కాంట్రాక్టు అధ్యాపకులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న దృశ్యం


డిచ్‌పల్లి: ధర్మారం(బీ) బాలికల పాఠశాల, కళాశాలల్లో పార్ట్‌టైమ్ అధ్యాపకుల పోస్టులకు సోమవారం ఇంటర్వ్యూలను ప్రాంతీయ సమన్వయకర్త తులసీదాస్ ఆధ్వర్యంలో ఆయా పాఠశాలలకు చెందిన 12 మంది ప్రిన్సిపాళ్లు నిర్వహించారు. జూలై 16న జరిగిన రాత పరీక్షలో ప్రతిభ కనబర్చిన అభ్యర్థులకు ఈ ఇంటర్వ్యూలు జరిగాయి. మొత్తం 241 పోస్టులకు గాను నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల నుంచి 347 మంది కౌన్సిలింగ్‌కు పిలిచినట్లు ఆర్‌సీవో తులసీదాస్ తెలిపారు. రాత పరీక్షలో ఉత్తీర్ణులైన వారి వివరాలను లిస్ట్‌లో పొందుపర్చడంతో అభ్యర్థులు లిస్ట్ ఆధారంగా ఇంటర్వ్యూలకు హాజరయ్యారు.

జూలైలో 31 ఘటనల్లో 68 పోకిరీలు పట్టుబడ్డారు..

ఎఫ్ఐఆర్ నమోదు చేయలే: షీ టీం నివేదికపై సీపీ కార్తికేయ

ఖిల్లా: జులై నెలలో వరకు షీ బృందాలు వేధింపుల ఘటనల్లో 68 మందిని పట్టుకున్నట్లు పోలీస్ కమిషనర్ కార్తికేయ తెలిపారు. నిజామాబాద్‌లో 16, ఆర్మూర్‌లో 10, బోధన్‌లో 5 మొత్తం 31 ఘటనలకు సంబంధించి నిజామాబాద్‌లో 39 మంది, బోధన్‌లో 7, ఆర్మూర్‌లో 22 మొత్తం 68 మంది పోకిరీలను పట్టుకున్నామన్నారు. అయితే నిజామాబాద్‌లో 13, బోధన్‌లో 2, మొత్తం 15 ఫిర్యాదులు రాగా ఎఫ్ఐఆర్‌లో నమోదు కాలేదని సీపీ వివరించారు. విద్యార్థినులు, మహిళలను ఎవరైనా వేధిస్తే రక్షణ కోసం వాట్సాప్ నంబర్ 94906 18029కి మెసేజ్ పంపాలని, లేదా ఫోన్ నెంబర్ 100కు ఫిర్యాదు చేయాలన్నారు. బాధితుల సమాచారాన్ని గోప్యంగా ఉంచుతామన్నారు. కాలేజీలలో లెక్చరర్లు వేధించినా, ఇరుగుపొరుగు వారు వేధించినా, ఎవరైనా నిత్యం అనుసరిస్తూ సైగలు చేసినా వారిపై బాధితులు ఫిర్యాదు చేయవచ్చని సీపీ కార్తికేయ వివరించారు.

ప్రాజెక్టుల సమాచారం



	గరిష్ఠ మట్టం (అడుగుల్లో)	ప్రస్తుత మట్టం (అడుగుల్లో)	గరిష్ఠ నిల్వ (టీఎంసీల్లో)	ప్రస్తుత నిల్వ (టీఎంసీల్లో)	నీటి చేరిక (క్యూసెక్కుల్లో)	విడుదల (క్యూసెక్కుల్లో)
శ్రీరాంసాగర్	1,091.90	1,055.50	90.31	9.656	0	50
నిజాంసాగర్	1,405.00	1,380.30	17.5	1.352	0	0

రైల్వే ఫ్లాట్‌ఫాంపై గుర్తు తెలియని వ్యక్తి మృతి




ఇందవారు: జిల్లా కేంద్రంలోని ప్రధాన రైల్వే స్టేషన్‌లో సోమవారం గుర్తు తెలియని వ్యక్తి (55) అనారోగ్యంతో మృతి చెందినట్లు భావిస్తున్నామని జీఆర్‌పీ ఎస్సై సాయినాథ్ తెలిపారు. మృతుడు పాత సామాన్లు సేకరిస్తూ అమ్ముకుని జీవనం సాగించేవాడని తెలిపారు. మృతుడి ఒంటిపై తెలుపు రంగు ఫుల్ షర్ట్, నలుపురంగు ప్యాంటు ధరించి ఉన్నాడన్నారు. సంబంధీకులు ఎవరైనా ఉంటే జీఆర్‌పీ ఎస్సై సెల్ నెంబర్ 94406 27533 ద్వారా సంప్రదించాలన్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సాయినాథ్ సోమవారం విలేకరులకు తెలిపారు.

బంగారం ధరలు



బిస్కెట్ బంగారం	10 గ్రాములకు	రూ. 29,900
ఆర్నమెంట్ బంగారం	10 గ్రాములకు	రూ. 29,500
వెండి	10 గ్రాములకు	రూ. 420

సినిమా గైడ్ నిజామాబాద్



లలితమహల్ : డీజే - 11.15, 2.15, 6.15, 9.15
అశోక్ : వాసుకి 11.15, 2.15,6.15, 9.15
నటరాజ్: నిన్నుకోరి - 11.15, 2.15, 6.15, 9.15
విజయ్ : ఫిదా - 11.15, 2.15, 6.15, 9.15
శ్రీదేవి : దండుపాళ్యం-2 - 11.15, 2.15, 6.15, 9.15
దేవి : గౌతం నంద - 11.15, 2.15, 6.15, 9.15
తిరుమల : ముబారకన్ (హిందీ) - 6.15, 9.15, 11.15, 2.15.

ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్
స్క్రీన్ 1 - ఫిదా - 10.40, 1.30, 4.25, 7.20, 10.20
స్క్రీన్ 2 - నిన్ను కోరి - 11.00, 1.50, 7.40
ముబారకన్ (హిందీ) - 6.30, 7.20
మున్నా మైఖేల్ (హిందీ) - 4.20, 10.20
స్క్రీన్ 3 - గౌతమ్ నంద - 10.40, 1.40, 4.40, 7.40, 10.35

- నిజామాబాద్ అర్బన్

హలో..హలో.. ఆర్మూర్ పట్టణ అధికారుల ఫోన్ నెంబర్లు

కమిషనర్	9849904276	ఆర్వో	9849981964	ఏసీపీ	9440795404
మేనేజర్	9849981643	టీపీబీవో	9849370736	ఎస్‌హెచ్‌వో	9440795411
డీవైఈఈ	9849371147	ఏటీవో	8099867771	ఎస్సై	9440795434
ఎంఏఈ	9849981642	ఎస్‌టీవో	9866809387	ఎంపీడీవో	9849900107
టీపీవో	9849981642	సబ్ రిజిస్ట్రార్	9849031470	ఎంఈవో	9440899033

సంతలో కనీస సౌకర్యాలు కరువు

● దేరాల కింద కూరగాయలు విక్రయిస్తున్న వ్యాపారులు ● తాగునీరు, మూత్రశాలలు, షెడ్లు కరువు ● పట్టించుకోని అధికారులు


రోడ్ల పైనే విక్రయిస్తున్న కూరగాయలు


గుడారాలు వేసుకొని కూరగాయలు విక్రయిస్తున్న వ్యాపారులు

ఆర్మూర్ అర్బన్: ఆర్మూర్ పట్టణంలో ప్రతీ బుధవారం పెద్ద ఎత్తున సంత జరుగుతుంది. పట్టణంతో పాటు డివిజన్‌లోని వివిధ గ్రామాల వారు కొనుగోలు, విక్రయదారులు వస్తుంటారు. పెద్దఎత్తున సంత జరుగుతున్నప్పటికి మౌలిక వసతులు, తాగునీటి వసతి లేక వ్యాపారులు, కొనుగోలు దారులు ఇబ్బందులు పడుతున్నారు. ఆర్మూర్, బాల్కొండ, నియోజక వర్గాల పరిధిలోని మండలాల్లోని పలు సంస్థలలో పని చేసే కార్మికులు, వ్యవసాయ కూలీలకు జరిమానాలు సంతను దృష్టిలో ఉంచుకొని ఒక రోజుముందే కూలీలు చెల్లిస్తుంటారు. కూలీలు వారం రోజులకు సరిపడా నిత్యవసర వస్తువులు, కూరగాయలు అంగడి రోజున కొనుగోలు చేస్లుంటారు. ఎంతో దూరం నుంచి వచ్చే వినియోగదారుల కోసం బజార్‌లో తాగునీరు లేని పరిస్థితి నెలకొంది. గతంలో నిర్మించిన మినీ వాటర్‌ట్యాంక్‌కు నీటి సరఫరా లేకపోవడంతో నిరుపయోగంగా మారింది. ఇక్కడ వ్యాపారం నిర్వహించే వారు మాత్రం సమీపంలోని చేతిపంపు ద్వారా నీళ్లను తెచ్చుకుంటున్నారు. కొనుగోలుదారులకు మాత్రం తాగునీటికి తిప్పలు తప్పడం లేదు. వ్యాపారులకు షెడ్డులు నిర్మించక పోవడంతో రోడ్డుపైనే కూరగాయలు విక్రయిస్తున్నారు. ప్రతీ బుధవారం అంగడికి సుమారు 5 వేయ్యిల నుంచి 8 వేల వరకు కొనుగోలుదారులు వస్తుంటారు. తైబజార్ , వీక్లీమార్కెట్ వేలాన్ని ఏటా పదిశాతం పెంచుతూ మున్సిపల్‌కు లక్షల ఆదాయాన్ని సమకూర్చుతున్నారు. ఆర్మూర్ మున్సిపల్‌కు తైబజార్, వీక్లీ బజార్ వేలంపాటులో ఏటా సుమారు 9 లక్షల ఆదాయం వస్తున్నప్పటికి సంబంధిత అధికారులు అంగడికి వచ్చె వారికి కనీస సౌకర్యాలు కల్పించడం లేదని వ్యాపారులు, కొనుగోలుదారులు ఆరోపిస్తున్నారు. పాలకులు స్పందించి తాగునీటి సమస్య, షెడ్లు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

తాగునీటి సౌకర్యం కల్పించాలి..



మున్సిపల్ అధికారులు అంగడికి వచ్చే వారిని దృష్టిలో ఉంచుకొని తాగునీటి సౌకర్యం కల్పించాలి. అలాగే వ్యాపారులకు షెడ్డులను నిర్మించాలి. మాదగ్గర నుంచి పన్నులైతే వసూలు చేస్తున్నారు. కాని కనీస సౌకర్యాలు కల్పించడం లేదు.

- సరోజ, కూరగాయల వ్యాపారి, ఆర్మూర్

మౌలిక వసతులు కల్పించాలి..



అంగడికి వచ్చే వారికోసం సౌకర్యాలు కల్పించాలి. కనీసం తాగునీళ్ల అందుబాటులో లేవు. వెంటనే అధికారులు స్పందించి తాగునీటి సౌకర్యాలు, మరుగుదొడ్డి, మూత్రశాలు లేక ఇబ్బంది పడుతున్నాం.తాగునీటి సౌకర్యాల కల్పించాలని షెడ్డు నిర్మించాలన్నారు.

- రాజన్న, కూరగాయల వ్యాపారి, ఆర్మూర్

ఇంటర్వ్యూ

అర్హులైన ప్రతి బీడీ కార్మికులకు జీవన భృతి


విజయ్‌సింగ్, మున్సిపల్ అధికారి

ఆంధ్రజ్యోతి:బీడీ కార్మికురాలు జీవన భృతి పెన్షన్ అర్హత పొందేందుకు ఎన్ని సంవత్సరాలు అనుభవం కలిగి ఉండాలి?

అధికారి:28 ఫిబ్రవరి 2014 లోపు బీడీ కార్మికురాలిగా ఐడెంట్ కార్డు కలిగిన వారు జీవన భృతికి దరఖాస్తు చేసుకోవచ్చు.

ఆంధ్రజ్యోతి: పట్టణంలో మొత్తం ఎందరు పెన్షన్ దారులు లబ్ధిపొందుతున్నారు?

అధికారి:పట్టణంలో మొత్తం ఆరు వేల 7 వందల 38 మంది పెన్షన్ దారులు లబ్ధి పొందుతున్నారు.

ఆంధ్రజ్యోతి: పట్టణంలో ఏయే పెన్షన్లలో ఎంతమంది లబ్ధి పొందుతున్నారు?

అధికారి:వృద్దాప్య 1662, వికలాంగులు 546 వితంతువులు 1641, చేనేత కార్మికులు 18, గీత కార్మికులు 7, బీడీ పెన్షన్ దారులు 2864 మంది పెన్షన్ లబ్ధి పొందుతున్నారు.

ఆంధ్రజ్యోతి: ఒంటరి మహిళాల దరఖాస్తులు ఎన్ని వచ్చాయి?

అధికారి: ఒంటరి మహిళాల కోసం 172 మంది దరఖాస్తులు చేసుకున్నారు. వివరాలు సేకరించి ఆన్‌లైన్‌లో పొందుపుస్తున్నాం.

ఆంధ్రజ్యోతి:దరఖాస్తులు చేసుకున్న తర్వాత ఒంటరి మహిళలకు పింఛన్ ఎప్పుడు మంజూరు చేస్తారు.

అధికారి: ప్రస్తుతం దరఖాస్తు చేసుకున్న ఒంటరి మహిళాలకు జూలైలో మంజూ రయ్యాయి.

-ఆర్మూర్‌అర్బన్

లెన్స్ స్టోరీ

వృథాగా మినీ వాటర్ ట్యాంక్



ఆర్మూర్ పట్టణంలోని అంగడి బజార్‌లో ఉన్న మినీవాటర్ ట్యాంక్ వృథాగా ఉంది. వాటర్‌ట్యాంక్‌కు నీటి సరఫరా అందించి వాటర్ ట్యాంక్ ను వినియోగంలోకి తీసుకురావాలి. అంగడివచ్చే వ్యాపారులు, వినియోగదారులు కోరుతున్నారు.

-ఆర్మూర్‌అర్బన్

మీజిల్స్, రూబెల్లా వ్యాధులపై అవగాహన సదస్సు


మాట్లాడుతున్న సంజీవరెడ్డి

మాక్లూర్: ప్రాణింతకమైన మీజిల్స్, రూబెల్లా వ్యాధులను నిలువరించడానికి వ్యాక్సిన్ రూపొందించారని అన్ని పాఠశాలల్లోని పిల్లలకు టీకాలు వేయనున్నామని వైద్యాధికారి డాక్టర్ సంజీవరెడ్డి తెలిపారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఈ వ్యాధులపై అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ 9 నెలల నుంచి 15 సంవత్సరాల మధ్యగల పిల్లలకు తప్పనిసరిగా ఈటీకాలు వేయించాలన్నారు. అన్ని పాఠశాలల్లో కమ్యూనిటీ బడుల్లో, అంగన్‌వాడీ కేంద్రాల్లో, ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో ఈ టీకా వేస్తామన్నారు. ఇదివరకే టీకాలు వేయించుకున్న తప్పనిసరిగా మళ్లీ వ్యాక్సిన్ వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సక్రియానాయక్, తహసీల్దార్ ప్రసాద్, ఏపీఎం అనిల్‌కుమార్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సమీనబేగం, మండల విద్యాధికారి రాజగంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

'టీచర్లకు పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలి'

మాక్లూర్: కాంట్రిబ్యూటరీ పింఛన్ స్కీంను రద్దు చేసి 1సెప్టెంబర్, 2004 నుంచి ఉద్యోగంలో చేరిన ఉపాధ్యాయులందరికి పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలని పీఆర్టీయూ అసోసియేట్ మండల శాఖ అధ్యక్షుడు లక్ష్మినారాయణ కోరారు. విలేకరుల సమావేశంలో కార్యదర్శి రాజేశ్వర్‌రావ్, పీఆర్టీయూ నాయకులు దేవేందర్, మనోజ్‌కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వసతి గృహానికి సొంత భవనం నిర్మించాలని ర్యాలీ, ధర్నా



తహసీల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న పీడీఎస్‌యూ నాయకులు

ఆర్మూర్ అర్బన్: బాలుర కళాశాల ఎస్సీ,బీసీ,విద్యార్థుల వసతి గృహానికి స్వంత భవనం నిర్మించాలని డిమాండ్ చేస్తూ పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో సోమవారం ఆర్మూర్ తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఎస్సీ, బీసీ హాస్టల్ స్వంత భవనం నిర్మించాలని ఎస్టీ బాలికల వసతి గృహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ప్రజావాణిలో తహసీల్దార్ రాజేందర్‌కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. అద్దె భవనాల్లో వసతి గృహాలు అరకొర వసతులతో కొనసాగుతున్నయని విద్యార్థ సంఖ్యకు అనుగుణంగా మౌలిక వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే అధికారులు స్పందించి నూతన భవనం నిర్మించాలని ,ఎస్టీ బాలికల వసతిగృహం ఏర్పాటు చేయాలని మెమోరాండంలో పేర్కొ నా రు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ ఆర్మూర్ ఏరియా అధ్యక్ష, కార్యదర్శులు ఎం. నరేందర్,సంతోష్, శ్రీనివాస్, సాయి కుమార్, నిఖిల్, రాజేందర్ పాల్గొన్నారు.

పెర్కిట్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ప్లేట్ల వితరణ


విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ చేస్తున్న పీఆర్టీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు

ఆర్మూర్ రూరల్: ఆర్మూర్ మండలం పెర్కిట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం పీఆర్టీయూ ఆధ్వర్యంలో విద్యార్థులకు 100 భోజన ప్లేట్లను ఉపాధ్యాయులు మ్యాక హేమలత, మెహన్‌దాస్, సమకూర్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు శంకర్, ప్రధాన కార్యదర్శి కమలాకర్‌లు హాజరై విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఉత్తమ విద్యాబోధన అందించడమే గాకుండా పాఠశాలలో విద్యార్థులకు సేవా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు జలందర్, రాష్ట్ర కార్యదర్శి జిందం నరహరి, మండల అధ్యక్షుడు నల్లకిషన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకటరమణ,హెచ్‌ఎం ఓబన్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చేపల మార్కెట్ నిధులకోసం మంత్రికి వినతి


మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి

ఆర్మూర్ రూరల్:ఆర్మూర్ నియోజకవర్గంలోని ఆర్మూర్ నందిపేట్, మాక్లూర్ మండలాల్లో చేపల మార్కెట్ ఏర్పాటుకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి సోమవారం మత్స్యపారి శ్రామికశాఖ మంత్రితలసాని శ్రీనివాస్‌యాదవ్‌కు వినతి పత్రం అందజేశారు. ఆర్మూర్ పట్టణంతో పాటు పెర్కిట్, కొటార్మూర్‌లలో చేపట మార్కెట్ లేక రోడ్డు ప్రక్కన విక్రయిస్తున్నారని దీంతో గంగాపుత్రులు అసౌకర్యానికి గురవుతున్నారన్నారు. చేపల మార్కెట్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. అదే విధంగా నందిపేట్ మండంలోని నూత్‌పల్లిలో చేపల మార్కెట్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని గాదేపల్లి, నడ్కుడ,చిన్న యానం,అన్నారం, సిరిపూర్‌గ్రామాల గంగపుత్రులకు నూత్‌పల్లి కేంద్రంగా ఉందని ఇక్కడి మార్కెట్ నిర్మించాల్సి ఉందన్నారు.డొంకేశ్వర్, ఉమ్మెడ, నందిపేట, సీహెచ్ కొండూర్,అయిలాపూర్, తల్వేద గ్రామాలలో గంగాపుత్రులకు కమ్యూనిటీ హాల్స్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని మాక్లూర్, గొట్టుముక్కల,ధర్మారంలో గంగా పుత్రుల సహకార సంఘాల సభ్యులకు సంఘ భవనాలు నిర్మాణానికి నిధులు ఇవ్వాలని ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి మంత్రిని కోరారు.

హలో..హలో..

నందిపేట్ మండల అధికారుల ఫోన్ నెంబర్లు

తహసీల్దార్	9491036913	వైద్యాధికారి	8897969543	ఎస్ఐ	9440795436
ఎంపీడీవో	9989050838	పశువైద్యాధికారి	9491377744	హౌసింగ్ ఏఈఈ	7799722949
ట్రాన్స్‌కో ఏడీఏ	9440811622	ట్రాన్స్‌కోఏఈ	9440811621	డిప్యూటీ తహసీల్దార్	984842003
ఎంఈవో	9949966300	ట్రాన్స్‌కోఏఈ నూత్‌పల్లి	9440811622	మండల వ్యవసాయాధికారి	8886613133
ఆర్‌డబ్ల్యూఎస్ఏఈ	9959558287				

‘ముందస్తు అరెస్టులు అప్రజాస్వామికం’



సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు కంచెట్టి, పీసీ భోజన్న

ఆర్మూర్ : నేరెళ్ల వెళ్లకుండా తమను ముందస్తుగా అరెస్టు చేయడం అప్రజాస్వామికమని కాంగ్రెస్ పార్టీ నాయకులు మున్సిపల్ మాజీ చైర్మన్ కంచెట్టి గంగాధర్, ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ పీసీ భోజన్న అన్నారు. సోమవారం స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో విలేకరుల సమావేశంలో రాత్రిరాత్రికి తమను టెర్రరిస్టుల్లా అరెస్టు చేశారన్నారు. అరెస్టులతో పోరాటాలను ఆపలేదని, ఉద్యమాలను అణచలేదన్నారు. రాష్ట్రంలో ఇసుక మాఫియాను ప్రభుత్వం వెనుదన్నుగా నిలుస్తోందని వారు ఆరోపించారు. సిరిసిల్ల జిల్లాలో ముఖ్యమంత్రి కేసీఆర్ బంధులే ఇసుక నడుపుతున్నారని, ఆయనకు అనుకూలంగా పోలీసులు వ్యవహరిస్తున్నారన్నారు. ట్రిప్పులు ఎక్కువ చేయాలనే ఉద్దేశంతో టిప్పర్లు, లారీలు వేగంగా నడుపడం వల్ల ప్రమాదాలు జరిగి ప్రజలు చనిపోతున్నారని వారు పేర్కొన్నారు. ఇసుక వాహనాలు అడ్డుకుంటే అక్రమ అరెస్టులు చేసి చిత్రహింసలకు గురి చేస్తున్నారన్నారు. అరెస్టులను వారు ఖండించారు. విలేకరుల సమావేశంలో కౌన్సిలర్ ఏబీ. శ్రీదేవి, ఎంపీటీసీ సభ్యుడు సాయన్న, నాయకులు నర్మెనవీన్, శికారి శ్రీనివాస్, వేణుగోపాల్, రాజు పాల్గొన్నారు.

సిరిసిల్ల బహిరంగ సభకు వెళ్తున్న కాంగ్రెస్ నాయకుల అరెస్టు..

ఆర్మూర్ అర్బన్ : సిరిసిల్లా బహిరంగా సభకు వెళ్తున్న కాంగ్రెస్ నాయకులను సోమవారం ఆర్మూర్ పోలీసులు అరెస్టు చేశారు. సిరిసిల్లా సభకు వెళ్లకుండా పోలీసులు కాంగ్రెస్ నాయకులను ఉదయం ఆరు గంటలకు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తరలించారు. అరెస్టు చేసిన వారిలో మాజీ మున్సిపల్ చైర్మన్‌లు కంచెట్టి గంగాధర్, త్రివేణి గంగాదర్; పీసీ భోజన్న, ఇట్టెం జీవన్ , వేణుగోపాల్‌ను అరెస్టు చేశారు.

నంది పేట: మండల కేంద్రంలో సోమవారం తెల్లవారు జామున కాంగ్రెస్ పార్టీ నాయకులను పోలీసులు అరెస్ట్ చేశారు. చలో సిరిసిల్ల మహసభకు వెళ్లకుండా కాంగ్రెస్ నాయకుల ఇంటికి వెళ్లి అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. దీంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలీస్ స్టేషన్ ఎదుట నినాదాలు చేశారు. ప్రభుత్వ తీరును తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బంగి నర్సాగౌడ్, ఆర్మూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెంట ఇంద్రుడు, జిల్లా నాయకులు బట్టు సంజీవ్‌యియ రాజ్, యూత్ కాంగ్రెస్ నాయకులు చిన్నదొడ్ల కిషోర్, మంద మహిపాల్, బద్దం సాయరెడ్డి, మచ్చర్ల వినయ్, బ్యాగరి సంజీవ్, మంద నడ్పి సాయన్న, తుక్కన్న, దేవేంధర్, నర్సయ్య ఎన్ఎస్‌యూఐ నాయకులు ప్రశాంత్, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.



నందిపేట పోలీస్ స్టేషన్ ఎదుట నినాదాలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడిగా భూమేశ్వర్

ఆర్మూర్ అర్బన్: డాక్టర్ అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షుడిగా పింజ భూమేశ్వర్ ఎన్నికయ్యారు. ఈ మేరకు సోమవారం జిల్లా అధ్యక్షుడు జె. నారాయణ నియమక పత్రాన్ని అందజేశారు. నా నియమానికి కృషి చేసిన జిల్లా అధ్యక్షుడు నారాయణ, ఉపాధ్యక్షుడు ఆవుల అశోక్, పీసీ భోజన్నకు కృతజ్ఞతలు తెలిపారు. దళితులపై దాడులు, బహిష్కరణకు జరుగకుండా తన వంతు కృషి చేస్తానన్నారు.

‘ఉద్యోగులకు చేసిన సేవలే సంతృప్తినిస్తాయి’

ఆర్మూర్ రూరల్: ఉద్యోగులు తమ విధి నిర్వహణలో అందించిన సేవలు ఎంతో సంతృప్తినిస్తాయని ఎంపీపీ పోతు నర్సయ్య అన్నారు. ఆర్మూర్ మండల పరిషత్ కార్యాలంలో సోమవారం నాలుగో తరగతి ఉద్యోగులు సత్యనారాయణ, అబ్దుల్ ఘనీ పదవీ విరమణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంకిత భావంతో నిర్వహించిన ఉద్యోగులకు ఎళ్లవేళలా గౌరవం లభిస్తుందన్నారు. జడ్పీటీసీ సభ్యుడు సాందన్న మాట్లాడుతూ ఉద్యోగులు ఏ స్థాయిలో పని చేసినా ప్రజలకు నిస్వార్థ సేవలందించినప్పుడే గుర్తింపు పొందుతారన్నారు. ఈ సందర్భంగా పదవీ విరమణ చేస్తున్న సత్సనారాయణ అబ్దుల్ ఘనీలను ఎంపీపీ, జడ్పీటీసీతో పాటు వివిధ శాఖల ఉద్యోగులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఇట్టెడి భాజన్న, ఎంపీడీవో లింగయ్య, ఈవోపీఆర్‌డీ దామోదర్,సూపరిండెంట్ సునంద, సీనియర్ అసిస్టెంట్ సునీత, సురిత్‌రెడ్డి, సర్పంచ్ గణేష్, వెంకట్‌రాజ్, ఎంపీటీసీలు సాయన్న, సోదర్‌రెడ్డి,మోహన్‌రెడ్డి, పంచాయితీ కార్యదర్శిలు పాల్గొన్నారు.

‘మహిళల భద్రతకే షీటీం బృందాలు..’

ఆర్మూర్ అర్బన్ : మహిళల భద్రత, రక్షణ కోసమే షీటీం బృందాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని ఎస్‌హెచ్‌వో సీతారాం అన్నారు. ఆర్మూర్‌లోని విజయ్ జూనియర్ కళాశాలలో షీటీం బృందం పై సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్‌హెచ్‌వో మాట్లాడుతూ షీటీం బృందాల ఏర్పాటు వలన మహిళలపై జరుగుతున్న ఆకృత్యాలు తగుతాయన్నారు. ఎస్సై సంతోష్ కుమార్ మాట్లాడుతూ ఎవరైనా ఇవ్‌టీజింగ్‌కు పాల్పడితే 100 నెంబర్‌కు డయల్ చేయాలని వాట్సప్ ద్వారా 9490618029 నెంబర్‌కు ఫిర్యాదు చేయవచ్చాన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కవితా, డైరెక్టర్ వంశీ, ఎఎస్ఐ నరేంద్ర, పోలీస్ సిబ్బంది అధ్యాపకులు , విద్యార్థులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రదేశంలో మద్యం తాగిన వారి అరెస్టు

ఆర్మూర్ రూరల్ : ఆర్మూర్ పట్టణ శివారుతో పాటు మామిడిపల్లి పెర్కిట్ గ్రామ శివారులో ఆదివారం రాత్రి బహిరంగ ప్రదేశంలో మద్యం సేవిస్తున్న 24 మందిని అరెస్టు చేశామని ఎస్‌హెచ్‌వో సీతారాం తెలిపారు. వీరిపై కేసు నమోదు చేసి అనంతరం వ్యక్తిగత పూచికత్తుపై విడుదల చేశామన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి న్యూసెన్స్ చేస్తే సహించబోమని కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్‌హెచ్‌వో సీతారాం హెచ్చరించారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం

నంది పేట: మండలంలోని నందికేశ్వర కల్యాణం మండపంలో సోమవారం లయన్స్ క్లబ్ ఆఫ్ నందిపేట ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. లయన్స్ డాక్టర్ జి బాపురావు జన్మదినం సందర్భంగా సుమారు 200 మంది పేదలకు అన్నదానం చేశారు. పేదలకు సహయం చేయడమే లయన్స్ క్లబ్ లక్ష్యమని వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ నందిపేట అధ్యక్షుడు పిస్క గంగాధర్, కార్యదర్శి చేపూర్ నారాయణ, సభ్యులు జగన్‌గౌడ్, గంగుల చిన్నయ్య, మారంపల్లి గంగాగౌడ్, వృద్ధులు, మహిళలు ఉన్నారు.

ఎస్సారెస్పీ ఎస్ఈకి సన్మానం

మెండోరా: పోచంపాడ్ గ్రామంలోని అతిథి భవనంలో సోమవారం పదవీ విరమణ పొందిన ఎస్సారెస్పీ ఎస్ఈ సత్యనారాయణను ఆయన సతీమణి పద్మను ఇంజనీర్లు, ఉద్యోగ సంఘాల నాయకులు, ఉద్యోగులు ఘనంగా సన్మాంచారు. సత్యనారాయణ గత రెండు సంవత్సరాలుగా ఎస్సారెస్పీ ఎస్ఈగా పదవీబాధ్యతలు నిర్వహించారని, ఉద్యోగ సమస్యలపై త్వరగా స్పందించి సమస్యలను పరిష్కరించేవారని ఉద్యోగులు అన్నారు. ఈ సందర్భంగా పదవీ విరమణ పొందిన సత్యనారాయణను, నూతనంగా బాధ్యతలు చేపట్టనున్న శ్రీనివాస్‌రెడ్డిని ఉద్యోగులు శాలువాలతో, పూల మాలలతో సన్మానించారు. మండలంలోని శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నీటి పారుదల శాఖ కార్యాలయ జీవీసీ-1 ఎస్ఈగా హైదరాబాద్ నుంచి వచ్చిన శ్రీనివాస్‌రెడ్డి పదవీ బాధ్యతలు చేపట్టనున్నట్లు ఈఈ రామారావ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎస్ఈ సుదర్శన్, ఏఈలు షఫీ, గణేష్, వీరన్న, భోజదాసు, సతీష్, అన్వేష్, టీఎన్జీవోస్ అధ్యక్షుడు జాన్ సుధాకర్, సూపరింటెండెంట్లు మహ మూద్, విజయ్, ప్రవీన్‌రాజ్, అశోక్ తదితరులు ఉన్నారు.

నిధుల కేటాయింపులో వివక్షపై హైకోర్టులో రిట్ పిటిషన్

ఆర్మూర్ అర్బన్: ఆర్మూర్ మున్సిపాలిటీలో వార్డులకు నిధుల కేటాయింపుపై విపక్ష కౌన్సిలర్లు హైకోర్టులో రిట్‌పిటిషన్ వేశారు. పట్టణాభివృద్ధి కోసం ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి రూ.ఆరుకోట్లు మంజూరు చేశారు.వీటిని మున్సిపల్ పాలకవర్గ సభ్యులు ఇష్టానుసారంగా కేటాయించారు. విపక్ష కౌన్సిలర్లు ప్రాతినిధ్యం వహిస్తున్న వార్డులపై వివక్ష చూపడంతో హైకోర్టును ఆశ్రయిం చారు. తేదేపా, కాంగ్రెస్, బీజేపీ కౌన్సిలర్లు జీవీ నరసింహారెడ్డి, మహామూద్‌అలీ, ఎబి శ్రీదేవి, కంచట్టె లక్ష్మీ,నర్మె రజిత, ద్యాగ ఉద య్ రిట్ ఫిటిషన్ వేశారు. వివరాలను రెండు వారాల్లో అందజేయాలని హైకోర్టు ము న్సిపల్ స్టాటింగ్ కౌన్సిల్‌ను ఆదేశించింది.

టెండర్ ప్రక్రియ ఆపాలి..

ఆరుకోట్ల పనులకు సంబంధించి కోర్టులో ఉన్నందున టెండర్ ప్రక్రియ ఆపాలని విపక్ష కౌనిలర్లు సోమవారం కమిషనర్‌కు వినతి పత్రం సమర్పించారు.

మద్యం తాగి వాహనాలు నడిపిన వారిపై కేసు నమోదు

ఆర్మూర్ రూరల్ : ఆర్మూర్ మండలం మామిడిపల్లి చౌరస్తావద్ద ఆదివారం రాత్రి పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహించినట్టు ఎస్‌హెచ్‌వో సీతారాం తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడుపుతున్న ఐదుగురు వ్యక్తులను అరెస్టు చేసి కేసు నమోదు చేశామని వీరిని కోర్టులో హాజరుపరస్తామన్నారు.



బ్రీత్ ఎనలైజర్‌తో పరీక్షిస్తున్న ఎస్సై సంతోష్ కుమార్

‘చిన్నయానంను గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలి’



చిన్నయానంను జీపీగా ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్థులు

నంది పేట: మండలంలోని గాదేపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న చిన్నయానంకు గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని గ్రామస్థులు సోమవారం ఆర్మూర్ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నక్కల భూమేష్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో ఎమ్మెల్యే జీవన్‌రెడ్డిని కలిశారు. గ్రామంలో సరిపడా జనాభా, ఓటర్లు ఉన్నారని, పంచాయతీ లేకపోవడంతో తీవ్రంగా నష్టపోతున్నట్లు ఎమ్మెల్యే జీవన్‌రెడ్డికి వివరించారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే చిన్నయానంను త్వరలోనే గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినట్లు గ్రామస్థులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

లిఫ్టుల మరమ్మతుకు నిధుల కోసం మంత్రికి వినతి

నంది పేట: మండలంలోని బాద్గుణ, డొంకేశ్వర్ ఎత్తిపోతల పథకాల మరమ్మతులకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ సోమవారం ఆర్మూర్ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావుకు వినతి పత్రం సమర్పించారు. బాద్గుణ లిఫ్టుకు అసంపూర్తిగా ఉన్న 120 మీటర్ల ఇన్‌టేక్ పైపులైన్ నిర్మాణం కోసం రూ.కోటి 57లక్షలు, డొంకేశ్వర్‌లో నూతన మోటార్ల బిగింపు తదితర వాటికి రూ.2.45కోట్లు మంజూరు చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. మరమ్మతులు లేకపోవడంతో నీరు రాక వ్యవసాయ దారులు నష్టాలు చవిచూడాల్సి వస్తుందని ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి మంత్రి హరీష్ రావు దృష్టికి తీసుకువెళ్లారు. దీనికి స్పందించిన మంత్రి త్వరలోనే నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి తెలిపారు.



మంత్రికి వినతి పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి

ఎస్సీ రుణ దరఖాస్తుల తేదీ పొడిగించాలని ఎంపీడీవోకు వినతి

కమ్మర్‌పల్లి: రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ అభ్యర్థులకు ఉపాధి కల్పన నిమిత్తం అందజేయనున్న రుణాల దరకాస్తుల గడువును పెంచాలని కమ్మర్‌పల్లి మండల అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఎంపీడీవో రాజేశ్వర్ కు వినతిపత్రం అందజేశారు. లబ్ధిదారుల కుల, ఆదాయ తదితర ధ్రువీకరణ పత్రాల జారీకి కొంత సమయం పడుతున్నందున, పండగల కారణంగా కార్పొరేషన్ రుణా దరఖాస్తుల గడువును పెంచాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అంబేద్కర్ యువజన సంఘ అధ్యక్షుడు సుకరి విజయ్ కుమార్‌ఏవైఎస్ మండల కార్యవర్గ సభ్యులు చిట్యాల రజనీకాంత్, శశిధర్, అనిల్ కుమార్, గణేష్, తిరుమలేష్, ఉమేష్, మనోహర్ తధితరులు ఉన్నారు.



ఎంపీడీవోకు వినతిపత్రం అందజేస్తున్న ఏవైఎస్ సభ్యులు

నవ్వుల్ నవ్వుల్

మిస్టర్ మేధావి : అరేయ్! ఈ రోజు టీవీలో 30 అడుగుల పామును చూపిస్తారట! కానీ ఏం లాభం నేను మాత్రం కేవలం తోకనే చూడగలను.



నిరంజన్ : అలా ఎందుకు రా?

మిస్టర్ మేధావి : మా టీవీ 24 అంగుళాలదే రా!

నిరంజన్ : !!!!!!!!!!!!!

ఔనా !

ఉత్తరంపై అడ్రస్ రాస్తేనే.. గమ్యస్థానానికి చేరవేస్తారనేది అందరికీ తెలిసిన విషయం. కానీ ఐస్‌లాండ్‌లో అడ్రస్ రాయకపోయినా.. గమ్యం తాలూకు మ్యాప్ గీస్తే సరిపోతుంది.



మీకు తెలుసా?



మనిషి మెదడు పెరుగుదల... 18 ఏళ్లకు ఆగిపోతుంది.


చెప్పగలరా?

సరుకులో ఉన్నా గానీ ఉరుకులో లేను

మెరుపులో ఉన్నా గానీ మెరుపులో లేను

గాయంలో ఉన్నా గానీ గానంలో లేను

అయితే ఇంతకీ నేనెవరో చెప్పగలరా?



చిట్టి హృదయాలు

పదకొండు ఫేస్‌బుక్ పోస్టులు.. యాభై ఏడు ఈ-మెయిల్స్.. వంద ఫోన్ కాల్స్.. రెండొందల వాట్సాప్ మెసేజ్‌లు.. మూడొందల ఎస్ఎమ్ఎస్‌లు... ఐదుగురికి ప్రాణం పోశాయి. ఎలా?

* * *

అందరూ స్కూలు విద్యార్థులే. కానీ అందరిలోనూ ఏదో చేయాలనే ఆరాటమే. వాళ్ల ముందున్నది.. కొండంత లక్ష్యం అయినా అధైర్యపడకుండా అడుగు ముందుకు వేశారు. హృదయ సంబంధ లోపంతో బాధపడుతున్న 41 మంది చిన్నారుల బతుకుల్లో నవ్వుల వెలుగులు పూయించారు.

అద్భుతం చేశాయ్!

కాంజెన్షియన్ హార్ట్ డిసీజ్(సీహెచ్‌డీ).. అంటే హృదయాకార లోపంతో పుట్టడం. ప్రపంచవ్యాప్తంగా ఎంతో మంది చిన్నారులు ఈ వ్యాధితో బాధపడుతున్నారు. మన దేశంలో ఏటా 1.6 లక్షల పిల్లలు.. హృదయ సంబంధ లోపాలతో పుడుతున్నారు. వారిలో దాదాపు 78 వేల మంది చనిపోతున్నారు. 33 శాతం మంది మాత్రమే ఈ వ్యాధికి చికిత్స చేయిస్తున్నారు. పేదలు, దిగువ మధ్యతరగతి కుటుంబాలు మాత్రం తమ పిల్లలకు ప్రాణాంతక వ్యాధి ఉందని తెలిసినా.. నయం చేయించడానికి తగినంత డబ్బులు లేక వారిని కోల్పోతున్నారు. ఎంతో తీవ్ర సమస్యగా పరిణమిస్తున్న దీని గురించి తెలుసుకున్న 'ఢిల్లీ పబ్లిక్ స్కూల్ బెంగళూరు నార్త్' (డీపీఎస్‌బీఎన్) విద్యార్థులు తమ వంతుగా ఏమైనా చేయాలని భావించారు. అందుకోసం 60 రోజుల్లో 20 లక్షల రూపాయల విరాళాలు సేకరించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. సీహెచ్‌డీతో బాధపడే పేద చిన్నారులకు గుండె ఆపరేషన్ చేయించే ఉద్దేశంతో 'డీపీఎస్ బిగ్ హార్ట్స్' పేరుతో ఆన్‌లైన్ క్యాంపెయిన్‌కు శ్రీకారం చుట్టారు. 'ఫ్యుయల్ ఏ డ్రీమ్' ఆన్‌లైన్ క్రౌడ్ ఫండింగ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో క్యాంపెయిన్‌ను ముందుకు నడిపించారు.

ఇంటింటికీ వెళ్లి విరాళాలు సేకరించాలంటే.. ఎంతో సమయం వృథా అవుతుంది. అందుకే విద్యార్థులంతా ఆన్‌లైన్ మార్గాన్ని ఎంచుకున్నారు. విద్యార్థులు తమ కాంటాక్ట్ లిస్ట్‌లో ఉన్న వాళ్ల అందరికీ మెసేజ్‌ల రూపంలో తమ సందేశాన్ని పంపించారు. ఫేస్‌బుక్, యూట్యూబ్, వాట్సాప్, ఈ-మెయిల్.. ఇలా ప్రతి మాధ్యమాన్నీ వాడుకున్నారు.

- ఒక పిల్లోడికి 'గుండె ఆపరేషన్' చేయించాలంటే.. కనిష్ఠంగా 40 వేల రూపాయలు ఖర్చవుతుంది.
- 'డీపీఎస్‌బీఎన్'లో చదువుతున్న యాభై మంది విద్యార్థులు స్వచ్ఛందంగా ఈ క్యాంపెయిన్‌లో పాల్గొన్నారు.
- ఒక్కో విద్యార్థి విరాళాల ద్వారా మినిమమ్ 40 వేల రూపాయల సేకరించాలి.
- ఈ క్యాంపెయిన్ ద్వారా విద్యార్థులు 17 లక్షల రూపాయలను సేకరించారు. దాదాపు 41 మంది పేద చిన్నారులకు ఆయువు పోశారు.

'రెండు నెలల్లోనే.. మా విద్యార్థులు 41మంది చిన్నారుల జీవితాలను కాపాడారంటే. ఒక్కసారి ఊహించండి.. మనం తలుచుకుంటే ఎంతోమందికి జీవితాన్నివ్వగలం. సంతోషాలను పంచగలం. మంచి కోసం సమయాన్ని కేటాయించండి. వీలైనంత సాయం చేయండి. అందుకోసం టెక్నాలజీని వాడుకోండి'

- డీపీఎస్‌బీఎన్ ప్రిన్సిపాల్



'24 గంటల్లోనే నేను అనుకున్న లక్ష్యాన్ని చేరుకున్నాను. 40 వేలు పోగయ్యాయి. నాకు డబ్బులు ఇచ్చిన వాళ్లంతా సాయం చేయలేదు. ఓ ప్రాణాన్ని కాపాడారు. కేవలం ఒకే ఒక్క రోజులో.. ఓ ప్రాణం నిలబడింది. అప్పుడే నాకో ఆలోచన మొదలైంది. ఎంతోమంది మనసున్నవారున్నారు. సాయం చేయడానికి ముందుకు వస్తున్నారు. ఇక్కడితో ఆగిపోకూడదని అనుకున్నాను. ఐదు వారాలు నిరంతరాయంగా ఫోన్‌కాల్స్, మెసేజెస్, ఈమెయిల్స్ చేస్తూనే ఉన్నాను. నా ప్రయత్నం ఫలించింది. మొత్తంగా 2 లక్షల ఐదు వందల రూపాయల విరాళాలు సేకరించాను. ఐదుగురు చిన్నారుల ప్రాణం కాపాడాను. ఈ ఆనందాన్ని మాటల్లో చెప్పలేక పోతున్నాను'


- క్రిష్ చెంగప్ప.

పదవినోదం

ఆధారాలకు సరైన ఆంగ్లపదాలను గడుల్లో రాయండి

1. మంచు			w
2. తక్కువ			w
3. విల్లు			w
4. ఆవు			w
5. వరుస			w

బొమ్మ గీయండి



జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. సపంమీ ▸ ....
2. జబులు ▸ ....
3. వుకొలు ▸ ....

జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. CWRO ▸ ....
2. CERA ▸ ....
3. DWIN ▸ ....

- పత్తిపాక అంకిత, హైదరాబాద్

చుక్కలు కలపండి



దారి కనుక్కోండి



జవాబులు

చెప్పగలరా? : సమయం జంబ్లింగ్ వర్డ్స్ : 1.CROW 2.RACE 3.WIND
జంతర్‌మంతర్ : 1. సమీపం 2. జలుబు 3. కొలువు పదవినోదం : 1.dew 2.low 3.bow 4.cow 5.row 6.new

ఎట్టకేలకు చెరకు రైతుల రవాణా చార్జీలు

• 200మంది రైతులకు 40లక్షల రూపాయలు విడుదల

బోధన్: నిజాంషుగర్స్ కర్మాగారం రెండేళ్ల క్రితం మూతపడటంతో అప్పుడు కర్మాగారం పరిధిలోని చెరకును ఇతర కర్మాగారాలకు తరలించాలని రవాణా చార్జీలను ప్రభుత్వమే భరిస్తుందని టీఆర్ఎస్ ప్రభుత్వం హామీ ఇవ్వడంతో రైతులు చెరకును ఇతర కర్మాగారాలకు తరలించారు. కామారెడ్డి, మాగీ చక్కెర కర్మాగారాలకు రైతులు బోధన్ ప్రాంతం నుంచి చెరకు తరలించారు. 2015-16క్రషింగ్ సీజన్‌లో ఈ చెరకును రైతులు తరలించారు. రవాణా చార్జీలు రెండేళ్ల కాలంగా లేకపోవడంతో రైతులు ఆందోళన చెందుతూ వచ్చారు. ఎట్టకేలకు రాష్ట్ర ప్రభుత్వం రవాణా చార్జీలను చెల్లిస్తూ నిధులను మంజూరు చేసింది. కామారెడ్డి కర్మాగారానికి చెరకును తరలించిన 51మంది రైతులకు 14.83లక్షల రూపాయలు, మాగీ చక్కెర కర్మాగారానికి చెరకును తరలించిన 131 మంది రైతులకు 24.84లక్షల రూపాయలు విడుదల చేసింది. ప్రభుత్వం మంజూరు చేసిన రవాణా చార్జీలతో 200 మంది చెరకు రైతులకు మేలు జరిగింది. 40లక్షల రూపాయల వరకు రవాణా చార్జీలు విడుదలయ్యాయి.

ఐసీడీఎస్ అధికారులకు శిశువు అప్పగింత

ఇందూరు: నగరంలోని బస్టాండ్ ప్రాంతంలో వదిలి వెళ్లిన శిశువును 1వ టౌన్ పోలీసులు ఐసీడీఎస్ అధికారులకు అప్పగించారు. సోమవారం బస్టాండ్ ప్రాంతంలోని మనోరమ ఆస్పత్రి ఎదురుగా ఆటోలో గుర్తు తెలియని వ్యక్తులు 3 నెలల శిశువును వదిలి వెళ్లారని డీసీపీవో చైతన్య కులకర్ణి తెలిపారు. స్థానికుల సమాచారంతో 1వ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని శిశువును శిశుగృహకు సంరక్షణ నిమిత్తం అప్పగించారన్నారు. శిశువు సంబంధికులు జిల్లా సంక్షేమాధికారిని సంప్రదించాలని కోరారు. బాలిక ఆరోగ్యవంతంగా ఉందని తెలిపారు.



శిశువును ఐసీడీఎస్ అధికారికి అప్పగిస్తున్న దృశ్యం

లెదర్ పార్క్‌కు మహర్దశ!

• త్వరలో ఆర్మూర్‌లో ఐఐడీ సెంటర్ ఏర్పాటు • ఎస్సీ యువతకు ఉపాధి అవకాశాలు

ఆర్మూర్ : నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌లోని లెదర్ పార్క్‌కు మహర్దశ వచ్చింది. 15 ఏళ్లుగా వృథాగా ఉన్న పార్క్ ఎట్టకేలకు వినియోగంలోకి రానుంది. ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి కృషి మేరకు ఇండస్ట్రీయల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ సెంటర్ ఏర్పాటు కాబోతోంది. దీనివల్ల ఎస్సీ యువతకు ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. దీనికి కేంద్ర ప్రభుత్వం రూ. 740.07 లక్షల గ్రాంటు అందజేస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం రూ. 260.80 లక్షలు కంట్రిబ్యూషన్ ఇస్తుంది. దీనికి సంబంధించిన జీవో 44 సోమవారం రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసింది.

రాష్ట్రంలోనే మొదటి సెంటర్..

రాష్ట్రంలో మొదటి ఐఐడీ సెంటర్ ఏర్పాటు కాబోతుంది. గతంలో 9 లెదర్‌పార్క్‌లు మంజూరైనా వృథాగా ఉన్నాయి. అందులో ఆర్మూర్‌కే మొదటి మోక్షం లభించింది. టీడీపీ ప్రభుత్వ హయంలో 2003లో ఉమ్మడి రాష్ట్రంలో ఎస్సీ యువతకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో 18 లెదర్ పార్క్‌లు ఉమ్మడి రాష్ట్రానికి మంజూరయ్యాయి. రాష్ట్రంలోని ఆర్మూర్, హైదరాబాద్, వరంగల్, మల్లెమడుగు, (ఖమ్మం) దండెపల్లి (నల్గొండ), దుద్దెడ (మెదక్) ఆదిలాబాద్, రుక్మాపూర్ (కరీంనగర్), ఇసుకుంట (మహబూబ్‌నగర్)లలో లెదర్‌పార్క్‌లు ఏర్పాటు చేశారు. ఆర్మూర్‌లో ఆగస్టు 20న శంకుస్థాపన చేశారు. వీటిని ఎలా ప్రారంభించారో అలాగే వదిలేశారు. ఎస్సీ యువతకు ఉపాధి కల్పించకపోయారు. మంజూరైనా పార్కులన్నీ నిరుపయోగంగా మారాయి. ఇందులో మొదటిగా ఆర్మూర్ లోనే ఐఐడీ సెంటర్ ఏర్పాటు చేయడం గమనార్హం. ఆర్మూర్‌లో లెదర్ పార్క్‌ను జిరాయత్ నగర్‌లోని యానం గుట్టవద్ద ఏర్పాటు చేశారు. దీనికి 28 ఎకరాల భూమిని కేటాయించారు.



GOVERNMENT OF TELANGANA
ABSTRACT

SC Dev. Dept – Administrative sanction for setting up of Industrial Infrastructural Development Center at Armoor, Nizamabad District under Micro and Small Enterprises – release of an amount of Rs.2.61 crores by way of re-appropriation from the savings of SC Finance Corporation Limited to avail the GOI grant of Rs.7.40 crores – Accorded – Orders – Issued.

SCHEDULED CASTES DEVELOPMENT (SCP) DEPARTMENT

G.O.Ms.No:44 — Dated:31.07.2017.
Read:-

The VC & MD, Telangana State Leather Industries Promotion Corpn. Ltd, Hyderabad. Lr. No. LIDCAP /Pro/MSE–CDP/IIDSC–Armoor/2011-12/Vol-III, dt.28.03.2016 & 03.08.2016.

<<>>

ORDER:

In the reference read above, the VC & MD, Telangana State Leather Industries Promotion Corpn. Ltd, Hyderabad has stated that the Development Commissioner (DC), Micro Small Medium Enterprises Department (MSME), New Delhi in its 35th Steering Committee Meeting held on 15.01.2014 has accorded final of the project for setting up of Industrial Infrastructure Development Center (IIDC) at Armoor (V), Nizamabad District under Micro & Small Enterprises–Cluster Development Programme (MSE- CDP) of Government of India. He has also stated that the Development Commissioner (DC), Micro Small Medium Enterprises Department (MSME), GOI has issued the sanctioned letter approving the project and the Project Cost of the IID Center at Armoor is Rs.1000.87 Lakhs. Government of India grant is Rs.740.07 Lakhs and State Government contribution is of Rs.260.80 lakhs. (or say Rs.261 lakhs).

2. The VC & MD, Telangana State Leather Industries Promotion Corpn. Ltd, Hyderabad has further stated that the Development Commissioner, MSME Department has stated that, funds will be released on reimbursement or matching share basis. 1st instalment of GOI Grant will be released after the proportionate State [illegible]

ప్రభుత్వం జారీ చేసిన జీవో

యువతకు ఉపాధి..

ఇండస్ట్రీయల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వల్ల ఎస్సీ యువకు అవకాశం ఉపాధి అవకాశం లభించనుంది. ఇక్కడ చర్మ ఉత్పత్తులైన చెప్పులు, బ్యాగుల తయారీలో శిక్షణ ఇస్తారు. అంతేగాక అవి తయారు చేయడానికి సౌకర్యం కల్పిస్తారు. ఔత్సాహికులు అదే ప్రాంగణంలో తయారు సంస్థను ఏర్పాటు చేసుకోవచ్చు. ఇక్కడే ప్రత్యాక్షంగా , పరోక్షంగా ఉపాధి లభిస్తుండడంతో రాష్ట్రం నుంచి విదేశాలకు, ఇతర ప్రాంతాలకు వలసలు తగ్గే అవకాశం ఉంటుంది.

ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి కృషి..

మహాలక్ష్మి - స్టేషన్‌ఘన్‌పూర్
వెంకటేశ్వర - ఏటూరునాగారం

ఖమ్మం
వినోద ఎ/సి - ఖమ్మం
దుర్గా ఎ/సి - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
బాలాజీ ఎ/సి - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామా - మణుగూరు
కళాంజలి ఎ/సి- ఇల్లందు
శాంతి ఎ/సి - మధిర
వెంకటదుర్గా - అశ్వారావుపేట
రఘు పిక్చర్‌ప్యాలేస్ - చర్ల

కరీంనగర్
తిరందాజ్ - కరీంనగర్
న్యూఅశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ ఎ/సి - సిరిసిల్లా
సంగీత ఎ/సి - పెద్దపల్లి
లక్ష్మి ఎ/సి - మెట్‌పల్లి
లక్ష్మి ఎ/సి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్ - జమ్మికుంట
శ్రీరాజ రాజేశ్వర - వేములవాడ
రాజశ్రీ ఎ/సి - రాయకల్

నిజామాబాద్
విజయ - నిజామాబాద్
ప్రియా ఎ/సి - కామారెడ్డి
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
పరమేశ్వర - బిచ్చుకుంద
సుదర్శన్ ఎ/సి - భీంగల్
కృష్ణ ఎ/సి - నందిపేట్
వెంకటేశ్వర - బోధన్

మహబూబ్‌నగర్
తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్
శ్రీనివాస ఎ/సి - వనపర్తి
వెంకటేశ్వర ఎ/సి - గద్వాల్
బాబా - నారాయణ్‌పేట్
శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల
సత్యలక్ష్మి - అచ్చంపేట్
రవి ఎ/సి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
అశోక ఎ/సి - కల్వకుర్తి
శివసాయి ఎ/సి - ఐజా
వెంకటరమణ - మక్తాల్
హైటెక్ ఎ/సి - ఆత్మకూర్

నల్గొండ
తిరుమల ఎ/సి- నల్గొండ
శ్రీనివాస - మిర్యాలగూడ
తిరుమల - సూర్యాపేట్
వసుంధర - భువనగిరి
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
శ్రీనివాస - చౌటుప్పల్
సుజనా ఎ/సి - చిట్యాల
రంగ ఎ/సి - కోదాడ

ఆదిలాబాద్
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ ఎ/సి - నిర్మల్
బాలాజీ ఎ/సి - బెల్లంపల్లి
వెంకటరమణ - కాగజ్‌నగర్
తిరుమల కాంప్లెక్స్ - సిసి రాంనగర్
శ్రీనివాస ఎ/సి - చెన్నూరు

మెదక్
సినీమ్యాక్స్ ఎ/సి - మెదక్
సీతారామా ఎ/సి- సిద్దిపేట
రుక్మిణి ఎ/సి - సంగారెడ్డి
జ్యోతి - సదాశివపేట్
మోహన్ -జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
వెంకటేశ్వర - జోగిపేట
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామయంపేట్
సువర్ణ - నారాయణ్‌ఖేడ్
శ్రీనివాస ఎ/సి - దుబ్బాక

రంగారెడ్డి
సినీమ్యాక్స్ - వికారాబాద్
లక్ష్మి ఎ/సి - తాండూర్
భవాని ఎ/సి - పరిగి
లక్ష్మి ఎ/సి - శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూర్
పద్మనాభ - రాయచూర్
సందీప్ ఎ/సి - గంగావతి
శరణుభసవేశ్వర - సింధనూర్

హలో..హలో..

కమ్మర్‌పల్లి మండల అధికారుల ఫోన్ నెంబర్లు

ఎంపీడీవో	9989050835	ఏపీఎం	8790990172	ఏఈ ట్రాన్స్‌కో	9440811640
తహసీల్దార్	9491036906	ఏపీవో	7095510115	ఏవో	7288894583
ఈవోపీఆర్డీ	8333852397	ఎంఈవో	7396245978	ఉ.తహసీల్దార్	9721824174
ఎస్సై	9440795458	ఏఈపీఆర్	9848423005	కస్తూర్బా స్కూల్ ప్రత్యేకాధికారి	9493548697
ఎఫ్ఆర్‌వో	7382633362	ఏఈ ఇరిగేషన్	9704917669		

ఇంటర్వ్యూ

14వ ఆర్థిక సంఘ నిధులతో పక్కా ప్రణాళిక..



ఎం.కృష్ణ, కార్యదర్శి, బషీరాబాద్

ఆంధ్రజ్యోతి: బషీరాబాద్ గ్రామపంచాయితి వార్షిక అదాయం ఎంత?

కార్యదర్శి: గ్రామ పంచాయితీ వార్షిక ఆదాయము సుమారు 18 లక్షల 18 వేల 980 రూపాయలు ఉంటుంది.

ఆంధ్రజ్యోతి: గ్రామంలో ఇంటిపన్నుల వసూళ్లు ఎలా ఉన్నాయి?

కార్యదర్శి: పాత బకాయిలు కలుపూకొని 12 లక్షల 18 వేల 390 రూపాయలుఇంటిపన్నులు వసూలు అయ్యాయి.

ఆంధ్రజ్యోతి: 14వ ఆర్థిక సంఘం నిధులు ఎన్నివచ్చాయి? ఏఏ పనులు చేపడుతున్నారు.

కార్యదర్శి: మొత్తంకలిపి 7లక్షల 39 వేల రూపాయలు వచ్చాయి. గ్రామంలో పైప్‌లైన్, మురుగునీటి కాలవల నిర్మాణం, విద్యుత్ మోటారు కొనుగోలు, మినీవాటర్ ట్యాంక్‌ల నిర్మాణం, నీటికొరత ఉన్న బోర్లను లోతుచేయడంలాంట పనుల చేపడుతున్నాం పారిశుధ్యం పనులకు వినియోగిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: పాత డ్రైనేజీ స్థానంలో కొత్తవి నిర్మిస్తున్నారా?

కార్యదర్శి: గ్రామంలో అవసరమున్న చోట సీసీడ్రేన్ నిర్మాణలపనులు చేపట్టాం.

ఆంధ్రజ్యోతి: పారిశుధ్య సిబ్బంది కొరత ఉందా?

కార్యదర్శి: గ్రామంలో పారిశుధ్య సిబ్బంది కొరత ఉన్న జీతాల లేమితో ఇబ్బందిగా ఉంది.సాధ్యమైనంత తొందరలో ఈ సమస్యను పరిష్కరిస్తాం.

- కమ్మర్‌పల్లి

లెన్స్ స్టోరీ

ఇసుక మేటలు తొలగించాలి..



కమ్మర్‌పల్లి బంక్‌వద్ద జాతీయరహదారిపై ఇసుకమేటలు ప్రమాద భరితంగా మారాయి. వాహనాల రాకపోకలకు దుమ్ముదూలి ఎగిసిపడి ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ప్రమాదాలు జరుగుతున్నా జాతీయ రహదారి అధికారులు స్పందించి రోడ్డుపై పేరుకుపోయిన ఇసుక మేటల్ని తొలగించాల్సిన అవసరం ఉంది.

- కమ్మర్‌పల్లి

నత్తనడకన అదనపు గదుల నిర్మాణ పనులు

● అసంపూర్తిగా నిలిచిపోయిన పనులు ● నీటి తేమతో ప్రమాదకరంగా మారిన ప్రస్తుత తరగతి గదులు ● పట్టించుకోని అధికారులు

జర దేఖో!!



అసంపూర్తిగా నిలిచిపోయిన పాఠశాల అదనపు గదులు



శిథిల భవనంలో కొనసాగుతున్న తరగతులు

కమ్మర్‌పల్లి:ప్రభుత్వం విద్యార్థుల సౌకర్యార్థం భారీగా నిధులు మంజూరు చేయించి అదనపు గదుల నిర్మాణపనులు చేపట్టిన అవి కాంట్రాక్టర్‌ల నిర్లక్ష్యంతో నత్తతో పోటీ పడుతున్నాయి. శిథిలావస్థలో ఉన్న గదుల స్థానే కొత్తగదులు నిర్మాణమై అందలో విద్యాభోదన సాగుతుందని ఎదురు చూస్తున్న చౌట్‌పల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులకు ప్రతినిధిగా నిరాశే ఎదురువుతన్నది మండలంలోని చౌట్‌పల్లి ఉన్నత పాఠశాలలో అదనపుగదుల నిర్మాణ నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం మిషన్‌భగీరథ వైస్ చైర్మన్,బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో ఆర్ఎంఎస్ఏ ఫేస్‌త్రీ పథకంలో 29.61 లక్షల రూపాయలు మంజూరు ఇచ్చింది. 2015 జూన్ 10న ఎంపీ కవిత, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి అదనపుగదలు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. రెండేళ్లుగా నిర్మాణ పనులు నత్తనడకన సాగి రెండవ అంతస్తు పిల్లర్ల వరకు చేరింది. రెండో దఫా ప్రారంభమైన పనులు నిచిపోయి ఏడాది గడుస్తున్న ప్రారంభానికి నోచుకోవడంలేదు. అదపు గదుల నిర్మాణం పూర్తిఅయితే తమ సమస్యలు తీరుతాయని విద్యార్థులు ఎదురు చూస్తున్నారు. ఇప్పటికై అధికారులు స్పందించి నిర్మాణ పనులు వేగంపెంచి అందుబాటులోకి తేవాలని గ్రామస్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు కోరుతున్నారు.

గదుల కొరతతో ఇబ్బందిగా విద్యా బోధన..



గదులకొరత కారణంగా ఎమ్మెల్యే అదనపుగదుల నిర్మాణానికి నిధులు ఇప్పిస్తే దేవుడు వరమిచ్చినా పూజారి కరుణకరువైనట్లు కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో అదనపుగదుల నిర్మాణ పనులు అర్థాంతరంగా నిచిపోయాయి. అదనపుగదుల పనులు పూర్తి కాకపోవడంతో శిథిలమైన తరగతిగదుల్లోనే విద్యాభ్యసం తప్పడంలేదు తమపట్ల జాలి చూపైనా నిర్మాణం పూర్తిచేయించి అందుబాటులోకి తేవాలి.

- బట్టు శాలిని, తొమ్మిదో తరగతి విద్యార్థిని, చౌట్‌పల్లి

తరగతి గదులు ప్రమాదపుటంచులో ఉన్నాయి..



గదులు పరిపడక గతంలో నిర్మించిన ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకున్న తరగతి గదుల్లో ప్రమాదపుటంచులపై విద్యాబోధన సాగిస్తున్నాము అదనపుగదలు పూర్తికాకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కుంటున్నాం పాత గదుల్లో వర్ష కురిసి నీరు లోనికి ప్రవేశించి పుస్తకాలు తడిసి ముద్దవుతున్నాయి. ప్రారంభంలో నిధుల కొరత అన్న కాంట్రాక్టర్ ఇప్పుడు కూలీలకొరత అంటూ దాటవేయడం అధికారుల నిర్లక్ష్యానికి తార్కానం అవుతుంది స్పందించాల్సిన అవసరం ఉంది.

- రాజశేఖర్, పదో తరగతి విద్యార్థి, చౌట్‌పల్లి

హరితహారం మొక్కలను పరిశీలించిన థర్డ్ పార్టీ సభ్యులు



మొక్కలను పరిశీలిస్తున్న థర్డ్‌పార్టీ సభ్యులు

కమ్మర్‌పల్లి:రాష్ట్ర ప్రభుత్వం అమలు పరుస్తున్న తెలంగాణ హరితహారం పథకంలో కమ్మర్‌పల్లి మండలంలో మేడు గ్రామాలలో నాటిన హరితహారం మొక్కలను థర్డ్‌పార్టీ సభ్యులు సోమవారం పరిశీలించారు. మండలంలోని బషీరాబాద్, చౌట్‌పల్లి, కమ్మర్‌పల్లి గ్రామాలలో లక్ష్యం మేరకు 40 వేల చొప్పున మొక్కలు నాటేకార్యక్రమం పూర్తవ్వడంతో గిరిరాజా కళశాలకు చెందిన విద్యార్థులు(థర్డ్ పార్టీ సభ్యులు) గ్రామానికి ఇద్దరు చొప్పున పరిశీలించినట్లు మండల ఈజీఎస్ ఏపీవో బాసరవి తెలిపారు. వీరి వెంట ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్‌లు ఉన్నారు.

‘విద్యా ప్రమాణాలు మెరుగుపరచాలి’

బాల్కొండ: ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగు పర్చాలని అందుకు పిల్లల తల్లిదండ్రులు భాగస్వాములు కావాలని సర్పంచ్ తౌటు గంగాదర్ అన్నారు. సోమవారం పాఠశాలల్లో నిర్వహించిన తల్లిదండ్రుల సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగే విధంగా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ రంగాచారి, మండల కో-ఆప్షన్ మెంబర్ షాహిద్, ఎంపీటీసీ జగన్, టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

‘మాటల ప్రభుత్వమే కానీ.. చేతల ప్రభుత్వం కాదు’



సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్, టీడీపీ నాయకులు

మెండోర : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాటాలా ప్రభుత్వం తప్ప చేతల ప్రభుత్వం కాదని కిషన్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎలేటి శ్రీనివాస్, టీడీపీ మండల అధ్యక్షుడు గోపిడి గంగారెడ్డి అన్నారు. సోమవారం బుస్సాపూర్ గ్రామంలో రైతులతో కలిసి విలేకరుల సమావేశం లో మాట్లాడారు. లక్ష్మీ లిఫ్టును కమీషన్ల కొరకు తయారు చేసినట్లు ఉందని అన్నారు. ఎందుకంటే ప్రాజెక్టులో 1045 అడుగుల వరకు నీళ్లు ఉంటే లక్ష్మీ లిఫ్టు నుంచి లక్ష్మీ కాలువకు నీటి విడుదల చేసుకోవచ్చు. కానీ ఇప్పుడు ప్రాజెక్టులో 1055 అడుగుల నీళ్లు ఉన్న కానీ లక్ష్మీ కాలువకు లిఫ్ట్ ద్వారా నీళ్లు ఎందుకు విడుదల చేయట్లేదని అన్నారు. వరినారు నాటు కొరకు నీరులేక ముదిరిపోయే పరిస్థితి నెలకొందని , మొక్కజొన్న పంట సైతం చివరి దశలో ఉందని ఎండిపోయో పరిస్థితి నెలకొందని వెంటనే లక్ష్మీ కాలువ ద్వారా వెంటే నీరందించాలని అన్నారు. తక్షణమే లిఫ్ట్ నుంచి లక్ష్మీ కాలువకు నీటిని విడుదల చేయాలని లేకుంటే లక్ష్మీ కాలువ ఆయకట్టు రైతులతో కలిసి లక్ష్మీ లిఫ్ట్‌ని ముట్టడిస్తామని హెచ్చరించారు. మిషన్ భగీరథ వైస్ చైర్మన్ నియోజకవర్గంలో ఇలా జరగడం శోచనీయం అన్నారు. ఇకనైనా నాయకులు, అధికారులు స్పందించి వెంటనే లక్ష్మీ కాలువ ద్వారా నీటిని విడుదల చేస్తే భూగర్భ జలాలు పెరిగి మోటార్లు ఎత్తుకుంటాయని చెరువులు నిండి పశువులకు తాగునీరు అందుతుందని రైతులకు సాగు, తాగు నీరుకోసం ఉపయోగపడుతుందన్నారు. ఈ సమావేశంలో కిషన్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎలేటి శ్రీనివాస్, టీడీపీ మండల అధ్యక్షుడు గోపిడి గంగారెడ్డి, రైతులు మాస్టర్ గంగాధర్; సామ వెంకట్ రెడ్డి, పాలెం గంగారెడ్డి, శ్రీనివాస్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

వర్షాలకోసం దేవతా మూర్తులకు జలాభిషేకం

కమ్మర్‌పల్లి:వర్షాలు కురవాలని కోరుకుంటూ మండలంలోని కోనాసముందర్‌లో ఆగ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో సోమవారం గ్రామదేవతా మూర్తులకు జలాభిషేకం చేసి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామ కమిటీ ఆధ్వర్యంలో గ్రామస్థులు కమిటీ సభ్యులు గంగాజలాలతో నిండిన బిందెలతో ఊరేగించి గ్రామ శివాలరుల్లో గ్రామ దేవతలకు, గ్రామంలో ఆలయాల్లో దేవుళ్లకు జలాభిషేకం చేస్తు వర్షాలు కురిపించాలని మొక్కులు చెల్లించి వేడకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుడిసె అంజమ్మ, వీడీసీ అధ్యక్షుడు బలేరావు రమేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పుట్టారెడ్డి గ్రామ కమిటీ సభ్యులు, గ్రామస్థులు మహిళలు పాల్గొన్నారు.



నందికి జలాభిషేకం చేస్తున్న సర్పంచ్, వీడీసీ సభ్యులు

మోర్తాడ్ సివిల్ సప్లై గోదాం వద్ద హమాలీల అర్థనగ్న నిరసన

మోర్తాడ్: మండల కేంద్రంలోని సివిల్ సప్లై గోదాం వద్ద సోమవారం హమాలీలు అర్థనగ్నంగా నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం హమాలీలకు ఉద్యోగ భద్రత కల్పించాలని తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వారం రోజులగా సమ్మె చేస్తున్నా స్పందించకపోవడం పట్ల తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ప్రభుత్వం తమకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని హమాలీలు కోరారు. ఈ కార్యక్రమంలో మండల హమాలీల సంఘం అధ్యక్షుడు భాజన్నతో పాటు ఇతర హమాలీలు పాల్గొన్నారు.



గోదాం వద్ద నిరసన తెలుపుతున్న హమాలీలు

జిల్లాస్థాయి పోటీలలో కస్తూర్బా విద్యార్థినుల ప్రతిభ

బాల్కొండ: జూన్ 29న నిజామాబాద్ జిల్లా అథ్లెటిక్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్ -16 బాలికల విభాగంలో బాల్కొండ కస్తూర్బా గాంధీ విద్యార్థినులు ప్రతిభ కనబరిచారు. అండర్ -16 బాలికల షాట్‌పుట్ విభాగంలో ఆర్. గౌతమి ద్వితీయ స్థానంతో సిల్వర్ పథకం , లాంగ్ జంప్ విభాగంలో బి. శిరీష తృతీయ స్థానంలో నిలిచిందని పాఠశాల ప్రత్యేకాధికారిణి చైతన్య శాంతి తెలిపారు. పాఠశాల విద్యార్థినులు జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచి నందుకు పీఈటీ స్రవంతి, బోధన సిబ్బంది అభినందించారు.

ఆంధ్రజ్యోతి
17 6
బాల్కొండ
నిజామాబాద్ । మంగళవారం 1 ఆగస్టు 2017
బాల్కొండ । కమ్మర్‌పల్లి । వేల్పూర్ । మోర్తాడ్ । భీమ్‌గల్ । మెండోర । ముప్కాల్ । ఏర్గట్ల

హలో..హలో.. వేల్పూర్ మండల అధికారుల ఫోన్ నెంబర్లు

ఎంపీడీవో	7095510983	ఏపీఎం	8790990142	మం.పశువైద్యాధికారి	9603625163
తహసీల్దార్	9491036905	పీహెచ్‌సీ డాక్టర్	9440795469	ఈజీఎస్‌ఏపీవో	7095510130
ఈవోపీఆర్డీ	9347356708	ఎంఈవో	8341146834	ట్రాన్స్‌కో ఈవో	9440811636
ఎస్సై	9440795469	ఐకేపీ ఏపీఎం	8790990142	ఆర్‌డబ్ల్యూఎస్ ఈవో	8885553302
వ్యవసాయాధికారి	7288894585	ఇరిగేషన్ ఏవో	9701367502		

డివిజన్‌లో కాంగ్రెస్ నాయకుల అరెస్ట్


మెండోర పోలీస్ స్టేషన్‌లో ఉన్న కాంగ్రెస్ నాయకులు



కమ్మర్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో నినాదాలు చేస్తున్న మండల కాంగ్రెస్ నాయకులు


వేల్పూర్‌లో..

మెండోర: సిరిసిల్లలో దళితులపై దాడుల పట్ల నిరసన తెలపడానికి బయలుదేరిన మండల కాంగ్రెస్ నాయకులను మార్గమధ్యంలో ఎస్సై వెంకటేశ్వర్లు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా కిషన్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎలేటి శ్రీనివాస్, ఎంపీటీసీ సుమో రాజేశ్వర్ మాట్లాడుతూ సిరిసిల్లలో కల్వకుంట్ల రాజాగ్యం అమలులో ఉందా అని ప్రశ్నించారు. దేశ రాష్ట్రపతి పదవికి పోటీ చేసిన దళిత మహిళ నాయకురాలు తెలంగాణ సాధనలో కీలక పాత్ర పోషించిన మాజీ లోక్‌సభ స్పీకర్ మీరా కుమార్ దళిత బహుజనులపై దాడుల పట్ల నిరసన తెలపడానికి సిరిసిల్లకు వస్తుంటే అడ్డుకోవడం భారత రాజ్యాంగాన్ని కాలరాయడమే. తెరాస పెద్దలు నిజాన్ని ఎదిరంచలేని పరిస్థితి. ఇసుకు మాఫియా గుట్టురట్టు అవుతుందని భయం పెట్టుకుంది. సిరిసిల్ల పోలీసులు తెరాస పెద్దలకు ప్రైవేట్ సైన్యంగా మారారు. తెరాస ప్రభుత్వం గద్దె దించే రోజులు దగ్గర్లో ఉన్నాయని వారు విమర్శించారు. అరెస్లయిన వారిలో కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎలేటి శ్రీనివాస్, ఎంపీటీసీ సుమో రాజేశ్వర్, మండ కాంగ్రెస్ నాయకులు సల్ల భోజేందర్, కొత్తింటి ముత్యం, కొప్పెల సాయరెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ నాయకులు కొప్పెల రమేష్, తుమ్మల మహేందర్, పల్లె భాస్కర్, తదితరులు ఉన్నారు.

భీమ్‌గల్‌లో..

భీమ్‌గల్:రాజన్న సిరిసిల్ల జిల్లాలో సోమవారం జరిగే సభకు బయల్దేరుతున్నారన్న సమాచారం మేరకు ముందస్తు చర్యగా కాంగ్రెస్ నాయకులను 4గురిని భీమ్‌గల్ పోలీసులు సోమవారం తెల్లవారు జామున అదుపులోకి తీసుకున్నారు. జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శి ఆరె రవీందర్, జిల్లా కార్యదర్శి రహమాన్, నియోజక వర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బొదిరిస్వామి, భీమ్‌గల్ మండల యువజన కాంగ్రెస్ అద్యక్షుడు వాక మహేష్ పోలీసులు ఉదయం 4 గంటలకు అదుపులోకి తీసుకున్నా రని కాంగ్రెస్ నాయకులు తెలిపారు.

ప్రజల చేతిలో ఎన్నుకోబడిన ప్రభుత్వా లు ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తే ప్రజలే బుద్ధి చెస్తారని డీసీసీబీ డైరెక్టర్ మానాల మోహన్‌రెడ్డి అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని నేరెళ్ల ఘటనపై కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరిగే సంఘీభావ బహిరంగ సభను అడ్డుకునేందుకు ప్రభుత్వం కుట్ర పన్నడం సమంజసం కాదని మోహన్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని కాలరాసే విదంగా టీఆర్ఎస్ ప్రభుత్వం వ్యవహరిస్తుందని దొరల పాలనకు స్వస్తిపలికే రోజులు దగ్గర పడ్డాయన్నారు. గతంలో రజాకార్ల పాలన మాదిరే ప్రస్తుత ప్రభుత్వ పాలన కొనసాగుతుందన్నారు. సభను ప్రజాస్వామ్య పద్దతిలో చేసుకునేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రయత్నిస్తే దాన్ని అగణద్రొక్కేందుకు కుట్ర పన్నుతోందన్నారు. ప్రస్తుత ప్రభుత్వాలు దళిత వ్యతిరేక ప్రభుత్వాలుగా మారాయన్నారు. నేరెళ్ల ఘటనలో మరణించిన వారికి 25 లక్షలు, గాయపడిని కుటుంబాలకు 10 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. వీరితో పాటు భీమ్‌గల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కన్నె సురేందర్, జితేందర్, ముసావీర్, తదితరులున్నారు.

కమ్మర్‌పల్లిలో..

కమ్మర్‌పల్లి:నేరేళ్లఘునటన దృష్ట సిరిసిల్లాలో సోమవారం రాష్ట్ర కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించతలపెట్టిన బహిరంగ సభకు తరలివెల్లకుండా కమ్మర్‌పల్లి మండలానికి చెందిన పలువురు కాంగ్రెస్‌నాయకులను పోలీసలు ముందస్తు అరెస్టులు చేశారు. ఆదివారం తెల్లవారు జామున డీసీసీ ప్రధాన కార్యదర్శి సుంకెట్ రవి, డీసీసీ కార్యదర్శి యెనుగందుల శైలేందర్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు తిప్పిరెడ్డి శ్రీనివాస్‌లను ఎస్సై ప్రభాకర్ ఆధ్వర్యంలో పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఉదయం మండం లోని పలు గ్రామాలకు చెందిన మరో 7 మంది కాంగ్రెస్ నాయకులు, ప్రధాన కార్యకర్తలను అరెస్టు చేసి మధ్యాహ్నం సొంత పూచికత్తుపై విడుదల చేసినట్లు ఎస్సై ప్రభాకర్ తెలిపారు.

వేల్పూర్‌లో..

వేల్పూర్ : సోమవారం సిరిసిల్లలో నిర్వహించనున్న కాంగ్రెస్ మహాసభకు వెళ్తున్న వేల్పూర్ మండల కాంగ్రెస్ నాయకులను ఆదివారం అర్ధరాత్రి ఎస్సై క్రిష్ణ అరెస్టు చేశారు. అరెస్టు అయిన వారిలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం హరికిషన్ , నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొండి అశోక్, మరొక్క నాయకున్ని అరెస్టు చేశారు.

ఏర్గట్లలో..

ఏర్గట్ల: దళితులపై పోలీసుల దాడులకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తలపెట్టిన చలో సిరిసిల్ల బహిరంగ సభకు బయలు దేరిన మండలంలోని కాంగ్రెస్ నాయకులను సోమవారం ఏర్గట్ల పోలీసులు అరెస్ట్ చేశారు. అరెస్టు అయిన వారిలో మండల పార్టీ అధ్యక్షుడు సోమ దేవరెడ్డి, యువజన అధ్యక్షుడు జింక అనిల్ కుమార్, దొంచంద ఎంపీటీసీ గడ్డం లింగారెడ్డి,ఉన్నారు.

మండల కేంద్రంలో సోమవారం వేకువ జామున పలువురు కాంగ్రెస్ సాయకులను పోలీసు లు అరెస్టు చేశారు. నేరెళ్లలో జరగనున్న కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభకు తరలివెళ్తారని భావించి నాయకులు ఇళ్లలోకి వెళ్లి పోలీసులు అరెస్ట్ చేశారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎంఎ అజీజ్, మండల యువజన అధ్యక్షుడు బద్ధం రాజశేఖర్ రెడ్డి, మండల మైనారిటీ అధ్యక్షుడు జావీద్‌లతో పాటు తొమ్మిది మందిని అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌లో ఉంచారు. మోర్తాడ్, తిమ్మాపూర్ గ్రామాలకు వేకువ జామున వెళ్లి నాయకులను స్టేషన్‌కు తీసుకువచ్చారు. మధ్యాహ్నం వరకు పోలీస్ స్టేషన్‌లో ఉంచి అనంతరం స్వంత పూచికత్తుపై విడుదల చేశారు.

బాల్కొండలో..

బాల్కొండ: సిరిసిల్ల రాజన్న జిల్లా నేరెళ్ల కు వెళ్ళకుండా బాల్కొండ , ముప్కాల్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులను పోలీస్‌లు ముందస్తు బాల్కొండ, ముప్కాల్ ఎస్సైలు స్వామిగౌడ్, విజయ్‌నారాయన్ అరెస్టు చేశారు. అరెస్టులతో పోరాటాలను అనచివేయాలనే దోరనిని ప్రభుత్వం మానుకోవాలని బాల్కొండ, ముప్కాల్ మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్, నాగంపేట్ ముత్తెన్న డిమాండ్ చేశారు. నేరెళ్లలో దళితులపై ఇసుక మాఫీయ , పోలీసుల దాడిని ఖండించారు. కాంగ్రెస్ పార్టీ చేప ట్టిన ఆందోళన విజయవంతం అవుతుందని భయ పడి ప్రభుత్వం ముందస్తు అరెస్టులను చేస్తుందని మండి పడ్డారు. మాజీ ఎంపీపీ జక్క రాజేశ్వర్, చిన్నా రెడ్డి, జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు వెంకటేశ్ గౌడ్, అరెస్టయిన వారిలో ఉన్నారు.

ఆగస్టు 25లోపు ఇంటింటికీ తిరిగి రైతు సమగ్ర సర్వేను పూర్తిచేయాలి : తహసీల్దార్


రైతు సమగ్ర సర్వేపై సమీక్ష నిర్వహిస్తున్న తహసీల్దార్ కిషన్

వేల్పూర్: ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆగస్టు 25 తేదీలోపు ఇంటింటికి రైతు సమగ్ర సర్వేను పూర్తి చేయాలని తహసీల్దార్ కర్తన్ కిషన్ సూచించారు. తహసీల్దార్ కార్యాలయంలో మండల గ్రామాల వీఆర్వోలతో ఇంటింటికి రైతు సమగ్ర సర్వే కార్యక్రమంపై సమిక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కిషన్ మాట్లాడుతూ గ్రామాలలోని రైతుల ఇంటింటికి వెళ్తు రైతుకు సంబంధించి భూమి వివరాలను నమోదు చేసుకోవాలన్నారు. భూమి వివరాలలో ఏమైనా పొరపాట్లు ఉంటే వాటిని రైతువద్దనే సమీక్షించి పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంపై నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా సక్రమంగా సర్వేను పూర్తి చేయాలన్నారు. సాదాబైనామాల దరఖాస్తులలో ఇప్పటి వరకు 15వేల 800లు దరఖాస్తులను పరిశీలించడం జరిగిందని వాటిని ఆన్‌లైన్‌లో నమోదు చేసే కార్యక్రమం కొనసాగుతుందన్నారు. అనంతరం రైతు ఇంటింటి సమగ్ర సర్వేకు సంబందించిన రికార్డులను గ్రామాల వారీగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సరిత, మండల గ్రామాల వీఆర్వోలు పాల్గొన్నారు.

భీమ్‌గల్‌లో 20 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత


భీమ్‌గల్‌లో స్వాధీనం చేసుకున్న బియ్యం

భీమ్‌గల్: భీమ్‌గల్ మండల కేంద్రంలోని నిజామాబాద్‌లో ఆటోలో అక్రమగా తరలిస్తున్న 20 క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీన పరుచుకుని ఆటోను సీజ్ చేసి వ్యక్తిని అరెస్టు చేసినట్టు ఎస్సై సుకేందర్‌రెడ్డి తెలిపారు. ఆదివారం భీమ్‌గల్ నుంచి ఏపీ25 డబ్ల్యు 8071 ఆటోలో 20 క్వింటాళ్ల బియ్యంను తరలిస్తుండగా పట్టుకున్నట్టు ఎస్సై తెలిపారు. బియ్యం, ఆటోతో పాటు షేక్ సద్దం అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై సుకేందర్‌రెడ్డి తెలిపారు.

పిప్రి, దేవక్కపేట్‌లో సబ్సిడీ గొర్రెల పంపిణీ

భీమ్‌గల్ రూరల్: భీమ్‌గల్ మండంలోని పిప్రి, దేవక్కపేట్ గ్రామాలలో సోమవారం తహసీల్దార్ బావయ్య సబ్సిడీ గొర్రెలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. పిప్రి గ్రామంలో 9 మంది లబ్ధిదారులకు, దేవక్కపేట్ గ్రామంలో 14 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లింగం, తెరాస నాయకులు గొల్లకుర్మ సంఘం నాయకులు కొమ్ముల నరేష్; పిప్రి సర్పంచ్ రవీందర్, ఎంపీటీసీ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

వేల్పూర్ మండల బీజేవైఎం అధ్యక్షుడిగా నరేష్

వేల్పూర్: వేల్పూర్ మండలంలో సోమవారం బీజేవైఎం కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల బీజేవైఎం కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు. మండల బీజేవైఎం అధ్యక్షుడిగా తోపారం నరేష్, ఉపాధ్యక్షుడిగా వినోద్, ప్రధాన కార్యదర్శిగా వంశీలను నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షడు అందాపుర్ రాజేష్, నాయకులు విశ్వతేజ, నిఖిల్, సురేష్, సంతూ, బీజేవైఎం కార్యకర్తలు పాల్గొన్నారు.


నియామక పత్రాన్ని అందజేస్తున్న బీజేపీ రాష్ట్ర నాయకుడు

వెంకటాపూర్‌లో పౌర హక్కుల దినోత్సవం

వేల్పూర్: మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో సోమవారం పౌరహక్కుల దినోత్సవమును స్థానిక సర్పంచ్ రవి అధ్యక్షతన పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తహసీల్దార్ కర్తన్ కిషన్ హాజరై మాట్లాడారు. గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలు సామరస్యంతో కలసిమెలసి ఉండాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీల పట్ల కులం మతపరంగా దూషించడం ఉండకూదని అన్నారు. వారి పట్ల విచక్షణ రహితంగా మాట్లాడడం కానీ ద్వేషించడం ఉండకూదని అన్నారు. మత, కుల పరంగా ద్వేషించినట్లయితే వివిధ రకాల చట్టపరమైన సెక్షన్‌ల కింద శిక్షార్హులు అవుతారని సూచించారు. గ్రామంలో మూఢ నమ్మకాలు, భానుమతి, చేతపడితనం వాటిని నమ్మకుండా గ్రామస్థులందరూ కలసిమెలసి ఉంటూ గ్రామాభివృద్ధికి తోడ్పడాలని ఆయన సూచించారు. అంటరానితనంను విడనాడి అందరూ ఒకే జాతిగా కలసిమెలసి ఉండాలని అన్నారు. గ్రామంలో బడి బయట ఉన్న పిల్లలందరిని బడిలో చేర్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో ప్రమీల, ఎంపీటీసీ మెర్గు శ్రీనివాస్, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.


వెంకటాపూర్‌లో పౌరహక్కుల దినోత్సవంలో మాట్లాడుతున్న కర్తన్ కిషన్

At present member nations of NATO?

Current Affairs & GK

1. ICC Women's Cricket World Cup 2017 won by…
1) England 2) India
3) South Africa 4) Australia

2. 105th Indian Science Congress 2018 to be held in
1) Osmania University, Hyderabad
2) S.V.University, Tirupati
3) University of Mysore, Mysore
4) University of Mumbai, Mumbai

3. Find the wrong pair?
1) National Voters Day : January 25
2) National Science Day : February 28
3) National Mathematics Day : March 22
4) National Civil Services Day : April 21

4. Name the largest economy in the European Union (EU)?
1) United Kingdom 2) France
3) Germany 4) None of these

5. Which union ministry has launched an online complaint system "sexual harassment e-box" at workplace?
1) Ministry of Home Affairs
2) Ministry of Law and Justice
3) Ministry of Women and Child Development
4) Ministry of Human Resource Development

6. The United Nations declared 2017 as…..
1) International Year of Family Farming
2) International Year of Soils
3) International Year of Pulses
4) International Year of Sustainable Tourism for Development

7. Nobel Prizes are awarded every year in …..
1) 5 categories 2) 6 categories
3) 7 categories 4) 8 categories

8. Find the Indirect Tax?
1) Income Tax 2) Corporate Tax
3) Gift Tax 4) Goods and Service Tax

9. National Democratic Alliance (NDA) was founded in
1) 1998 2) 1999 3) 2000 4) None of these

10. At present member nations of NATO?
1) 27 2) 28 3) 29 4) None of these

11. Who is associated with Bachpan Bachao Andolan?
1) Medha Patkar 2) Anna Hazare
3) Baba Amte 4) Kailash Satyarthi

12. Income Tax Day observed every year in India on…..
1) June 29 2) July 24
3) August 29 4) September 15

13. Which country has recently declared total independence from IMF and World Bank (WB)?
1) North Korea 2) South Korea
3) Bolivia 4) Myanmar

14. Who is Takehiko Nakao?
1) The President of New Development Bank
2) The President of Asian Development Bank
3) The President of World Bank
4) The President of Asian Infrastructure Investment Bank

15. Who is the captain of Indian Cricket Team in ICC Women's World Cup 2017?
1) Harmanpreet Kaur 2) Poonam Raut
3) Rajeshwari Gayakwad
4) Mithali Raj

16. Mossack Fonseca & Co., a law firm and corporate service provider, belongs to
1) Mauritius 2) Trinidad and Tobago
3) Jamaica 4) Panama

17. Ram Nath Kovind, the 14th President of India, assumed office on…..
1) 24 July 2017 2) 25 July 2017
3) 26 July 2017 4) 27 July 2017

18. Who was conferred with the Japan's imperial decoration 'Order of the Rising Sun' award for his contribution to fostering Japan-India ties?
1) Veerappa Moily 2) Shashi Tharoor
3) Ashwani Kumar 4) None of these



A. Ravi Prakash Reddy
Senior Faculty

19. Rahul Chaudhari is associated with which sport?
1) Billiards 2) Hockey
3) Shooting 4) Kabaddi

20. Who among the following person is NOT associated with BRICS countries?
1) Mauricio Macri 2) Vladimir Putin
3) Jacob Zuma 4) Xi Jinping

21. Which of the following is correct regarding Grand Slim (Tennis) 2017?
1) Roger Federer (Switzerland) is the winner of Men's Singles in Australia Open 2017, by defeating Rafael Nadal (Spain).
2) Rafael Nadal (Spain) is the winner of Men's Singles in French Open 2017, by defeating Stan Wawrinka (Switzerland).
3) Roger Federer (Switzerland) is the winner of Men's Singles in Wimbledon Open 2017, by defeating Marin Cilic (Croatia).
4) All of the above

22. Who is the ambassador for Central Government's flagship Skill India campaign, with the National Skill Development Corporation?
1) Amitabh Bachchan
2) Shah Rukh Khan
3) Priyanka Chopra 4) None of these



23. Match the following?

Company	Chairman
A. Amazon.com	(i) Mary Barra
B. General Motors	(ii) Jeff Bezos
C. IBM	(iii) Larry Ellison
D. Orcale Corporation	(iv) Mark Zuckerberg
E. Facebook	(v) Ginni Rometty

	A	B	C	D	E
1)	(v)	(iv)	(iii)	(ii)	(i)
2)	(i)	(ii)	(iii)	(iv)	(v)
3)	(i)	(iii)	(v)	(ii)	(iv)
4)	(ii)	(i)	(v)	(iii)	(iv)

24. Shikha Sharma is the MD & CEO of……
1) Kotak Mahindra 2) AXIS Bank
3) HDFC Bank 4) ICICI Bank

25. The Fiscal Responsibility and Budget Management (FRBM) Committee headed by...
1) Arvind Subramanian
2) Arvind Panagariya
3) Ajit Kumar Doval
4) Nand Kishore Singh (N. K. Singh)

26. The 18th Anniversary of 'Kargil Vijay Diwas' was observed recently on…..
1) 24 July 2) 25 July 3) 26 July 4) 27 July

27. The Insurance Regulatory and Development Authority of India (IRDAI) is head quartered at..
1) New Delhi 2) Mumbai
3) Chennai 4) Hyderabad

28. Mayawati is resigned from Rajya Sabha recently. She is the national President of …..
1) Bahujan Samaj Party (BSP)
2) Samajwadi Party (SP)
3) Nationalist Congress Party (NCP)
4) All India Trinamool Congress (AITC)

29. The World Economic Outlook (WEO) is a survey conducted and published by…..
1) World Trade Organisation (WTO)
2) World Economic Forum (WEF)
3) International Monetary Fund (IMF)
4) Organisation for Economic Co-operation and Development (OECD)

30. Which of the following is a nodal statutory agency responsible for protecting and promoting public health in India through the regulation and supervision of food safety?
1) FICCI 2) FIPO
3) FSSAI 4) None of these

31. Which of these are payment banks in India?
1) Airtel Payments Bank
2) Paytm Payments Bank
3) India Post Payments Bank
4) All of the above

32. Global Conference on Cyber Space (GCCS) 2017, the world's largest conference on cyber space and related issues, will be held in November 2017 in..
1) New Delhi 2) Mumbai
3) Bengaluru 4) Hyderabad

FOR ALL COMPETITIVE EXAMS

33. What is the 'Malabar Exercise 2017'?
1) It is the naval exercise amongst USA, UK and India.
2) It is the naval exercise amongst Russia, Japan and India.
3) It is the naval exercise amongst USA, Japan and South Korea.
4) It is the naval exercise amongst USA, India and Japan.

34. Which country faced highest number of terrorist attacks in 2016? (According to the Country Report on Terrorism released by the US State Department)
1) Iraq 2) Afghanistan 3) India 4) Pakistan

35. Tedros Adhanom Ghebreyesus (Ethiopia) is the Director General of………
1) WTO 2) WHO 3) ILO 4) WEF

36. Find the correct statement?
1) The Cabinet Committee on Economic Affairs (CCEA) has approved sale of government's 51.11% stake along with management control in HPCL to ONGC.
2) The Union Ministry of Rural Development launched Aarambh mobile app for performance based maintenance contracting and community contracting for maintenance of rural roads.
3) The Union Ministry of Earth Science has launched Sagar Vani, an integrated information dissemination system that will serve the coastal community, especially the fishermen community with the advisories and alerts towards their livelihood as well as their safety at Sea.
4) All of the above

37. Name the trophies/Cups which are associated with Tennis?
1) Davis Cup 2) Hopman Cup
3) Fed Cup 4) All of the above

38. The current Central Vigilance Commissioner of India?
1) K.K.Venugopal 2) K.V.Chowdary
3) Achal Kumar Jyoti 4) R.K.Mathur

Answers

1) 1 2) 1 3) 3 4) 3 5) 3 6) 4 7) 2 8) 4 9) 1 10) 3
11) 4 12) 2 13) 3 14) 2 15) 4 16) 4 17) 2
18) 3 19)4 20) 1 21) 4 22) 3 23) 4 24) 2
25) 4 26) 3 27) 4 28) 1 29) 3 30) 3 31) 4
32) 1 33) 4 34) 1 35) 2 36) 4 37) 4 38) 2

ఉద్యోగాలు

పవర్ గ్రిడ్

న్యూఢిల్లీలోని పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్-నార్త్ ఈస్టరన్ రీజియన్ పవర్ సిస్టం ఇంప్రూవ్‌మెంట్ ప్రాజెక్ట్‌కోసం కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 382
పోస్టులు - ఖాళీలు: ఫీల్డ్ ఇంజనీర్(ఎలక్ట్రికల్ 80, సివిల్ 42), ఫీల్డ్ సూపర్‌వైజర్(ఎలక్ట్రికల్ 192, సివిల్ 63), ఫీల్డ్ ఆఫీసర్(ఎన్విరాన్‌మెంట్ & సోషల్ మేనేజ్‌మెంట్)5
కాంట్రాక్ట్ వ్యవధి: రెండేళ్లు
అర్హత: 55 శాతం మార్కులతో ఇంజనీర్ పోస్టులకు (బిఇ/ బిటెక్)(సివిల్/ ఎలక్ట్రికల్/ ఎలక్ట్రానిక్స్)/ బిఎస్సీ ఉత్తీర్ణులై ఉండాలి. సూపర్‌వైజర్ పోస్టులకు సంబంధిత విభాగంలో 55 శాతం మార్కులతో డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: 29 ఏళ్లు మించరాదు
ఎంపిక: ఇంజనీర్ పోస్టులకు అభ్యర్థులను రిటెన్ టెస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక చేస్తారు. సూపర్‌వైజర్ పోస్టులకు టెక్నికల్ నాలెడ్జ్ టెస్ట్, ఆప్టిట్యూడ్ టెస్ట్, డాక్యుమెంట్స్ వెరిఫికేషన్ ద్వారా ఎంపిక ఉంటుంది.
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 3 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 16
వెబ్‌సైట్: www.powergridindia.com

హెచ్‌సిఎల్

హిందుస్థాన్ కాపర్ లిమిటెడ్(హెచ్‌సిఎల్)- ట్రేడ్ అప్రెంటిస్‌షిప్ ట్రైనింగ్‌కు దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 42
ట్రేడ్స్ వారీ ఖాళీలు: ఫిట్టర్ 20, ఎలక్ట్రీషియన్ 16, వెల్డర్ 3, మెషినిస్ట్ 1, టర్నర్ 2
అర్హత: పదోతరగతి ఉత్తీర్ణతతోపాటు 60 శాతం మార్కులతో ఐటిఐ పూర్తిచేసి ఉండాలి.
వయసు: ఆగస్టు 10 నాటికి 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి.
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
స్టయిపెండ్: రెండేళ్ల ఐటిఐ అభ్యర్థులకు నెలకు రూ.5148 కాగా ఏడాది ఐటిఐ కోర్సు చేసిన అభ్యర్థులకు రూ.4576
ఎంపిక: రాత పరీక్ష ద్వారా
రాత పరీక్ష: సెప్టెంబరు 10న
దరఖాస్తు స్వీకరణకు ఆఖరు తేదీ: ఆగస్టు 19
చిరునామా: Ch Mgr.(HR)R&E, Indian Copper Complex, PO- Moubhandar - 832103, East Singhbhum, Jharkhand
వెబ్‌సైట్: www.hindustancopper.com

బిఇసిఐఎల్

బ్రాడ్‌కాస్ట్ ఇంజనీరింగ్ కన్సల్టెంట్స్ ఇండియా లిమిటెడ్(బిఇసిఐఎల్)- **ఆఫీస్ అసిస్టెంట్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 25
అర్హత: గుర్తింపు పొందిన సంస్థ నుంచి డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. అడ్మినిస్ట్రేషన్ రంగంలో మూడేళ్ల అనుభవం ఉండాలి.
వయసు: 21 నుంచి 45 ఏళ్ల మధ్య ఉండాలి
వేతనం: నెలకు రూ.21,000
ఎంపిక: రాత పరీక్ష, స్కిల్ టెస్ట్, ఇంటరాక్షన్/ డిస్కషన్ ద్వారా
పరీక్షల వివరాలు: జనరల్ అవేర్‌నెస్, ఇంగ్లీష్ గ్రామర్, ఇంగ్లీష్ రైటింగ్ అంశాలకు సంబంధించి రాత పరీక్ష ఉంటుంది. స్కిల్ టెస్ట్‌లో వర్డ్, ఎక్సెల్& పవర్ పాయింట్ అంశాలమీద కంప్యూటర్ నాలెడ్జ్ టెస్ట్, టైపింగ్ టెస్ట్ ఉంటాయి.
దరఖాస్తు ఫీజు: 300
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి.
దరఖాస్తు సబ్మిషన్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 18
చిరునామా: Assistant General Manager (HR), Corporate Office , BECIL Bhawan, c - 56/ A-17, Sector - 62, Noida 201307
వెబ్‌సైట్: www.becil.com

స్కేటింగ్ ఏ సూత్రంపై ఆధారపడుతుంది?

ఉష్ణం

1. ఆర్‌సిసి రూఫ్‌లో స్టీలు కడ్డీలను వాడడానికి కారణం?
ఎ) కాంక్రీటులోకి స్టీలు వ్యాపనం
బి) స్టీలు, కాంక్రీటు వ్యాకోచ గుణకాలు సమానం
సి) స్టీలు వ్యాకోచ గుణకం, కాంక్రీటు వ్యాకోచ గుణకం కంటే చాలా తక్కువ
డి) స్టీలు, కాంక్రీటు మధ్య ససంజన బలం, అసంజన బలం ఏర్పడేందుకు

2. పరమ శూన్య ఉష్ణోగ్రతలను కొలిచేందుకు ఉపయోగించే ఉష్ణమాపకం?
ఎ) వికిరణ ఉష్ణమాపకం
బి) పైరో హీలియో ఉష్ణమాపకం
సి) అయస్కాంత ఉష్ణమాపకం
డి) సీబెక్ ఉష్ణమాపకం

3. ఒక లోహపు పలకలో వృత్తాకార రంధ్రం ఉన్న పలకను వేడిచేస్తే రంధ్రం వ్యాసం?
ఎ) పెరుగుతుంది బి) మారదు
సి) తగ్గుతుంది డి) పైవేవీకావు

4. కిందివాటిలో ఉష్ణోగ్రత మారినపుడు స్థితిస్థాపకత స్థిరత్వం కల్గిన పదార్థం?
ఎ) ద్విలోహ పలక బి) ఎలిన్ వాక్
సి) ఇన్‌వార్ స్టీల్ డి) ఆల్‌నికో

5. ఘనపరిమాణ వ్యాకోచ గుణకం?
ఎ) దైర్ఘ్య వ్యాకోచ గుణకం కంటే తక్కువ
బి) దైర్ఘ్య వ్యాకోచ గుణకానికి రెట్టింపు
సి) దైర్ఘ్య వ్యాకోచ గుణకానికి సమానం
డి) దైర్ఘ్య వ్యాకోచ గుణకానికి మూడు రెట్లు

6. కింది వానిలో సరైన దానిని గుర్తించండి
ఎ) $1^0C < 1^0F$ బి) $1^0C > 1^0F$
సి) $1\ ^0C \leq 1\ ^0F$ డి) $1^0C \geq 1\ ^0F$

7. ఒక కెలోరి/ గ్రా. సెంటిగ్రేడ్ = -------- జౌల్/ కిగ్రా. కెల్విన్
ఎ) 10^3 బి) 4.186 సి) 4.2×10^3 డి) 4.186×10^2

8. ఒక స్టీలు కడ్డీ ఉష్ణోగ్రత 330K. దాని ఉష్ణోగ్రత సెంటీగ్రేడ్స్‌లో
ఎ) 55 బి) 57 సి) 59 డి) 63

9. బాహ్య పీడనం పెరిగితే
ఎ) నీరు మరిగే ఉష్ణోగ్రత పెరుగుతుంది
బి) మంచు ద్రవీభవన ఉష్ణోగ్రత పెరుగుతుంది
సి) రెండూ పెరుగుతాయి డి) రెండూ తగ్గుతాయి

10. విశిష్టోష్ణం--------- పై ఆధారపడుతుంది
ఎ) పదార్థ ఉనికి బి) పదార్థ తొలి ఉష్ణోగ్రత
సి) పదార్థ తుది ఉష్ణోగ్రత డి) పదార్థ ద్రవ్యరాశి

11. α, β, γ మధ్య సంబంధం?
ఎ) 2:3:1 బి) 1:2:3 సి) 2:1:3 డి) 3:2:1

12. పైరో హీలియో మీటర్‌ను దేనిని కొలవడానికి ఉపయోగిస్తారు?
ఎ) అల్ప ఉష్ణోగ్రత బి) అధిక ఉష్ణోగ్రత
సి) సౌర స్థిరాంకం డి) శోషణ సామర్థ్యం

13. సూర్యుని ఉపరితల ఉష్ణోగ్రతను ఏ సూత్రం నుంచి అంచనా వేయవచ్చు?
ఎ) న్యూటన్ శీతలీకరణ సూత్రం
బి) కిర్కాఫ్ సూత్రం సి) జౌల్ సూత్రం
డి) స్టీఫెన్ సూత్రం

14. అధమ ఉష్ణ శోషకాలు?
ఎ) అధమ ఉద్గారిణులు
బి) ఉత్తమ ఉద్గారిణులు
సి) ఎక్కువ పాలిష్‌తో ఉంటాయి
డి) ఉద్గారాలు కావు

15. వికిరణ శక్తిని కొలవడానికి ఉపయోగపడని పరికరం
ఎ) పైరోమీటర్ బి) బారోమీటర్
సి) కెలోరీమీటర్ డి) రేడియో మైక్రో మీటర్

16. సూర్యుని నుంచి వచ్చే ఉష్ణం భూమికి ఎలా చేరుతుంది?
ఎ) వహనం బి) సంవహనం
సి) కణ పుంజం డి) వికిరణం



శీలం దేవేందర్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

గ్రూప్స్ ప్రత్యేకం - జనరల్ స్టడీస్ - ఫిజిక్స్

17. ఏ ఉష్ణోగ్రత వద్ద వస్తువు వికిరణాన్ని ఉద్గారించదు?
ఎ) 0^0C బి) -273^0C సి) 100^0C డి) 273^0C

18. మానవ శరీర ఉష్ణోగ్రత?
ఎ) $37^\circ C$ బి) $98.4^\circ F$ సి) $36.9^\circ C$ డి) ఎ, బి

19. ప్రెషర్ కుక్కర్‌లో ఎంత వరకు ఉష్ణోగ్రత పెరుగుతుంది?
ఎ) $110^\circ C$ బి) $120^\circ C$ సి) $130^\circ C$ డి) $150^\circ C$

20. $10^\circ C$ గల A అనే వస్తువుకు 10K వద్ద B వస్తువుతో ఉష్ణీయ స్పర్శలో ఉంచితే ఉష్ణం ప్రవహించే దిశ?
ఎ) B నుంచి A బి) B నుంచి B
సి) A నుంచి B డి) A నుంచి A

21. సురక్షిత అగ్గిపుల్ల తల భాగంలో ----- ఉంటుంది?
ఎ) ఆంటిమొని ట్రై సల్ఫైడ్
బి) ఆంటిమొని డై సల్ఫైడ్
సి) ఆంటిమొని ట్రై సల్ఫేట్
డి) ఆంటిమొని డై సల్ఫేట్

22. సురక్షిత అగ్గి పెట్టె పక్క తలంలో ------ ఉంటుంది?
ఎ) తెల్ల ఫాస్ఫరస్ బి) ఎర్ర ఫాస్ఫరస్
సి) పిండి డి) బంకమన్ను

13. వేసవి రోజుల్లో ఉక్కపోతకు కారణం?
ఎ) అధిక బాష్పీభవనం బి) అధిక ఉష్ణోగ్రత
సి) కరెంట్ కోత డి) సాంద్రీకరణం

24. ఊర్ధ్వ స్థిర స్థానాన్ని గుర్తించేందుకు వాడే సాధనం?
ఎ) ఆల్టిమీటర్ బి) హైగ్రో మీటర్
సి) హైడ్రో మీటర్ డి) హిప్సా మీటర్

25. ఒక పదార్థ విశిష్టోష్ణం, దాని కెలోరిఫిక్ విలువలు సాధారణంగా
ఎ) సమానం బి) అసమానం
సి) పోల్చలేం డి) పైవేవీకావు

26. తాపన నియంత్రకాల్లో ఉపయోగించేది?
ఎ) స్విచ్ బి) డయోడ్
సి) ద్విలోహ పట్టీ డి) ట్రయోడ్

27. నీటి విశిష్టోష్ణం --------- cal/gr^oC
ఎ) 1 బి) 0.94 సి) 0.03 డి) 0.52

28. స్కేటింగ్ ఏ సూత్రంపై ఆధారపడుతుంది?
ఎ) పీడనం ఎక్కువైతే ద్రవీభవన స్థానం తగ్గుతుంది
బి) పీడనం ఎక్కువైతే నీరు మరిగే స్థానం పెరుగుతుంది
సి) పీడనం తక్కువైతే మంచు ద్రవీభవన స్థానం తగ్గుతుంది
డి) పీడనం తక్కువైతే నీరు మరిగే స్థానం తగ్గుతుంది

29. అధిక దైర్ఘ్య వ్యాకోచ గుణకం గల పదార్థం?
ఎ) అల్యూమినియం బి) రాగి సి) మంచు డి) సీసం

30. ఉష్ణగతిక శాస్త్ర మొదటి నియమం?
ఎ) $du = dq + dw$ బి) $dw = dq + dv$
సి) $dq = du + pdv$ డి) $dw = dq + pdv$

31. అత్యధిక విశిష్టోష్ణం గల పదార్థం?
ఎ) పాదరసం బి) నీరు సి) ఇనుము డి) వజ్రం

32. ఏ ఉష్ణోగ్రత వద్ద సెంటీగ్రేడ్, ఫారన్‌హీట్ కొలతలు సమానంగా ఉంటాయి?
ఎ) $0^\circ C$ బి) $32^\circ C$ సి) $-40^\circ C$ డి) $40^\circ F$

33. ఏ ఉష్ణోగ్రత వద్ద వాయు ఘనపరిమాణం సున్న అవుతుంది?
ఎ) $0^\circ C$ బి) $273^\circ C$ సి) $-273^\circ C$ డి) $546^\circ C$

34. ఎస్‌టిపి వద్ద 1 మోల్ వాయువు ఘనపరిమాణం విలువ లీటర్లలో
ఎ) 11.2 బి) 22.4 సి) 5.2 డి) 18.6

35. $pv = nRT$ సమీకరణంలో n అనేది?
ఎ) అవగాడ్రో సంఖ్య బి) మోల్స్ సంఖ్య
సి) వాయు పరమాణువుల సంఖ్య
డి) వాయు భారం

36. టార్ అనేది దేని ప్రమాణం?
ఎ) పీడనం బి) ఘనపరిమాణం
సి) సాంద్రత డి) ఉష్ణోగ్రత

37. వాయు ఘనపరిమాణం, పీడనానికి మధ్య సంబంధాన్ని తెలిపేది?
ఎ) చార్లెస్ నియమం బి) గెలూసాక్ నియమం
సి) బాయిల్ నియమం డి) డాల్టన్ నియమం

38. ఒకే వ్యాపన వేగం గల వాయువుల జంటను గుర్తించండి?
ఎ) CO, NO బి) N_2O, CO_2
సి) N_2O, CO డి) CO_3, CO_2

39. కింది వాటిలో శీతలీకరణ పదార్థం?
ఎ) క్లోరిన్ ద్రవం బి) అమ్మోనియా ద్రవం
సి) సంపీడ్యత ఆక్సిజన్ డి) సంపీడ్యత హీలియం

40. స్థిరోష్ణక ప్రక్రియలో వాయువు వ్యాకోచం చెందితే అది
ఎ) చల్లగా మారుతుంది బి) వేడెక్కుతుంది
సి) చల్లగా మారదు, వేడెక్కదు డి) పైవేవీ కాదు

41. వాయువుపై ---------పెంచి ద్రవీకరిస్తారు
ఎ) ద్రవ్యరాశి బి) ఘనపరిమాణం
సి) పీడనం డి) ఉష్ణోగ్రత

42. వాయువుల అణు సిద్ధాంతాన్ని మొదట ప్రతిపాదించింది?
ఎ) న్యూటన్ బి) బాయిల్ సి) బెర్నౌలి డి) క్లాసియస్

43. పీడనాన్ని పెంచి వాయు ఘనపరిమాణాన్ని తగ్గించే విధానాన్ని ఏమంటారు?
ఎ) సంపీడ్యత బి) వ్యాపనం
సి) విసరణం డి) అధిశోషణం

44. గ్రాహం విసరణ నియమాన్ని ఉపయోగించి బొగ్గు గనుల్లోని ఏ వాయువును గుర్తించవచ్చు?
ఎ) ఆక్సిజన్ బి) మార్ష్ సి) హైడ్రోజన్ డి) క్లోరిన్

45. O_2, N_2, H_2, CO_2 వంటి వాయువుల పీడనాన్ని దేని ద్వారా నిర్ణయిస్తారు?
ఎ) బారోమీటర్ బి) మానోమీటర్
సి) స్టెరోమీటర్ డి) హైడ్రోమీటర్

46. కింది వానిలో మంచి ఉష్ణ వాహకం?
ఎ) గాజు బి) చెక్క సి) రాగి డి) కాగితం

47. రసాయన శక్తిని ఉష్ణ శక్తిగా మార్చేది?
ఎ) విద్యుత్ హీటర్ బి) టార్చిలైట్
సి) గ్యాస్ స్టవ్ డి) ఎలక్ట్రిక్ బల్బ్

48. గాలిని ద్రవీకరించిన శాస్త్రవేత్త?
ఎ) ఫారడే బి) లిండే
సి) దేవార్ డి) కామర్ లింగ్ ఓన్స్


49. హైడ్రోజన్‌ను ద్రవీకరించిన మొదటి శాస్త్రవేత్త?
ఎ) ఫారడే బి) లిడే సి) దేవార్ డి) కపిట్జా

50. సీబెక్ ప్రభావానికి విపర్యం?
ఎ) ఓమ్ నియమం బి) కిర్కాఫ్ నియమం
సి) జౌల్ నియమం డి) కూలోంబ్ నియమం

సమాధానాలు

			25) సి	34) బి	43) ఎ
1) బి	9) ఎ	17) బి	26) సి	35) బి	44) బి
2) సి	10) ఎ	18) డి	27) ఎ	36) ఎ	45) బి
3) ఎ	11) బి	19) బి	28) ఎ	37) సి	46) సి
4) బి	12) సి	20) సి	29) సి	38) బి	47) సి
5) డి	13) డి	21) ఎ	30) సి	39) బి	48) బి
6) బి	14) ఎ	22) బి	31) బి	40) ఎ	49) సి
7) సి	15) సి	23) ఎ	32) సి	41) సి	50) సి
8) బి	16) సి	24) డి	33) సి	42) సి	

అడ్మిషన్స్



బార్క్

బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్(బార్క్) - **డిప్లొమా** కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. ఇది ఏడాది వ్యవధి గల పోస్ట్ ఎమ్మెస్సీ ప్రోగ్రామ్.
విభాగం: రేడియోలాజికల్ ఫిజిక్స్
సీట్లు: 30(నాన్ స్పాన్సర్డ్ 25 కాగా స్పాన్సర్డ్ 5)
అర్హత: 60 శాతం మార్కులతో పీజీ(ఫిజిక్స్) ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: 26 ఏళ్లు మించరాదు
స్టయిపెండ్: నాన్ స్పాన్సర్డ్ అభ్యర్థులకు నెలకు రూ.9,300 ఇస్తారు
ఎంపిక: కామన్ ఎంట్రెన్స్ టెస్ట్, ఇంటర్వ్యూ ద్వారా
కామన్ ఎంట్రెన్స్ టెస్ట్: సెప్టెంబరు 3
ఇంటర్వ్యూ: సెప్టెంబరు 4 నుంచి 6 వరకు
పరీక్ష కేంద్రం & ఇంటర్వ్యూ వేదిక: New Training School Complex, Anushakti nagar, BARC, Trombay, Mumbai- 400094
అడ్మిషన్ ఫీజు: రూ.3000 **దరఖాస్తు ఫీజు:** రూ.200
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 21
వెబ్‌సైట్: recruit.barc.gov.in

క్యాట్ 2017

దేశంలోని పలు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం) & ఇతర మేనేజ్‌మెంట్ సంస్థల్లో ప్రవేశానికి ఉద్దేశించిన **కామన్ అడ్మిషన్ టెస్ట్** (క్యాట్) 2017కు ప్రకటన విడుదలయింది.
అర్హత: ఏదేని డిగ్రీ ఉత్తీర్ణులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.
క్యాట్ 2017 స్కోర్ వ్యాలిడిటీ: 2018 డిసెంబరు 31 వరకు
అభ్యర్థుల ఎంపిక: షార్ట్ లిస్ట్, రిటెన్ ఎబిలిటీ టెస్ట్, గ్రూప్ డిస్కషన్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
క్యాట్ 2017 జరుగు తేదీ: నవంబరు 26న
అడ్మిట్ కార్డ్ డౌన్‌లోడింగ్: అక్టోబరు 18 నుంచి
దరఖాస్తు ఫీజు: రూ.1800(ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులకు రూ.900)
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం ప్రారంభం: ఆగస్టు 9 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 20
వెబ్‌సైట్: www.iimcat.ac.in

JOBS ఉద్యోగాలు

విశాఖ వైద్య విధాన పరిషత్

విశాఖపట్నంలోని ఏపీ వైద్య విధాన పరిషత్ - సంబంధిత ఆసుపత్రుల్లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 35
పోస్టులు - ఖాళీలు: గైనకాలజిస్ట్ 3, అనెస్థటిస్ట్ 5, పీడియాట్రీషియన్ 6, స్టాఫ్ నర్స్ 21
అర్హత: ఎంబిబిఎస్ ఉత్తీర్ణత + సంబంధిత విభాగంలో పీజీ పూర్తిచేసి ఉండాలి. నర్స్ పోస్టులకు ఇంటర్ + డిప్లొమా(జనరల్ నర్సింగ్/ మిడ్ వైఫరీ) పూర్తిచేసి ఉండాలి.
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 5
చిరునామా: District Coordinator of Hospital Services, Peda Waltair, Opp. Govt. ENT Hospital, Dt. Cold Chain Complex Building, Visakhapatnam.

ఎన్ఐఆర్‌డిపిఆర్

హైదరాబాద్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ & పంచాయితీ రాజ్ (ఎన్ఐఆర్‌డిపిఆర్)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
జాయింట్ డైరెక్టర్
విభాగం: ట్రైనింగ్ & డెవలప్‌మెంట్
అసిస్టెంట్ డైరెక్టర్ **ఖాళీలు:** 2
విభాగం: మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం
ప్రాజెక్ట్ ఆఫీసర్ **ఖాళీలు:** 5
విభాగం: మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం
దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 12
వెబ్‌సైట్: www.nird.org.in, www.ddugky.info

లక్ష్యం పూర్తయిన గ్రామాల్లో మొక్కల పరిశీలన



తాడ్‌బిలోలిలో మొక్కలను పరిశీలిస్తున్న థర్డ్ పార్టీ విద్యార్థులు

రెంజల్: కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామాల్లో సోమవారం నిజామాబాద్ గిరిరాజ్ డిగ్రీ కళాశాల విద్యార్థులు థర్డ్ పార్టీ విచారణ జరిపారు. రెంజల్ మండలంలోని తాడ్‌బిలోలి, రెంజల్, నీలా, కందకుర్తి, దూపల్లి, సాటాపూర్, వీరన్నగుట్ట, కళ్యాపూర్, బాగేపల్లి, బోర్గాం, కూనేపల్లి గ్రామాల్లో ఇప్పటివరకు నాటిన 40 వేల మొక్కలు ఉన్నాయా? అందులో ఎన్ని మొక్కలు చనిపోయాయి? ఎన్ని మొక్కలు బతికి ఉన్నాయి? ఇంకా ఎక్కడైనా మొక్కలను వదిలేసి ఉంచారా? తదితర విషయాలపై డిగ్రీ ఫైనలియర్ విద్యార్థులు క్షుణ్ణంగా పరిశీలించారు. జిల్లాలో రెంజల్ మండలంలో ప్రతి గ్రామంలో 40వేల మొక్కలను నాటినట్లు కలెక్టర్‌కు నివేదిక అందడంతో కలెక్టర్ విద్యార్థులతో విచారణ జరిపించారు. రెండు రోజుల పాటు ఈ మొక్కల పరిశీలన జరుగుతుందని వారీ సందర్భంగా తెలిపారు. పదిశాతం మేర మొక్కలు ఎండినవి ఉన్నాయని, కొన్నిచోట్ల నాటకుండా వదిలిపెట్టిన మొక్కల ఆనవాళ్లున్నాయని వారు పేర్కొన్నారు. ఆగస్టు 2వ తేదీన కలెక్టర్‌కు నివేదికను స్వయంగా అందజేస్తామని విద్యార్థులు తెలిపారు.

'ప్రతీ ఆడపిల్లకు కేజీ టు పీజీ ఉచిత విద్యనందించాలి'

పెద్దబజార్: ప్రతి ఆడపిల్లకు కేజీ నుంచి పీజీ వరకు వరకు ఉచిత విద్యనందించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పల్లె గంగారెడ్డి కోరారు. స్థానిక ప్రగతినగర్‌లోని బీజేపీ కార్యాలయంలో సోమవారం విలేకరులతో మాట్లాడుతూ, ప్రధాని మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు సంబంధించి అనేక సం క్షేమ కార్యక్రమాలు ప్రవేశపెడుతున్నారన్నారు. దేశంలో రోజురోజుకూ ఆడపిల్లల సంఖ్య తగ్గిపోతుందని, ఇది దేశానికి మంచిదికాదనే ఆలోచనతో బేటీ బచావో, బేటీ పడావో అనే కార్యక్రమాన్ని తీసుకువచ్చారని పేర్కొన్నారు. ఇంకా అనేకమైన పథకాలు మహిళలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయన్నారు.

బీజేపీ మహిళా మోర్చా నూతన కార్యవర్గం

బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలిగా కల్పన ఠాకూర్, ఉపాధ్యక్షులుగా లావణ్య, శ్యామల, భాగ్యలక్ష్మి, ప్రధాన కార్యదర్శులుగా రచన, శిరీష, కార్యదర్శులుగా పుష్ప, లక్ష్మీబాయి ఏకగ్రీవంగా నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో సుగుణ, గీతారెడ్డి, నాంచారి శైలజ, శోభ, వరలక్ష్మి, పంతులు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పదిహేనేళ్లలోపు వారందరికీ మీజిల్స్ రూబెల్లా టీకాలు వేయించాలి



అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్

● **కలెక్టర్ యోగితారాణా ఆదేశం**

నిజామాబాద్ అర్బన్: మీజిల్స్ రూబెల్లా టీకాలను తొమ్మిది నెలల నుంచి 15 సంవత్సరాల్లోపు చిన్నారులందరికీ తప్పక వేయించాలని కలెక్టర్ యోగితారాణా ఆదేశించారు. తన ఛాంబర్‌లో సోమవారం మీజిల్స్ రూబెల్లా టీకాల ఏర్పాటుపై కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో అంగన్‌వాడీ కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి ఈ టీకాలపై అందరికీ అవగాహన కల్పించాలన్నారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పిల్లల తల్లిదండ్రులకు టీకా ప్రాధాన్యతను వివరించాలని సూచించారు. జిల్లా విద్యాశాఖాధికారి ప్రైవేటు పాఠశాలలను సన్నద్ధం చేయాలన్నారు. పిల్లలు ఆరోగ్యంగా ఉంటేనే వ్యాక్సినేషన్ చేయించాలని, జిల్లాలో ఆగస్టు 17వ తేదీన ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. రూబెల్లా నుంచి చిన్నారులకు రక్షణ కల్పించేందుకు టీకాను వేయిస్తున్నామని పేర్కొన్నారు. దేశంలో చాలామంది చిన్నారులు తట్టు వ్యాధి కారణంగా మరణిస్తున్నారని, మీజిల్స్ కారణంగా అతిసారం, నిమోనియా, నోటిపూత, చెవి ఇన్ఫెక్షన్ తదితర వ్యాధులు సంభవించే అవకాశముందన్నారు. ముందు జాగ్రత్త చర్యగా పిల్లలందరికీ టీకాలను తప్పకవేయించాలని, అందుకు జిల్లా యంత్రాంగం తగు ఏర్పాట్లుచేస్తుందన్నారు. గ్రామాల్లో కార్యదర్శులు చొరవ తీసుకుని ఈ కార్యక్రమం విజయవంతమయ్యేలా చూడాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో డీఎంహెచ్‌వో వెంకట్, డీఈవో నాంపల్లి రాజేష్, డీపీవో కృష్ణమూర్తి, యునిసెఫ్ ప్రతినిధి సరోజరాణి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

● **కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి**

జిల్లాలో ఆగస్టు 17న నిర్వహించనున్న మీజిల్స్ రూబెల్లా వ్యాక్సినైజేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డీఎంహెచ్‌వో వెంకట్, డబ్ల్యుహెచ్‌వో చేతన్, యునిసెఫ్ ప్రతినిధి సరోజరాణి కోరారు. సోమవారం ప్రగతిభవన్‌లో మైనార్టీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మీజిల్స్ రూబెల్లాపై అవగాహనా సదస్సు నిర్వహించారు. జ్వరంతో బాధపడుతున్న పిల్లలకు తగ్గిన తర్వాత వ్యాక్సినైజేషన్ చేయడం జరుగుతుందన్నారు. పిల్లల వైద్యుడు శ్రీశైలం మాట్లాడుతూ, ఆరు రాష్ట్రాల్లో ఈ కార్యక్రమం విజయవంతమైందని, ఎక్కడా ఎటువంటి సమస్యలు రాలేదన్నారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు, మైనార్టీ పాఠశాలల యాజమాన్యాలు పాల్గొన్నాయి.

వంద శాతం హరితహారం లక్ష్యం పూర్తికావాలి

మూడో విడత హరితహారంలో జిల్లాలోని 393 గ్రామ పంచాయతీల్లో మూడు రోజుల్లో వంద శాతం లక్ష్యం పూర్తిచేయాలని కలెక్టర్ యోగితారాణా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల అధికారులతో హరితహారం కార్యక్రమంపై సమీక్షించారు. ఎక్సైజ్, అటవీ శాఖ కలిసి ఐదులక్షల ఈతమొక్కలు నాటాలన్నారు. పంచాయతీరాజ్ శాఖకు ఇచ్చిన లక్ష్యాన్ని త్వరగా పూర్తిచేయాలన్నారు. మొక్కలు అందుబాటులో లేనివారు 25 కిలోమీటర్ల లోపు దూరమున్న మండలం నుంచి తెచ్చుకోవాలన్నారు. నాటిన మొక్కల వివరాలను ఎప్పటికప్పుడు కంప్యూటర్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. బాల్కొండలో 84 శాతం, ఎడపల్లిలో 75 శాతం, డిచ్‌పల్లిలో 83 శాతం లక్ష్యాన్ని పూర్తిచేశాయని కలెక్టర్ అభినందించారు. బోధన్‌లో 86 శాతం ఫిజికల్ రిపోర్ట్ ప్రకారం పూర్తిచేసినా, ఆన్‌లైన్ ఇంకా పూర్తి చేయలేదన్నారు. కెనాల్స్ వెంబడి, అటవీ ప్రాంతాల్లో మొక్కలు నాటాలన్నారు. నాటిన మొక్కలకు ట్రాక్టర్ల ద్వారా నీరు పోయించి, వాచ్ అండ్ వాచ్‌ను ఏర్పాటుచేయాలన్నారు. నందిపేట, మోర్తాడ్, వేల్పూర్, వర్ని, మాక్లూర్, రెంజల్, సిరికొండ మండలాలు వెనుకబడివున్నాయని, వేగవంతం చేయాలన్నారు. ఇకనుంచి బ్యాంకుల ద్వారా ఈజీఎస్ డబ్బులు చెల్లిస్తామని, బ్యాంకు ఖాతాలకు ఆధార్ లింక్ చేసుకోవాలన్నారు. బ్యాంక్ ఖాతా లేని వారు ఖాతాలు తీసుకోవాలన్నారు. డీఎఫ్‌వో ప్రసాద్, అధికారులు పాల్గొన్నారు.

కంపుకొడుతున్న ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి

● వేతనాలందక పారిశుధ్య కార్మికుల ధర్నా ● ఆసుపత్రిలో పేరుకుపోతున్న చెత్త, చెదారం ● ఇక్కట్లు పడుతున్న రోగులు, వారి బంధువులు



పెద్దాసుపత్రిలో నిండిన చెత్తడబ్బాలు

పెద్దబజార్: నగరంలోని 300 పడకల ప్రభుత్వ పెద్దాసుపత్రిలో సమస్యలు తిష్టవేశాయి. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి నిత్యం వేలాదిమంది వైద్యసేవల నిమిత్తం వస్తుంటారు. కోట్లాది రూపాయలు వెచ్చించి నిరుపేదలకు కార్పొరేట్ వైద్యమందించాలన్న ప్రభుత్వ ఆలోచనా విధానాలకు అధికారులు విఘాతం కల్గిస్తున్నారు. స్థానికంగా నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో వారు పూర్తిగా నిర్లక్ష్యాన్ని కనబరుస్తున్నారు. ఆసుపత్రిని పూర్తి పరిశుభ్రంగా ఉంచాల్సిన కార్మికుల వేతన సమస్యను పట్టించుకోకపోవడంతో ఈ సమస్య జఠిలంగా మారింది. ఫలితంగా 80మంది పారిశుధ్య కార్మికులు తమ విధులను బహిష్కరించి నిరసన చేపట్టారు. దీంతో ఆసుపత్రిలో శుభ్రత లేక దుర్వాసన వెదజల్లుతోంది. ప్రస్తుతం ఆసుపత్రికి వచ్చే రోగులు ముక్కు మూసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. వార్డుల్లోనూ పరిస్థితి అత్యంత దయనీయంగానుంది. ఆసుపత్రి పర్యవేక్షకులు తమకేమీ పట్టనట్లు వ్యవహరించడంపై కార్మికులు మండిపడుతున్నారు. వేతనాలకు సంబంధించిన నిధులు డీఎంఈ ద్వారా విడుదలైనా కాంట్రాక్టర్ చెల్లించకుండా తాత్సారం చేస్తున్నారని కార్మికులు మండిపడుతున్నారు. ప్రభుత్వం నుంచి విడుదలైన నిధులను తమకు రావాల్సిన నాలుగు నెలల వేతన రూపంలో చెల్లించే వరకు విధుల్లో చేరేదిలేదని కార్మికులు హెచ్చరించారు. ఇక ఆసుపత్రిలో పరిశుభ్రత చూసేవారులేక రోగులు, వారి బంధువులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. రోగాలను నయం చేసుకునేందుకు వస్తే దుర్వాసన కారణంగా కొత్త రోగాలు సంక్రమించే పరిస్థితివుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కలెక్టర్ డాక్టర్ యోగితారాణా తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించాలని, ఆసుపత్రికి వచ్చే రోగులు అపరిశుభ్రతతో ఎదుర్కొంటున్న కష్టాలను తొలగింపజేయాలని కోరుతున్నారు.

రెండు, మూడు రోజుల్లో వేతనాలు చెల్లిస్తాం

పారిశుధ్య కార్మికులకు గత నాలుగు నెలల నుంచి వేతనాలు చెల్లించడంలేదు. సోమవారం వేతనాల బిల్లు వచ్చింది. రెండు, మూడు రోజుల్లోగా కార్మికులకు వేతనాలు అందించేలా చర్యలు తీసుకుంటున్నాం. ఆసుపత్రిలో ఇంకేమైనా సమస్యలుంటే వెంటనే పరిష్కరిస్తాం.

డాక్టర్ రాములు,
సూపరింటెండెంట్,
ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి

'సేవాభావంతో వైద్యం అందించాలి'

ఎల్లారెడ్డి టౌన్: వైద్యులు రోగులకు సేవాభావంతో వైద్యమందించాలని కామారెడ్డి కలెక్టర్ సత్యనారాయణ అన్నారు. ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో స్వచ్ఛంద ఆరోగ్య నేస్తం కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లాగానే ప్రభుత్వ ఆసుపత్రుల్లోనూ హెల్ప్‌డెస్క్ ఏర్పాటుకు పదవీ విరమణ వైద్యులు ముందుకురావడంతో, వారితో స్వచ్ఛంద ఆరోగ్యనేస్తం ఏర్పాటుచేశామన్నారు. డీసీహెచ్‌ఎస్ అజయ్‌కుమార్, ఆర్డీవో దేవేందర్‌రెడ్డి, ఎంపీపీ నక్క గంగాధర్, ఏఎంసీ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, ఆసుపత్రి సూపరింటెండెంట్ రవీంద్రమోహన్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

వాసవీ వనితా క్లబ్ వినాయక్‌నగర్‌కు స్టార్ ప్రెసిడెంట్ అవార్డు

ఇందూరు: వాసవీ వనితా క్లబ్ ఆఫ్ వినాయక్‌నగర్ ద్వారా సేవలందిస్తున్న అధ్యక్షురాలు భాగ్యలక్ష్మిని స్టార్ ప్రెసిడెంట్ అవార్డు వరించింది. ఉత్తమ సేవల అందించిన విభాగంలో స్టార్ ప్రెసిడెంట్‌గా ఎంపిక చేశారు. సోమవారం బేంగళూరులో జరిగిన వాసవీ మీడ్ కాన్ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ అధ్యక్షులు అది కేశవన్ చేతుల మీదుగా భాగ్యలక్ష్మీ ఉత్తమ అధ్యక్షురాలుగా అవార్డును అందుకున్నారు. అవార్డు అందుకున్న అమెను పలువురు సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు రమేష్, బాలనర్సింలు, మనోజ్ వనిత క్లబ్‌ల అధ్యక్షురాళ్లు తదితరులు పాల్గొన్నారు.

హరిత తెలంగాణ నిర్మాణంలో ప్రజలు భాగస్వాములు కావాలి

◆ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్‌గుప్త ◆ 15వ డివిజన్‌లో హరితహారం కార్యక్రమం



మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే



మొక్కలు నాటుతున్న మేయర్

ఇందూరు: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమంలో ప్రజలందరు భాగస్వాములై హరిత తెలంగాణ నిర్మాణం చేద్దామని అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్‌గుప్త అన్నారు. సోమవారం నగరంలోని 15వ డివిజన్ పరిధిలోని షిర్డీ సాయినగర్ కాలనిలోని మున్సిపల్ పార్కులో హరితహారం కార్యక్రమం నిర్వహించారు. నగర మేయర్ ఆకుల సుజాత శ్రీశైలంతో కలిసి ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్త పార్కులో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అటవీశాఖ వద్ద అవసరమైనన్ని మొక్కలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రతీఒక్కరు సీఎం కేసీఆర్ చేపట్టి హరితయజ్ఞంలో పాల్గొని విరివిగా మొక్కలు నాటాలన్నారు. మొక్కలు పెరిగి చెట్లుగా మారి భావి తరాలకు ఉపయోగపడతాయన్నారు. బంగారు తెలంగాణ నిర్మాణంతో పాటు హరిత తెలంగాణ లక్ష్యంగా ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమిషనర్ నాగేశ్వర్, ఏఈలు, సానిటరీ ఇన్‌స్పెక్టర్‌లు, కార్పోరేటర్‌లు పోతుల పురుషోత్తం, సిర్ప సువర్ణ, మురళి, డివిజన్ అభివృద్ధి కమిటి నాయకులు బాల్‌రెడ్డి, మధుసూధన్‌రెడ్డి, తోట గోపాల్, మహిళ సంఘాల సభ్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

హరిత నగరంగా తీర్చిదిద్దుదాం..

- స్టేడియంలో మొక్కలు నాటిన మేయర్

ఇందూరు: ప్రభుత్వం చేపట్టిన హరితహారం కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా భాగస్వాములై ఇందూరును హరిత నగరంగా తీర్చిదిద్దుదామని నగర మేయర్ ఆకుల సుజాత శ్రీశైలం అన్నారు. సోమవారం హరితహారం కార్యక్రమంలో భాగంగా నగర శివారులోని నాగారం రాజరాం స్టేడియంలో ఒలంపిక్ సంఘం అధ్యక్షుడు గడీల రాములు ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితిగా విచ్చేసిన నగర మేయర్ మైధానంలో క్రీడాకారులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ హరిత తెలంగాణ నిర్మాణాన్ని యజ్ఞంలా చేపడుతున్నారన్నారు. మొక్కల పెంపకంతోనే వర్షాలు విరివిగా కురుస్తాయన్నారు. ప్రతీ ఒక్కరు రెండు మొక్కలు నాటి సంరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారిణి యేండల సౌందర్య, డీఎస్‌డీవో, ఐదో పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌వో, ఎస్‌ఐ, ఎన్‌సీసీ క్యాడెట్‌లు, క్రీడాకారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

22 మంది ఉత్తమ డ్రైవర్లకు సన్మానం

◆ 29వ ప్రమాద రహిత వారోత్సవాలు ◆ హాజరైన నిజామాబాద్ ఏసీపీ ఆనంద్‌కుమార్



ఉత్తమ డ్రైవర్లను సన్మానిస్తున్న అధికారులు

సుభాష్‌నగర్: ఆర్టీసీని ప్రజలు నమ్ముతున్నారు. అందుకే ఆర్టీసీ సంస్థ దేశంలోనే ప్రథమ స్థానంలో ఉంది. సుశిక్షుతులైన డ్రైవర్లు ఆర్టీసీలో పనిచేస్తున్నారని నిజామాబాద్ ఏసీపీ ఆనంద్‌కుమార్ అన్నారు. నగరంలోని డిపో-2లో జరిగిన 29వ ప్రమాద రహిత వారోత్సవాలకు ముఖ్యఅతిథిగా ఏసీపీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైవర్లు బస్సులను జగ్రత్తగా నడుపుతున్నారంటే వారి వెనక సిబ్బంది ఉన్నారని అన్నారు. నిజామాబాద్ వచ్చిన తర్వాత చాలా వరకు ప్రమాదాలు తగ్గాయన్నారు. డ్రైవర్లు ప్రతీ రోజు ఏదో ఒకటి నేర్చుకోవాలని కోరారు. మద్యం తాగి వాహనాలు నడపరాదని అన్నారు. ప్రమాదరహితంగా బస్సులు నడపాలని కోరారు. పరిస్థితులను బట్టి డ్రైవింగ్‌లో మార్పులు చేస్తూ డ్రైవింగ్ చేయాలని అన్నారు. అతి జాగ్రత్తగా బస్సులు నడిపితేనే ప్రమాదాలు కావని రీజియన్ మేనేజర్ ఖుస్రోషాఖాన్ అన్నారు. మానవ తప్పిదాల వల్లనే ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. ఆర్టీసీ ప్రమాదాల ద్వారా ప్రమాద బాధిత కుటుంబాలకు 4 కోట్లు చెల్లించిందని తెలంగాణ వ్యాప్తంగా 15 రీజియన్‌లలో సుమారు రూ.60 కోట్లు ఖర్చు చేసి ఉంటుందని ఇది జరగకుండా చూస్తే రూ.60 కోట్లు మనఖాతాలో జమ అవుతాయని అ న్నారు. అందరు కృషి చేస్తేనే ఆర్టీసీని ప్రమాదరహితంగా చేయవచ్చని అన్నారు. అనంతరం నిజామాబాద్ రీజియన్‌లోని 22మంది ఉత్తమ డ్రైవర్లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీటీఎం హెచ్‌వోడీ రవీందర్, ఏవీఎం. సాయిప్రసాద్, డిపో మేనేజర్‌లు, ఆనంద్, సాయన్న, వందేమాతం శ్రీనివాస్, మాక్లూర్ శేఖర్, సంజీవ్, నర్సయ్య, జీకే రావు, సాయిలు, రాజయ్య, ఎంఆర్ రావు, దశరథ్, మహాదేవ్, బాలరాజు, హక్, ఎన్‌ఏ. కుమార్. హంజద్, యూనియన్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

శివాలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు

నిజామాబాద్ కల్చరల్: నగరంలోని శివాలయాల్లో శ్రావణ సోమవారాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అన్నపూజలు జరిగాయి. ఉదయం నుంచే భక్తులు శ్రావణమాస అభిషేకాలు నిర్వహించారు. నగరంలోని ప్రధాన దేవాలయాలు అయిన నీలకంఠేశ్వర ఆలయం, శంభులింగేశ్వర ఆలయం, ఉమా మహేశ్వర ఆలయం, రాణాగల్లిలోని నగరేశ్వర ఆలయం, మనోకామేశ్వర ఆలయం, గంజ్‌లోని ప్రాచీన రాజాస్థాని హనుమాన్, ఓంకారేశ్వర ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిగాయి.

భీమేశ్వర ఆలయంలో రుద్రాభిషేకం

గాయత్రీనగర్‌లో గల అతి పురాతనమైన భీమరాయ సహిత శివ పంచాయతన దేవస్థానంలో కొలువై ఉన్న శివుడికి రుద్రాభిషేకాన్ని నిర్వహించారు. వేద పండితులు హరిష్‌జోషి, వేద మంత్రోచ్చరణలు చేయగా భక్తులు అభిషేకాన్ని, బిల్వార్చనను వైభవంగా చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ దాత నందన్‌రెడ్డి, నాగరాజు, రవి పాల్గొన్నారు.

ఉమామహేశ్వర ఆలయంలో..

శ్రద్ధానంద్ గంజ్‌లో గల ఉమామహేశ్వర ఆలయంలో ఉదయం శివలింగానికి క్రిష్ణ ప్రసాద్‌శర్మ ప్రత్యేక అభిషేకాన్ని నిర్వహించారు. శివలింగానికి ఉదయం ప్రారంభమైన అభిషేకాలు మధ్యాహ్నం వరకు సాగాయి. అనంతరం ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.



రాస్తారోకో చేస్తున్న విద్యార్థులు

కలెక్టరేట్ ఎదుట హాస్టల్ విద్యార్థుల రాస్తారోకో

నిజామాబాద్ అర్బన్: జిల్లా కేంద్రంలోని ఎస్టీ బాలుర కళాశాల వసతి గృహంలో కనీస వసతులు లేక ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థులు సోమవారం హాస్టల్ నుంచి ర్యాలీగా కలెక్టరేట్‌కు వచ్చారు. కలెక్టరేట్ ఎదుట రోడ్డుపై భైఠాయించారు. టీవీ యూవీ, జీవీఎస్, టీజీవీపీ , బివిఎస్ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యార్థులు కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. హాస్టల్ వార్డెన్ ఇష్టారీతిన వ్యవహరిస్తూ మెనూ ప్రకారం భోజనం పెట్టడంలేదని జిల్లా అధికారులకు ఫిర్యాదు చేస్తే అధికారులు వచ్చిన మరుసటి రోజు నుంచి వార్డెన్ సెలవులో ఉన్నాడని తాము ఇలా రోడ్డుపైకి రావాల్సిన పరిస్థితి ఉందని తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టివియూవి జిల్లా అధ్యక్షుడు లాల్‌సింగ్, నాయకులు నరేష్, ప్రేమ్, దత్తాద్రి, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల అరెస్టులకు నిరసనగా రాస్తారోకో



రైల్వే కమాన్ వద్ద రాస్తారోకో చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

నిజామాబాద్ అర్బన్: ఛలో సిరిసిల్ల కార్యక్రమానికి వెళ్తున్న జిల్లా కాంగ్రెస్ నాయకుల అక్రమ అరెస్టులకు నిరసనగా జిల్లా కేంద్రంలో సేవాదళ్ అధ్యక్షుడు సృజన్ ఆధ్వర్యంలో రైల్వేకమాన్ వద్ద రాస్తారోకో నిర్వహించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సుమారు అరగంట పాటు ట్రాఫిక్ స్తంభించింది. ఈ సందర్భంగా సృజన్ మాటాడుతూ శాంతియుతంగా సభ నిర్వహిస్తామన్న ప్రభుత్వం నిరంకుశంగా అనుమతి ఇవ్వకపోవడం దారుణమన్నారు. దళితులకు ఎన్నో పథకాలు చేస్తామని చెబుతూనే దళితులపై టీఆర్ఎస్ ప్రభుత్వం దాడులు చేస్తుందన్నారు. దళితులపై జరుగుతున్న దాడులకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ ఛలో సిరిసిల్ల కార్యక్రమాన్ని నిర్వహిస్తే ప్రభుత్వం అప్రజాస్వామికంగా అరెస్టులు చేయడం దారుణమన్నారు. అరెస్టు చేసిన కాంగ్రెస్ నాయకులను వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాస్తారోకో చేస్తున్న బీసీ సెల్ నగర అధ్యక్షుడు నాగరాజు, ఎస్టీ సెల్ నగర అధ్యక్షుడు సుభాష్ జాదవ్, యూత్ కాంగ్రెస్ నాయకులు విక్కీ యాదవ్, నర్సింగ్‌రావు, కేశ మహేష్‌లను పోలీసులు అరెస్టు చేశారు.

నగరంలో కాంగ్రెస్ నేతల అరెస్ట్

నిజామాబాద్ అర్బన్: సిరిసిల్ల జిల్లా నేరేళ్ల గ్రామంలో దళితులపై పోలీసుల దౌర్జన్యానికి నిరసనగా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఛలో సిరిసిల్లకు కాంగ్రెస్ నాయకులు వెళ్లకుండా సోమవారం ఉదయం నగరంలో పలువురు పార్టీ నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. జిల్లా కేంద్రంలోని నాలుగో టౌన్ పోలీసులు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు తాహెర్‌బిన్ హుందాన్‌తో పాటు నేతలు రత్నాకర్, అంతిరెడ్డి రాజారెడ్డి, శేఖర్‌గౌడ్, ఉప్పుసంతోష్ తదితరులను అరెస్టు చేశారు. నగరంలోని మూడవ టౌన్ పోలీసులు నగర అధ్యక్షుడు కేశవేణు, జిల్లా పార్టీ కోశాధికారి మీసాల సుధాకర్‌రావును ఉదయం 5గంటలకే అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌లో ఉంచారు. నగరంలోని రెండవ టౌన్ పోలీసులు యూత్ కాంగ్రెస్ నాయకులు బంటు రాము, బొబ్బిలి రామకృష్ణ, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు విపుల్‌గౌడ్‌లను అరెస్టు చేశారు. ఒకటో టౌన్ పోలీసులు నగర మైనార్టీ అధ్యక్షులు ఇర్ఫాన్‌ను అరెస్టు చేశారు. ఐదో టౌన్ పోలీసులు జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు సుమీర్ హైమద్‌లను అరెస్టు చేశారు.



అరెస్టయిన కాంగ్రెస్ నాయకులు

ఆంధ్రజ్యోతి
16
నిజామాబాద్ రూరల్
నిజామాబాద్ । మంగళవారం 1 ఆగస్టు 2017

మల్కాపూర్‌లో రైతుల ఆందోళన

నిజామాబాద్ రూరల్: మండలంలోని గుండారం గ్రామ పంచాయతీ పరిధిలో నుంచి మల్కాపూర్(ఏ) గ్రామం వరకు పంట పొలాల్లో రోడ్డు వేయడాన్ని నిరసిస్తూ ఆందోళనకు దిగారు. సోమవారం మల్కాపూర్ (ఏ) రైతులు తమ పంటపోలాల్లో నుంచి రోడ్లను వేస్తున్నారని దాంతో విలువైన తమ భూములు కోల్పోతున్నామని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామ పరిసరాల్లోని గోదాములకు వెళ్లేందుకు అనువుగా రోడ్లు వేస్తున్నారని ఆరోపించారు. వెంటనే రెవెన్యూ,పోలీసులు జోక్యం చేసుకోవాలని వారు కోరారు. రోడ్డు వేయడం ఆపకపోతే ఆందోళన తీవ్రతరం చేస్తారని వారు హెచ్చరించారు. ఈ ఆందోళనలో మల్కాపూర్ గ్రామ రైతులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ అందె జీవన్‌రావు

జ్ఞాపక శక్తిని పెంపొందించుకోవాలి

◆ గురుకుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ అందె జీవన్‌రావ్

డిచ్‌పల్లి: గురుకుల పాఠశాలలో విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థినులు జ్ఞాపక శక్తిని మరింత పెంపొందించుకునేందుకు మెమోరీ మేనేజ్‌మెంట్ ఎంతో అవసరమని గురుకుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ అందె జీవన్‌రావు అన్నారు. మండలంలోని ధర్మారం(బి) గురుకుల పాఠశాలలో సోమవారం జ్ఞాపక శక్తిపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువులో వాస్తు ప్రాముఖ్యతను తెలియజేశారు. ఏకాగ్రత ద్వారా మెదడుకు తగిన ఇందనాన్ని ఆహారం ద్వారా అందజేయడం వల్ల మెదడు చురుకుగా పనిచేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు చింతల గంగాదాస్, బిల్ల సాయిబాబా, శ్రీనివాస్‌రావు, నేతాజి, వివిధ పాఠశాలల ప్రిన్సిపాళ్లు, విద్యార్థినులు పాల్గొన్నారు.

రిజిస్ట్రార్‌కు సన్మానం

డిచ్‌పల్లి: తెలంగాణ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ విద్యావర్ధినిని సోమవారం రిజిస్ట్రార్ చాంబర్‌లో బోటనీ అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమెకు మిఠాయిలు తినిపించి అభినందనలు తెలిపారు. తమ ప్రొఫెసర్ రిజిస్ట్రార్ స్థాయికి ఎదగడం ఎంతో ఆనందంగా ఉందని అధ్యాపకులు, విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు.

ప్రజాప్రతినిధులంటే ఎంతో గౌరవం: ఎమ్మెల్సీ భూపతిరెడ్డి

డిచ్‌పల్లి: గడిచిన ఏడాదిన్నరకాలంలో రూరల్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే బాజీరెడ్డి గోవర్దన్ ఒత్తిళ్ల కారణంగా తనవద్దకు స్థానిక సంస్థల ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు తన వద్దకు నిధుల కోసం రాలేదని వస్తే తప్పక నిధులు ఇవ్వడానికి సిద్ధం అని ఎమ్మెల్సీ భూపతిరెడ్డి అన్నారు. సోమవారం సాయంత్రం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటికే అడిగిన ప్రజాప్రతినిధులకు అభివృద్ధి పనుల కోసం నిధులు ఇచ్చానన్నారు. ప్రజాప్రతినిధులు ఎవరు నిధుల కోసం రాకుండా అడ్డుకున్నది ఎవరో తెలుసునని, నిధుల కోసం తన వద్దకు వస్తే ఇవ్వడానికి సిద్ధం అన్నారు. ఎమ్మెల్యే ఒత్తిళ్ల మేరకే తనపై ఎంపీపీలు, ఎంపీటీసీలు విమర్శలు చేస్తున్నారని వారిపై తనకు ఎంతో గౌరవం ఉందన్నారు.

'స్థానిక సంస్థలకు నిధులివ్వని ఎమ్మెల్సీ భూపతిరెడ్డి'

డిచ్‌పల్లి: ఎమ్మెల్సీ భూపతిరెడ్డి స్థానిక సంస్థల ఎన్నికల ద్వారా గెలు పొందిన ఎంపీటీసీ సభ్యులకు మాత్రం తన కోటా నుంచి చిల్లిగవ్వ నిధులు ఇవ్వలేదని రూరల్ నియోజకవర్గ అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్న ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌ను రాజకీయ స్వార్థంతో విమర్శలు చేయడం అర్థ రహితమని టీఆర్ఎస్ ఎంపీపీ దాసరి ఇందిర లక్ష్మీనర్సయ్య, ఎంపీటీసీ సభ్యులు పేర్కొన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల ద్వారా గెలుపొందిన ఎమ్మెల్సీ భూపతిరెడ్డి ఏనాడు కూడా ఎంపీటీసీ సభ్యులకు, ఎంపీపీలకు నిధులు ఇచ్చిన పాపాన పోలేదని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షుడు ముత్తెన్న, ఎంపీటీసీ సభ్యులు అమృతపూర్ సాయినాథ్, నల్లవెల్లి లక్ష్మి, ఒడ్డెం సవిత, గాండ్ల కూతురు సువర్ణ, షేక్ హుస్సేన్, టీఆర్ఎస్ పార్టీ ప్రతినిధులు శక్కరికొండ కృష్ణ, ఒడ్డెం నర్సయ్య, నల్లవెల్లి సాయిలు, నర్సింగ్‌రావు, శ్యామ్‌రావ్, అంజయ్య, యానంపల్లి నరహరి పాల్గొన్నారు.

'ఎమ్మెల్యేను విమర్శిస్తే సహించేది లేదు'

సిరికొండ: నియోజక వర్గ అభివృద్ధికి నిర్విరామంగా కృషి చేస్తున్న ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్దన్‌ను వివర్శిస్తే సహించబోమని సిరికొండ ఎంపీపీ బోయిడి మంజుల ప్రకాష్ ఎమ్మెల్సీని హెచ్చరించారు. సిరికొండ మండల ప్రజా పరిషత్ కార్యలయంలో సోమవారం సహచర ఎంపీటీసీ సభ్యులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎంపీపీ మంజుల మాట్లాడారు. సిరికొండలో మూడు ఎంపీటీసీలను గెలుచుకున్న టీఆర్ఎస్ పార్టీ మండలాన్ని కైవసం చేసుకోవడంలో ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్దన్ ప్రధానపాత్ర వహించారన్నారు. మండలాన్ని రూ.300 కోట్లతో అభివృద్ధి పనులు చేయిస్తున్న ఎమ్మెల్యేను ఎమ్మెల్సీ భూపతిరెడ్డి విమర్శిస్త పత్రికలకెక్కడం ఏ మాత్రం మంచిది కాదన్నారు. ఈ సమావేశంలో ఎంపీపీటీ సభ్యులు స్వప్న, ఉష, శీలా బాయి, పోషాగౌడ్, సంతోష్, లింగం, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోట రాజన్న, ఉపాధ్యక్షుడు ప్రకాష్, దేవదాస్, శ్రీనివాస్, శంకర్ పాల్గొన్నారు.

రోడ్డు వెడల్పు పనుల్లో తాగునీటి పైప్‌ల ధ్వంసం

◆ ఇబ్బందులు పడుతున్న పాఠశాల విద్యార్థులు



రోడ్డు వెడల్పుతో తెగిపోయిన తాగునీటి పైప్‌లైన్

డిచ్‌పల్లి: సుద్దపల్లి పాఠశా ల పరిధిలోని దేవ్‌పల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రోడ్డు వెడల్పు పైప్‌లైన్ నిర్మాణ పనుల ద్వారా విద్యార్థులకు తాగునీటిని అందించే పైప్ లు పూర్తిగా ధ్వంసం కావడంతో పాఠశాల విద్యా ర్థులు తాగునీటికోసం 10 రోజులుగా అల్లాడు తున్నారు. ఈ విషయాన్ని సర్పంచ్, ఎంపీటీసీ లకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీలక్ష్మీ వివరించినా పట్టించుకోవడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు 'ఆంధ్రజ్యోతి'తో వాపోయారు. జాతీయ రహదారి పక్కనే పాఠశాల ఉండడం, నీటి పైప్‌లు ధ్వంసం కావడంతో విద్యార్థులు జాతీయ రహదారులను దాటుతూ వ్యవసాయ బోర్ల నుంచి తాగునీటిని తెచ్చుకుంటూ దాహార్తిని తీర్చుకుంటున్నారని వాపోయారు. ఇప్పటికైనా అధికారులు విద్యార్థుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని తాగునీటి సమస్యలు పరిష్కరించే విధంగా చొరవ చూడాలని విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు కోరుతున్నారు.

విద్యార్థులచే హరిత రక్షణ దళం ఏర్పాటు చేయాలి: ఎంపీపీ గోపి

ధర్పల్లి: హరితహారం కార్యక్రమంలో భాగంగా నాటిన మొక్కలను రక్షించేందుకు విద్యార్థులచే హరిత రక్షణ దళంలను ఏర్పాటు చేయాలని ఎంపీపీ ఇమ్మడిగోపి సూచించారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో మండలంలో గల ఆయా పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులతో హరితహారంపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ప్రతీ విద్యార్థి పది మొక్కలను కాపాడే విధంగా చూడాలన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న హరితహారం కార్యక్రమంలో ప్రతీ ఒక్కరు భాగస్వాములై తమ వంతు సహకారాన్ని అందించి హరిత తెలంగాణకు తోడ్పడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గణపతి, ఎంఈవో అబ్బస్వామి పాల్గొన్నారు.

రామన్న పాదాల వద్ద జలాభిషేకం

ధర్పల్లి: హొన్నాజిపేట్ గ్రామ పంచాయతీ పరిధిలోని రామన్న పాదాల వద్ద సోమవారం సీతాయిపేట్ తండాకు చెందిన గిరిజనులు జలాభిషేకం నిర్వహించారు. తండా నుంచి పెద్దసంఖ్యలో రామన్న పాదాల వద్దకు ఊరేగింపుగా గిరిజనుల సంప్రదాయంతో మంగళహారతులు, డప్పు వాయిద్యాలతో తరలివెళ్లారు. దేవాలయం చుట్టూ జలాభిషేకం చేశారు. వర్షాలు పడాలని పూజలు చేశారు. దాదాపు 15 రోజుల గడుస్తున్నప్పటికీ వరణుడు కరుణించక పోవడంతో రైతులు నింగికేసి ఎదురుచూస్తున్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ శ్రీనివాస్ నాయక్, వసంత్ రావు, నాను, దరి, లక్ష్మణ్, సాయిరాం, దశరథ్, గిరిజన మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

'సదన్ చిన్నారులకు అండగా ఉంటాం'

డిచ్‌పల్లి: కలెక్టర్ యోగితారాణా ప్రత్యేక శ్రద్ధతో ఏర్పాటు చేసిన మానవతా సదన్ చిన్నారులకు తాము ఎప్పుడు అండగా ఉంటామని లయన్స్ క్లబ్ చైర్మన్ బాబురావు అన్నారు. సోమవారం సాయంత్రం డిచ్‌పల్లిలోని మానవతసదన్‌లో అనాథ చిన్నారుల నడుమ జన్మదిన వేడుకలు జరుపుకొన్నారు. ఆయన మాట్లాడుతూ సదన్ విద్యార్థులకు లయన్స్ క్లబ్ తోడుగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు రాజిరెడ్డి, లయన్స్ ప్రతినిధులు భాషా, చంద్రకాంత్, లక్ష్మి, కేర్‌టేకర్ రమేశ్ తదితరులు ఉన్నారు.

ఓటు హక్కు వజ్రాయుధం లాంటిది: ఆర్డీవో వినోద్‌కుమార్

డిచ్‌పల్లి: ఓటు అనే వజ్రాయుధంతో అవినీతిపరులను దూరం ఉంచే ఆస్కారం ఉంటుందని ప్రజాస్వామ్యంలో ఓటు అనే వజ్రాయుదంతో ప్రతీ ఒక్కరు ఓటు హక్కును సద్వినియోగం చేసుకొని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని ఆర్‌డీవో వినోద్‌కుమార్ అన్నారు. సోమవారం మండలంలోని ఇందల్వాయి పాఠశాలలో నిర్వహించిన అవగాహన సదస్సు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైన విద్యార్తులను చైతన్యవంతం చేశారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతీఒక్కరు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఓటును నమోదు చేసుకోని వారు మీసేవా కేంద్రంలో తమ దరఖాస్తులను చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సత్యనారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతీ విద్యార్థి ఓటు హక్కుపై అవగాహన కలిగిఉండాలి: ఆర్డీవో

సిరికొండ: ప్రతీ విద్యార్థి ఓటు హక్కు విషయంలో అవగాహన కల్గి ఉండాలని రెవెన్యూ డివిజనల్ అధికారి వినోద్‌కుమార్ సూచించారు. పెద్ద వాల్గోట్ హైస్కూల్లో సోమవారం విద్యార్థులకు ఓటు హక్కుపై ఆర్డీవో అవగాహన కల్పించారు. ప్రధానోపాధ్యాయురాలు శ్యామల కుమారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆర్డీవో మాట్లాడుతూ విద్యార్థులే రేపటి భావి భారత నిర్మాతలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వసంత చందర్, ఎంపీటీసీ సభ్యురాలు స్రవంతి శ్రీనివాస్, ఉప తహసీల్దార్ ఆనంద్, వీఆర్వో శ్యాం, ఉపాధ్యాయులు అల్లం ప్రభు, నీలవేణి, సుశాణి, సుధీర్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

మిట్టపల్లి పాఠశాలలో మొక్కలు నాటిన జాగృతి నాయకులు

డిచ్‌పల్లి: తెలంగాణకు హరితహారంలో భాగంగా మండలంలోని మిట్టపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తెలంగాణ జాగృతి రూరల్ కన్వీనర్ రాజేశ్వర్ రాజు ఆధ్వర్యంలో వంద మొక్కలు నాటారు. ఈ సందర్భంగా రాజేశ్వర్ రాజు మాట్లాడుతూ మొక్కలు నాటడం ఎంతముఖ్యమో వాటిని సంరక్షించడం అంతే ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మండల కో కన్వీనర్ బెడద భాస్కర్, కన్వీనర్ శ్రీనివాస్‌రావు, జాగృతి ప్రతినిధులు నవీన్, గణేష్, భూమన్న, సంతోష్, దశాగౌడ్, అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ కార్యకర్తల అరెస్ట్

◆ చలో సిరిసిల్ల కార్యక్రమాన్ని అడ్డుకున్న పోలీసులు

మోపాల్: సిరిసిల్ల జిల్లా నేరేళ్ల గ్రామంలో దళితులపై పోలీసుల దౌర్జన్యానికి నిరసనగా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన చలో సిరిసిల్లా కార్యక్రమానికి వెళ్తున్న మోపాల్ మండలం కాంగ్రెస్ కార్యకర్తలను సోమవారం మోపాల్ ఎస్సై సతీష్ అడ్డుకొని అరెస్టు చేశారు. పోలీసులు బలవంతంగా తమను అరెస్టు చేయడాన్ని కాంగ్రెస్ కార్యకర్తలు గణేష్, శ్రీనివాస్, సాయిలు మండిపడ్డారు. ప్రజాస్వామ్య పద్ధతిలో శాంతియుతంగా నేరేళ్ల ఘటనపై ఛలో సిరిసిల్ల కార్యక్రమాన్ని నిర్వహిస్తుంటే పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం దారుణమన్నారు.

సిరికొండ: చలో సిరిసిల్ల కార్యక్రమనాకి వెళ్తారని భావించిన పోలీస్‌లు సోమవారం ఉదయమే కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులను ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బాకారం రవి, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాదారి నర్సారెడ్డి, రాజేశ్వర్‌గౌడ్, రమేష్‌గౌడ్, సంతోష్, నిమ్మల పెద్దరాజన్న(పెద్దన్న), ఇజాప చిన్నారెడ్డి తదితరులను ఎస్సై ఉపేందర్‌రావు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. బాకారం రవి మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా కంటక ప్రభుత్వంగా మారిందని విమర్శించారు. పోలీసులు నేరేళ్లలో దళితులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించడం దారుణమన్నారు.

కాంగ్రెస్ నాయకుల అరెస్ట్

ధర్పల్లి: మండల కాంగ్రెస్ నాయకులను సోమవారం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సిరిసిల్లలో జరిగే బహిరంగ సభకు తరలివెళ్తున్న నాయకులను పోలీసులు రహదారి మధ్యలో గమనించి అదుపులోకి తీసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో సైతం ఇంత నిర్బంధాన్ని చూడలేదన్నారు. దళితులపై దాడులకు పాల్పడితే చూస్తూ ఊరుకోమన్నారు.


కాంగ్రెస్ కార్యకర్తలను అరెస్టు చేసిన మోపాల్ పోలీసులు

రాష్ట్రంలో అరాచక పాలన: కాంగ్రెస్ నేత నగేష్‌రెడ్డి

నిజామాబాద్ రూరల్: సీఎం కేసీఆర్ రాష్ట్రంలో అరాచక పాలన సాగిస్తున్నారని కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నగేష్‌రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ అధిష్టానం పిలుపుతో 'ఛలో సిరిసిల్లా'కు వెళ్లడానికి సిద్ధమైన కాంగ్రెస్ నేతలను రూరల్ పోలీసులు సోమవారం తెల్లవారుజామున అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించి మధ్యాహ్నాం తర్వాత సొంత పూచీకత్తుపై వదలివేసినట్లు రూరల్ ఎస్‌హెచ్‌వో ఇందూరు జగదీష్ తెలిపారు. సీఎం కేసీఆర్ అరాచక పాలన సాగిస్తూ ప్రతిపక్షాలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాడన్నారు. పోలీసు స్టేషన్‌కు తరలించినవారిలో నగేష్‌రెడ్డితో పాటు కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఎల్లన్న, సర్పంచ్ భోజన్న, గూపన్‌పల్లి, ఖానాపూర్ కాంగ్రెస్ నేతలున్నారు.

హలో..హలో.. బోధన్ అధికారుల ఫోన్ నెంబర్లు

సబ్‌కలెక్టర్	9491036893	కమిషనర్	9849905925	ఎంఈవో	9849117524
డీఎస్పీ	9440795406	పట్టణ సీఐ	9440795430	ఏవో	8886613139
		రూరల్ సీఐ	9440795412		
తహసీల్దార్	9491036917	ట్రాన్స్‌కో ఏడీఈ	9440811803	ఐకేపీ ఏపీఎం	8790990147
ఎంపీడీవో	9849900110	ఏడీఏ	8886612720	ఉపాధి ఏపీవో	8790001800

నేడు బోధన్‌లో ఎమ్మెల్యే పర్యటన

బోధన్: బోధన్ ఎమ్మెల్యే షకీల్ మంగళవారం బోధన్‌లో పర్యటించనున్నారని టీఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి వెంకటేశ్వర్‌రావుదేశాయ్ తెలిపారు. ఉదయం తొమ్మిదిన్నర గంటలకు రాకాసిపేట కేన్ కమిషనర్ కార్యాలయంలో చెరకు రైతులకు రవాణా చార్జీల చెక్కులు పంపిణీ చేస్తారన్నారు. పది గంటలకు రాకాసిపేట 15వ వార్డులోనూ, పదకొండు గంటలకు 35వ వార్డులో సీసీ రోడ్ల ప్రారంభోత్సవాల్లో పాల్గొంటారన్నారు.

రాయకూర్ సొసైటీలో హరితహారం

రుద్రూరు: మండలంలోని రాయకూర్ సొసైటీ కార్యాలయ ఆవరణలో సోమవారం హరితహారం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షుడు విఠల్‌రావుపటేల్ మాట్లాడుతూ, ప్రతీ ఒక్కరు మొక్కలు నాటి హరితహారంలో భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు తోట అరుణ్, పోశెట్టి, కార్యదర్శి గంగారాం తదితరులు పాల్గొన్నారు.

ముందుకు సాగని షాదీఖానా పనులు

● ఏడాది కిందట పనును ప్రారంభించినా ప్రయోజనం శూన్యమే!

రుద్రూరు: స్థానిక జేఎన్‌సీ కాలనీలో మైనారిటీ షాదీఖానా భవన నిర్మాణానికి 30 లక్షల రూపాయల మేర నిధులు వచ్చినప్పటికీ పనులు ప్రారంభంలోనే నిలిచిపోయాయి. పిల్లర్ల వరకు వేసి కాంట్రాక్టర్ ఈ పనులను నిలిపివేశాడు. షాదీఖానా భవన నిర్మాణ పనులను పూర్తిచేస్తే వేడుకలు, సమావేశాలు నిర్వహించేందుకు అనుకూలంగా ఉంటుందని ఎదురు చూస్తున్న మైనారిటీలకు గత సంవత్సర కాలంగా నిరాశే ఎదురవుతుంది. వర్ని మండలంలోని మోస్రా గ్రామానికి సైతం అదే సమయంలో షాదీఖానా భవనానికి నిధులు మంజూరయ్యాయి. అయితే మోస్రాలో భవన నిర్మాణాలు పూర్తయినప్పటికీ రుద్రూరులో ఇంకా పనులు అసంపూర్తిగా ఉండటంతో స్థానికులు, మైనారిటీ నాయకులు పెదవి విరుస్తున్నారు. పనులను వేగవంతం చేయాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో పనులు నిలిచిపోయాయని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖాధికారులు స్పందించి వెంటనే షాదీఖానా భవన నిర్మాణ పనులను పూర్తిచేయాలని మండల మైనారిటీ ప్రజలు కోరుతున్నారు.



మధ్యలోనే నిలిచిన షాదీఖానా భవన నిర్మాణ పనులు

'పిల్లలకు రూబెల్లా వ్యాక్సిన్‌ను తప్పక వేయించాలి'

బోధన్ రూరల్: రూబెల్లా వ్యాక్సిన్‌ను పదిహేనేళ్లలోపు పిల్లలకు తప్పక వేయించాలని డాక్టర్ విద్య అన్నారు. స్థానిక ఏరియా ఆసుపత్రిలో వైద్య సిబ్బందితో సోమవారం సమావేశం నిర్వహించారు. రూబెల్లా వ్యాక్సిన్ గురించి ఎవరూ అపోహపడకుండా చూడాలని, దీనిని గురించి వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది నిర్మల తదితరులు పాల్గొన్నారు.

'ప్రత్యేక గ్రామపంచాయతీ ఏర్పాటుచేయాలి'

ఎడపల్లి: మండలంలోని ఎంఎస్సీఫారం గ్రామాన్ని జంలం, ధర్మారం నుంచి వేరు చేసి, ప్రత్యేక గ్రామపంచాయతీగా ఏర్పాటుచేయాలని గ్రామానికి చెందిన కొందరు యువకులు సోమవారం ప్రజావాణిలో తహసీల్దార్, ఎంపీడీవోలకు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం నూతనంగా ఇచ్చిన జీవో ఆధారంగా గ్రామపంచాయతీ హోదాను కల్పించాలని కోరారు. వినతిపత్రం అందజేసినవారిలో శ్రీనివాస్‌గౌడ్, రవిగౌడ్, తన్వీర్, సోహెల్, రాకేష్, సునీల్, బషీర్, అస్లాం తదితరులున్నారు.

రూ.50వేల విరాళాల సేకరణ

వర్ని: స్థానిక శాఖా గ్రంథాలయంలో అవసరమైన పుస్తకాల సేకరణకు ప్రజాప్రతినిధులు, అధికారులు ముందుకువచ్చారు. సోమవారం జాగో యూత్ ఆధ్వర్యంలో గ్రంథాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పలువురు తమవంతు సహకారాన్ని ప్రకటించారు. ఏఎంసీ మాజీ చైర్మన్ కర్లం సాయిరెడ్డి రెండువేలు, టీఆర్ఎస్ నాయకుడు జాస్తి శివనాగేశ్వర్‌రావు 2,500, మాదాల చారిటబుల్ ట్రస్టు 15వేలు, లయన్స్‌క్లబ్ ఆఫ్ వర్ని 20వేల రూపాయల విరాళాలను ప్రకటించి అందజేశారు. పాఠకుల సౌకర్యార్థం యువత ఇటువంటి కార్యక్రమాలు ఏర్పాటుచేయడం అభినందనీయమని పలువురు కొనియాడారు. ఎస్ఐ అంజయ్య, ఎంపీడీవో వేణుగోపాల్, ఈవోపీఆర్డీ సురేందర్, ప్రిన్సిపాల్ ప్రసూనలత, అలివేలు, మహేష్, లయన్స్ ప్రతినిధులు ఠాగూర్, మధుగౌడ్, నర్సయ్య, లైబ్రేరియన్ శ్రీనివాస్, జాగో యూత్ సభ్యులు ప్రశాంత్, నాగరాజు, రవి, సాయిబాబు, సుధీర్, గంగాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

'ఓటు హక్కు వినియోగంపై అవగాహన కలిగిఉండాలి'



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న బోధన్ సబ్‌కలెక్టర్

రెంజల్: ప్రతిఒక్కరూ ఓటుహక్కు వినియోగంపై అవగాహన కలిగిఉండాలని బోధన్ సబ్‌కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. స్థానిక జడ్పీ హైస్కూల్‌లో 9, 10వ తరగతి విద్యార్థులకు ఓటుహక్కు నమోదు, వినియోగం, ప్రాధాన్యత తదితర అంశాలపై వివరించారు. పదో తరగతిలో అందరూ ఉత్తీర్ణులు కావాలని ఆమె ఈ సందర్భంగా కోరారు. ఆ దిశగా విద్యా బోధన జరగాలని హెచ్ఎం సంజీవ్‌రెడ్డికి సూచించారు. అనంతరం దివ్యాంగులకు వీల్ చైర్లను ఆమె పంపిణీ చేసి, వారి మానసిక పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

మొక్కలు నాటిన సబ్‌కలెక్టర్

హరితహారంలో భాగంగా స్థానిక తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో మామిడి, జామ తదితర మొక్కలను సబ్‌కలెక్టర్ నాటారు. వీటిని సంరక్షించే బాధ్యత సంబంధిత సిబ్బందిదేనని ఆమె సూచించారు. ఈ కార్యక్రమాల్లో తహసీల్దార్ వినయ్‌సాగర్, ఎంఈవో గణేష్‌రావు, పోలింగ్ బూత్ అధికారులు, ఆర్ఐ క్రాంతి కుమార్ తదితరులున్నారు.

నాటిన ప్రతి మొక్కను పెంచాలి

ఎడపల్లి: మండలం నాటిన ప్రతి మొక్కను తప్పక పెంచాలని సబ్‌కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. హరిత హోటల్ ఆవరణలో ఆమె మొక్కలను నాటారు. స్థానిక సర్పంచ్ ఎర్ర అబ్బయ్య, హరితహోటల్ మేనేజర్ కిరణ్, ఫీల్డ్ అసిస్టెంట్ చిన్నారెడ్డి పాల్గొన్నారు.

ప్రజావాణికి వినతుల వెలువ

బోధన్ టౌన్: స్థానిక సబ్‌కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి వినతులు వెల్లువెత్తాయి. సబ్ కలెక్టర్ సిక్తా పట్నాయక్ ప్రజలనుంచి వినతులను స్వీకరించారు. ఫిట్‌నెస్ లేని ప్రైవేటు పాఠశాలల బస్సులను సీజ్ చేయాలని పీడీఎస్‌యూ నాయకులు శివకుమార్, రవితేజ, గంగాధర్ వినతి పత్రాన్ని అందజేశారు. మండలంలోని అమ్దాపూర్ కస్తూర్బాగాంధీ పాఠశాలలో అకౌంటెంట్ పోస్టును భర్తీచేయాలని, కంప్యూటర్ ఆపరేటర్‌ను నియమించాలని కోరుతూ పీడీఎస్‌యూ నాయకులు గౌతంకుమార్, ప్రకాష్, దినేష్, రాము, అరవింద్ కోరారు.

నవీపేట మార్కెట్ యార్డులో రూ.15లక్షలతో అభివృద్ధి పనులు

నవీపేట: స్థానిక మార్కెట్ యార్డులో త్వరలో 15లక్షల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్టు నిజామాబాద్ ఏఎంసీ వైస్ చైర్మన్ జీ.శేఖర్‌రెడ్డి అన్నారు. స్థానిక పీఏసీఎస్ కార్యాలయంలో ఇటీవల నూతనంగా నియమితులైన నిజామాబాద్ ఏఎంసీ వైస్‌చైర్మన్ శేఖర్‌రెడ్డి, డైరెక్టర్ ఆర్.పృథ్వీరాజ్‌ను సోమవారం శాలువ, మెమెంటోలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ, ఎంపీ కల్వకుంట్ల కవిత నవీపేట మార్కెట్‌యార్డులో 15లక్షల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించారన్నారు. ఈ మేరకు ఈ నెల 4న జరుగనున్న మార్కెట్ కమిటీ సమావేశంలో పనులపై ప్రణాళిక రూపొందిస్తామన్నారు. పీఏసీఎస్ చైర్మన్ అబ్బన్న, వైస్‌చైర్మన్ నర్సింలుయాదవ్, గురుమూర్తి, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నర్సింగరావు, అబ్బాపూర్(ఎం) సర్పంచ్ సాయిలు, ఎంపీటీసీ ఎడ్ల నర్సయ్య, బంద్ర రాములు, ఏ.రాజేశ్వర్, ప్రదీప్‌రావు, శ్రీనివాస్‌గౌడ్, వంశీమోహన్, సొసైటీ కార్యదర్శి నరేష్, సొసైటీ డైరెక్టర్లు పాల్గొన్నారు.

కందకుర్తి సర్పంచ్ కుల ధ్రువీకరణ పత్రం రద్దు

రెంజల్: మండలంలోని కందకుర్తి సర్పంచ్ మిర్జాకలీంబేగ్ బీసీ-ఈ సర్టిఫికేట్‌ను రద్దుచేస్తూ ఈ నెల 26న ఉత్తర్వులు అందించినట్లు ఆతనిపై ఫిర్యాదు చేసిన అహ్మద్‌బేగ్ తెలిపారు. బీసీ సంక్షేమశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ అశోక్‌కుమార్ విడుదల చేసిన లేఖను సోమవారం మండలంలోని సాటాపూర్‌లో అధికారులకు అందజేశారు. గత ఎన్నికల్లో సర్పంచ్ బీసీ-ఈకి చెందినట్టుగా తప్పుడు సర్టిఫికెట్ జోడించి గెలుపొందారని, దానిని సవాల్ చేస్తూ తాను అధికారులకు ఫిర్యాదు చేయగా, బోధన్ ఆర్డీవో, కలెక్టర్ విచారణ జరిపి అతను బీసీ-ఈ కులానికి చెందినవాడు కాదని నివేదిక ఇవ్వడంతో ఆయన సర్టిఫికెట్‌ను రద్దుచేస్తున్నట్లు బీసీ సంక్షేమశాఖ కమిషనర్ అశోక్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ ఉత్తర్వులు అందిన వెంటనే తదుపరి చర్యలుంటాయని ఫిర్యాదుదారుడు అహ్మద్‌బేగ్ తెలిపారు.

కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్టు

బోధన్/ఎడపల్లి/నవీపేట/కోటగిరి/రుద్రూరు: నేరెళ్ల ఘటన బాధితులకు సంఘీభావంగా సోమవారం సిరిసిల్లలో నిర్వహించనున్న బహిరంగ సభకు వెళ్లకుండా ముందస్తు చర్యగా ఆయా మండలాల్లోని కాంగ్రెస్ నాయకులను పోలీస్‌లు అరెస్ట్ చేసి, వ్యక్తిగత పూచీకత్తులపై విడిచిపెట్టారు. ఈ మేరకు బోధన్‌లో ఎంపీపీ గంగాశంకర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుణప్రసాద్, అల్లె రమేష్, నరేందర్‌రెడ్డి తదితరులను సీఐ సురేందర్‌రెడ్డి అరెస్టు చేసి, అనంతరం విడుదల చేశారు. నవీపేటలో ఎంపీపీ రాజేందర్‌గౌడ్, ఎంపీటీసీ సూరిబాబు, మోస్రా సాయిరెడ్డి, రాంరెడ్డి, భగవాన్, జే.రాజరెడ్డి, ఎం.గంగాధర్‌గౌడ్, గోపాల్‌ను ఎస్ఐ రవీందర్‌నాయక్ అదుపులోకి తీసుకుని, వ్యక్తిగత పూచీకత్తుపై విడిచిపెట్టారు. కోటగిరిలో కాంగ్రెస్ నాయకులు సలీమొద్దీన్, బర్ల సాయిలు, కాయపల్లి లక్ష్మణ్, డాక్టర్ పీరయ్య, మారుతీపటేల్, రుద్రూరులో సర్పంచ్ ఇందూరి చంద్రశేఖర్, కాంగ్రెస్ నాయకులు కార్తీక్, ప్రవీణ్, అశోక్, పార్వతి ప్రవీణ్, నర్సింలు, శ్రావణ్, బాబు, ఎడపల్లిలో ఎంపీపీ రజిత, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింగ్, మాజీ ఎంపీపీ గైని పోచయ్య, మండల మాజీ అధ్యక్షుడు ఎల్లయ్యయాదవ్, జిల్లా బీసీ సెల్ కన్వీనర్ పెర్క లక్ష్మణ్, అంబం సర్పంచ్ శ్రీనివాస్, రాధాకిషన్‌గౌడ్, మండల మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ బాబా, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఫర్హాన్, మాజీ సర్పంచ్ ఎల్కి సంతోష్‌రెడ్డి తదితరులను పోలీస్‌లు అదుపులోకి తీసుకుని, వ్యక్తిగత పూచీకత్తుపై విడిచిపెట్టారు.

ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, సిరిసిల్లలో రాష్ట్రపతి అభ్యర్థిగా పోటీ చేసిన మీరాకుమారి సమావేశానికి హాజరయ్యేందుకు వెళ్తున్న తమను అరెస్టు చేయడం ప్రభుత్వ ఒంటెద్దు పోకడకు నిదర్శనమని ఆందోళన వ్యక్తం చేశారు.

'దేవాలయాల్లో భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాం'

బోధన్ రూరల్: శ్రావణ మాసం సందర్భంగా భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని దేవాదాయశాఖ ఉభయ జిల్లాల అసిస్టెంట్ కమిషనర్ సోమయ్య అన్నారు. స్థానిక ఏకచక్రేశ్వరాలయాన్ని సోమవారం ఆయన సందర్శించి, పరిసరాలను పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ, దేవాలయాల్లో శ్రావణమాసం సందర్భంగా భక్తులు అధికంగా వస్తున్నారని, భక్తులకు ఇబ్బందులు కలుగకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో శివాలయం కమిటీ చైర్మన్ పాలేవార్ సాయినాథ్, హనుమాన్ మందిరం చైర్మన్ గుమ్ముల అశోక్‌రెడ్డి, ఈవో వేణు తదితరులు పాల్గొన్నారు.

శివాలయానికి సీసీ కెమెరాల అందజేత

బోధన్: బోధన్ పట్టణంలోని శివాలయానికి ఉషోదయ విద్యాసంస్థల కరస్పాండెంట్ సూర్యప్రకాష్, డైరెక్టర్ దుష్యంత్ సీసీ కెమెరాలను అందజేశారు. శివాలయానికి సీసీ కెమెరాలను అందజేయడం అభినందనీయమని వారిని ఆలయ కమిటీ నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శివాలయం కమిటీ చైర్మన్ పాలేవార్ సాయినాథ్, మాజీ చైర్మన్ బీర్కూర్ బుజ్జి, కౌన్సిలర్ భరత్‌యాదవ్, గుమ్ముల అశోక్‌రెడ్డి, ఈవో వేణు, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

'దివ్యాంగులను దృష్టిలో ఉంచుకుని ప్రాజెక్టులు రూపొందించాలి'

బోధన్ టౌన్: దివ్యాంగులను దృష్టిలోనుంచుకుని ప్రాజెక్టును రూపొందించాలని రాష్ట్ర అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ చాంద్‌పాషా, జిల్లా సైన్స్ కాంగ్రెస్ అధికారి కే.గంగాకిషన్ సైన్స్ ఉపాధ్యాయులకు సూచించారు. స్థానిక ఇందూర్ మోడల్ పాఠశాలలో 25వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్‌లో భాగంగా డివిజన్‌లోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల సైన్స్ ఉపాధ్యాయులకు అవగాహనా సదస్సును నిర్వహించారు. సైన్స్, టెక్నాలజీ తదితర అంశాల్లో విద్యార్థులచేత ప్రాజెక్టులను చేయించాల్సిన అవసరముందన్నారు. స్థానికంగా ఉన్న సమస్యలను ఎన్నుకుని శాస్త్రీయ పద్ధతిలో సమస్యను కనుగొనే విధంగా విద్యార్థులను ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇందూర్ మోడల్ స్కూల్ కరస్పాండెంట్ కొడాలి కిషోర్‌కుమార్, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు నాగయ్య, సంజీవ్‌కుమార్, రిసోర్స్‌పర్సన్లు శ్రీపాద్, ప్రశాంత్, రమేష్, అహ్మద్, సురేష్, డివిజన్‌లోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

టీఆర్ఎస్‌లో చేరనున్న బీజేపీ, కాంగ్రెస్ నాయకులు

ఇందూరు: సీఎం కేసీఆర్ చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలు పట్ల ఆకర్షితులై 15వ డివిజన్‌కు చెందిన వివిధ పార్టీల నాయకులు టీఆర్ఎస్ పార్టీలో చేరేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని శ్రావ్య గార్డెన్‌లో జరిగే కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు తోట గోపాల్, కాంగ్రెస్ అనుబంధ విద్యార్థి విభాగం ఎన్ఎస్‌యూఐలో కొనసాగు తున్న ఇరువురు నాయకులు వారి అనుచరులతో కలిసి టీఆర్ఎస్ పార్టీలో చేరనున్నారు. మంత్రి పోచారం శ్రీనివాసరెడ్డి, ఎంపీ కవిత అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్త మేయర్ ఆకుల సుజాత సమక్షంలో సీనియర్ నాయకులు పార్టీలో చేరుతున్నారు.

ఇంటర్వ్యూ

కుటుంబాలను కలిపి న్యాయం చేస్తాం..



నాగరాజు,
మహిళా పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్

ఆంధ్రజ్యోతి: కౌన్సెలింగ్‌కు వచ్చే వారికి మీరిచ్చే సలహా ఏమిటి?

ఇన్‌స్పెక్టర్: కౌన్సెలింగ్‌కు వచ్చే ఫిర్యాదు దారులకు న్యాయం చేసి కుటుంబాలు నిలబడేలా వారికి సూచిస్తాం. ఇరు కుటుంబాలకు కౌన్సెలింగ్ చేసి రాజీ కుదుర్చుస్తాం.

ఆంధ్రజ్యోతి: వర కట్న బాధితుల కేసుల సంఖ్య ఎలా ఉంది?

ఇన్‌స్పెక్టర్: వరకట్న వేధింపుల కేసుల సంఖ్య తగ్గుతూ వస్తుంది. గతంలో ఏడాదికి వెయ్యి వరకు ఉండే ఫిర్యాదులు ప్రస్తుతం 600 లోపుకు చేరింది. ఫిర్యాదు దారులను విడివిడిగా కౌన్సెలింగ్ నిర్వహించడంతో వారిలో మార్పు తెస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: ఫిర్యాదుదారులు రాజీ కుదుర్చుకునే అవకాశాలు ఉన్నాయా?

ఇన్‌స్పెక్టర్: రాజీ కుదుర్చుకునే అవకాశాలు ఉన్నాయి. ఇరువర్గాలను పిలిచి సమస్య విని వారికి నచ్చచెప్పడం జరుగుతుంది. ఇలా చేయడం వల్ల 60 శాతం ఫిర్యాదుదారులు రాజీ కుదుర్చుకుంటున్నారు. 30శాతం ఫిర్యాదుదారులను సఖీ కేంద్రాలకు పంపుతున్నాం. 10శాతం ఫిర్యాదుదారులు మాత్రమే పెండింగ్‌లో ఉంటున్నాయి.

ఆంధ్రజ్యోతి: వరకట్న వేధింపుల చట్టం 498/ఏపై కమిటీలు వేస్తారా?

ఇన్‌స్పెక్టర్: వరకట్న వేధింపు చట్టం 498/ఏ దుర్వినియోగం జరగకుండా ఉన్నతాధికారులు కమిటీలు వేయనున్నారు. ఇటీవల సుప్రీం కోర్టు దీనిపై ఆదేశాలు ఇచ్చింది. గైడ్‌లెన్స్ వచ్చిన తర్వాత కమిటీలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. **- ఖిల్లా**

సమాచారం

'నేడు ఒంటరి తనానికి ఓదార్పు'

నిజామాబాద్ కల్చరల్: మానవతకు ప్రతీకగ ఒంటరి తనంతో బాధపడుతున్నవారికి నెహ్రూ యువ కేంద్రం ఇందూరు యువత అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఒంటరి తనానికి ఓదార్పు అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సమన్వయకర్త రాంచందర్ ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలోని పలు ప్రాంతాల్లో ఈ కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. దీంతో పాటు మంగళవారం నుంచి 15 రోజుల పాటు స్వచ్ఛత పక్షోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

పద్మవ్యూహంలో పెద్దబజార్

- ఒకే సమయానికి వచ్చిన పాఠశాల బస్సులు
- ఇరుక్కుపోయిన వాహనాలు
- నరకం అనుభవించిన వాహనదారులు


ఖిల్లా: సోమవారం సమయం 4.15 గంటలు.. నగరంలోని పెద్దబజార్ ప్రాంతం.. ప్రశాంతంగా ఉన్న ఆ ప్రాంతం ఒకే సారి పద్మ వ్యూహంగా మారిపోయింది. ఏమి జరుగుతుందో ఎవరికి అర్థం కాక ఒకే సారి ఆందోళనకు గురయ్యారు. ముందు వెళ్తున్న ఓ పాఠశాలకు చెందిన బస్సుకు ఎదురుగా వస్తున్న మరో బస్సు రావడం మధ్యలో ఆటోలు ఉండడంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. ఒకేసారి పాఠశాలలకు చెందిన బస్సులు రావడంతో తీవ్ర ట్రాఫిక్ సమస్య తలెత్తింది. దీంతో సుమారు గంటపాటు వాహనదారులు ట్రాఫిక్‌లో ఇరుక్కొని నానా అవస్థలు పడ్డారు. ఇది ఏ ఒక్క రోజుతో తీరే సమస్య కాదు. ప్రతీ నిత్యం నగరంలో సాయంత్రం సమయాన వీధి వీధిన వివిధ పాఠశాలలకు చెందిన భారీ బస్సులు తిరుగుతాయి. దీంతో ప్రజలు తీవ్ర ట్రాఫిక్ సమస్యను ఎదుర్కొంటున్నారు. నిబంధనలు ఉల్లంఘించి ఏక కాలంలో నగరానికి చెందిన పాఠశాలలు వదులుతారు. దీంతో అన్ని పాఠశాలలకు చెందిన బస్సులు ఒకే సారి నగర రోడ్లపైకి వస్తాయి. దీంతో నగరంలో తీవ్ర ట్రాఫిక్ సమస్య తలెత్తుతుంది. పాఠశాలల సమయాలను నియంత్రించి నగరంలో ట్రాఫిక్ సమస్య లేకుండా చూడాల్సిన అధికారులు సైతం పట్టించుకోక పోవడంతో పాఠశాలల యాజమానులు చిన్న బస్సులకు బదులు భారీ బస్సులను నడుపుతున్నారు. దీంతో అస్తవ్యస్థంగా ఉన్న నగర రోడ్ల వల్ల నగర ప్రజలు ప్రతీ రోజు ట్రాఫిక్ సమస్యతో నరకం అనుభవిస్తున్నారు. దీనికి తోడు వ్యాపార సముదాయాల వారు తమ దుకాణాల ముందు పార్కింగ్ స్థలాలను కబ్జా చేయడం ద్వారా రోడ్లు మరీ చిన్నవిగా మారాయి. రోడ్లు చిన్నవిగా మారడంతో వాహనదారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. పైగా చాల చోట్ల వన్‌వే ఉండాల్సి ఉండగా వాటిని అమలు చేయకపోవడంతో ట్రాఫిక్ సమస్య మరింతగా పెరుగుతుంది. నగరంలోని బడాబజార్ ప్రాంతంలో సోమవారం జరిగిన ఈ ఘటన నగరంలో ట్రాఫిక్ సమస్య ఏ మేరకు ఉంటుందో అర్థమవుతుంది. చాలా చోట్ల సాయంత్రం సమయాన ట్రాఫిక్ సిబ్బంది విధుల్లో పెట్టాల్సి ఉన్నా ఉన్నతాధికారులు వాటివైపు దృష్టి సారించకపోవడంతో నగరంలో ట్రాఫిక్ సమస్య ప్రజలకు నరకం చూపుతుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టి నగరంలో ట్రాఫిక్ సమస్య లేకుండా పర్యవేక్షించాలని నగర ప్రజలు కోరుతున్నారు.





ట్రాఫిక్ సమస్యతో ఇబ్బందులు పడుతున్న వాహనదారులు

జర దేఖో..



ట్రాఫిక్‌లో ఇరుక్కుపోయిన వాహనాలు, వృత్తంలో 108 దృశ్యం

ట్రాఫిక్‌లో చిక్కుకున్న 108

సోమవారం సాయంత్రం బెద్దబజార్‌లో ట్రాఫిక్ జామ్ అయింది. అదే సమయానికి ఉషాప్రసాద్ థియేటర్ వైపు నుంచి నగరానికి వస్తున్న 108వాహనం ట్రాఫిక్‌లో చిక్కుకుంది. అర్థగంట వరకు ఆ వాహనం బయటకు వెళ్లేందుకు ఇబ్బందులు పడింది. సమాచారం అందుకున్న రెండవ టౌన్ కానిస్టేబుల్ వచ్చి ట్రాఫిక్‌ను నియంత్రించడంతో వాహనదారులు ఊపిరి పీల్చుకున్నారు.

సమయాలను మార్పు చేయాలి..



నగరంలో తీవ్రమవుతున్న ట్రాఫిక్ సమస్యను దృష్టిలో పెట్టుకుని పాఠశాలల బస్సులను నియంత్రించాలి. నగరానికి చెందిన పాఠశాలల బస్సులు ఒకే సారి రాకుండా చర్యలు తీసుకోవాలి. అలా చేయడం ద్వారా ట్రాఫిక్ సమస్య ఉండదు. లేదంటే ప్రతీ రోజు నగర ప్రజలు నరకం చూడాల్సి వస్తుంది. పాఠశాలల బస్సులు ఒక దాని వెనుక వస్తుంటాయి. అవి నాలుగు దిక్కుల నుంచి ఒకేసారి రావడంతో నగరంలో చాలా చోట్ల ట్రాఫిక్ సమస్య తలెత్తుతుంది. అధికారులు చర్యలు తీసుకొని బస్సుల సమయాలను మార్పు చేసి ఆదుకోవాలి.

- సయ్యద్ హుస్సేన్, స్థానికుడు

కేంద్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలి

- టీఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఢిల్లీలో జంతర్‌మంతర్ వద్ద ధర్నా



ఢిల్లీలో ధర్నా చేస్తున్న టీఎమ్మార్పీఎస్ నాయకులు

ఇందూరు: కేంద్ర ప్రభుత్వంలో బీజేపీ మాదిగలకు ఇచ్చిన మాట ప్రకారం ఎస్సీ వర్గీకరణ బిల్లును వెంటనే పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టి ఆమోదింపజేయాలని టీఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు రెణికుంట నాంపల్లి డిమాండ్ చేశారు. ఎస్సీవర్గీకణ చేపడుతామని ఎన్నికల సమయంలో ఇచ్చిన హమీని నిలబెట్టుకోవాలని కోరుతూ సోమవారం తెలంగాణ రాష్ట్ర మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వరంలో ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ధర్నా నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారం చేపట్టిన వందరోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేపడుతామని బీజేపీ మాదిగలకు ఇచ్చిన హమీని విస్మరిస్తుందన్నారు. ప్రస్తుత సమావేశాల్లో వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించడానికి అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాల న్నారు. చట్ట సవరణ చేసి ఎస్సీ వర్గీకరణ చేపట్టేందుకు రాష్ట్రాలకు అధికారం కట్టబెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి విద్యాసాగర్, జిల్లా అధ్యక్షులు పోశెట్టి, ఉపాధ్యక్షుడు డి. గంగాధర్, టీఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు డప్పుల చంద్రయ్య, యువసేన జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, నాయకులు శంకర్, రాములు, పోసాని, కిరణ్ తదితరులు పాల్గొన్నారని తెలిపారు.

'గ్రామస్థాయి నుంచి బీసీ మోర్చా సంస్థాగత కమిటీలను బలోపేతం చేయాలి'

పెద్దబజార్: గ్రామస్థాయిలో బీసీ మోర్చా సంస్థాగత కమిటీలను బలోపేతం చేయాలని రాష్ట్ర బీసీ మోర్చా కార్యదర్శి సందెల ఆంజనేయులు అన్నారు. సోమవారం నగరంలోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ముఖ్య అతిథిగా ఆంజనేయులు హాజరై మాట్లాడుతూ బీసీ కమిషన్‌ను చట్టబద్ధత కల్పించినందుకు ప్రధాని నరేంద్రమోదీకి మద్దతు తెలపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బీజేపీ జిల్లా అధ్యక్షుడు పల్లె గంగారెడ్డి, నగర అధ్యక్షుడు యెండల సుధాకర్, రాజన్న, సుధాకర్‌చారి, జయరాం, తదితరులు పాల్గొన్నారు.

వేతనాలు చెల్లించేంత వరకూ సమ్మె: ఏఐటీయూసీ

పెద్దబజార్: జిల్లాకేంద్ర జనరల్ ఆసుపత్రి మెడికల్ కళాశాలలో పనిచేస్తున్న పారిశుధ్య సిబ్బంది వేతనాలు చెల్లించాలని సోమవారం కార్మికులు విధులు బహిష్కరించి ఆసుపత్రి, మెడికల్ కళాశాల ఎదుట ధర్నాలు నిర్వహించి నిరసన చేయటం జరిగింది. ఈ కార్యక్రమానికి అతిథిగా యూనియన్ గౌరవ అధ్యక్షుడు వై. ఓమయ్య హాజరై ఆయన మాట్లాడుతూ పారిశుధ్య కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 18 నుంచి 21వరకు కార్మికులు సమ్మె నిర్వహిస్తూ కలెక్టర్ హామీతో విరమింపచేశామని ఆరోగ్యశ్రీ నిధుల నుంచి వేతనాలు ఇస్తామని, డీఎంఈ కార్యాలయం నుంచి విడుదలైన వాటి నుంచి ఇస్తామని అధికారులు కాంట్రాక్ట్ కాలయాపన చేస్తున్నారని వెంటనే కార్మికులకు వేతనాలు చెల్లించాలని నేటి నుంచి సమ్మె చేస్తున్నామని సోమవారం కనీస వేతనాలు చెల్లించకపోతే సమ్మె కొనసాగుతుందని తెలిపారు. ఈ సమ్మెకు ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగాధర్, జిల్లా అధ్యక్షుడు రాములు హాజరై మద్దతు తెలిపారు. నిరసన కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు పి.సుధాకర్, యాదగి రి, స్వామిరెడ్డి, కవిత, మున్నీబి, అనురాధ, కార్మికులు పాల్గొన్నారు.



మెడికల్ కళాశాల ఎదుట ధర్నా చేస్తున్న పారిశుధ్య కార్మికులు